Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




| విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 160 | బుధవారం | మే 20, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 160 | Wednesday | 20 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం - గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం

# తీరం మనదే.. మత్స్య సంపదా మనదే

- మన జలాల్లో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులు కాపాడతాం
- చేపల వేటకు సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- సీవీడ్ సాగుతో మత్స్యకార మహిళలకూ ఉపాధి అవకాశాలు
- నీటి వనరుల్లో చేపల సాగు చేసుకునే అధికారం మత్స్యకారులదే
- మత్స్యకారుల సేవలో భాగంగా రూ.262 కోట్లను పంపిణీ చేసిన సీఎం
- నెల్లూరు జిల్లా కావలిలో మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు/ కావలి :

తీర ప్రాంత అభివృద్ధిలో మత్స్య కారులకు భాగస్వామ్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మత్స్య కారుల సంక్షేమానికి.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం వెల్లడించారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారు చేసే ఫేక్ ప్రచారాలను పట్టించు కోవద్దని స్పష్టం చేశారు. నెల్లూరు కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం మత్స్య కారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వేట నిషేధ సమయంలో 1,30,796 మంది మత్స్య కార కుటుంబాలకు రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. మత్స్య కారుల సేవలో కార్యక్రమంతో మత్స్య కారుల కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. సీఎం ప్రసంగిస్తున్న సమయంలోనే మత్స్య కారుల సేవలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి.



దీంతో తమకు డబ్బులు జమ అయ్యాయంటూ సంతోషం వ్యక్తం చేస్తూ సెల్ ఫోన్లల్లో వచ్చిన మెసేజీలను ముఖ్యమంత్రికి లబ్ధిదారులు చూపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సముద్ర తీర ప్రాంతంలో పోర్టులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. తీర ప్రాంతంలో జరిగే అభివృద్ధిలో మత్స్య కారులకూ భాగస్వామ్యం ఉండాలి. అభివృద్ధిని మత్స్య కారులు అందిపుచ్చుకునేలా ప్రణాళికలు చేస్తాం. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు అవుతోంది. దీని ద్వారా స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. రూ.288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నాం.

2 పేజీలో..



### గల్ఫ్ మిత్రదేశాల అభ్యర్థన మేరకు

# ఇరాన్‌పై దాడి వాయిదా పడింది

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

వాషింగ్టన్ : ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్ వంటి తమ గల్ఫ్ మిత్రదేశాల అభ్యర్థన మేరకు ఇరాన్‌పై దాడి వాయిదా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా వెల్లడించారు. అయితే యుద్ధానికి సంబంధించి అమెరికా- ఇరాన్‌ల మధ్య చర్చలు తీవ్రంగా జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. మరోవైపు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ చర్చలు అంటే లొంగిపోవడం కాదు అని స్పష్టం చేశారు. అమెరికాతో.. దేశ హక్కుల పరిరక్షణ కోసం, గౌరవంగానూ, అధికారికంగానే చర్చల్ని ప్రారంభించినట్లు మసూద్ పెజెష్కియన్ పేర్కొన్నారు.

### ఉమర్ ఖలీద్ మధ్యంతర బెయిల్ పిటిషన్

# తిరస్కరణ



న్యూఢిల్లీ : జెఎన్ యు మాజీ అధ్యక్షుడు ఉమర్ ఖలీద్ మధ్యంతర బెయిల్ పిటిషన్ ను ఢిల్లీ హైకోర్టు మంగళవారం తిరస్కరించింది. పిటిషన్ ను విచారించిన అదనపు సెషన్స్ జడ్జి సమీర్ బజ్ పాల్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. తన మామగారి వర్ధంతి (చెహ్లుమ్)కి హాజరయ్యేందుకు, శస్త్రచికిత్స చేయించుకోవలసి ఉన్న తన తల్లిని చూసుకోవాల్సి వున్నందున 15 రోజుల మధ్యంతర బెయిల్ కోరుతూ ఉమర్ ఖలీద్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపిస్తూ ఉమర్ ఖలీద్ సహా పలువురిపై యుఎపిఎ చట్టం, ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.



# దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

- మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్
- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ

న్యూఢిల్లీ : దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

2 పేజీలో..

### ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం

# రూ. 919 కోట్లు విడుదల చేశాం

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేశామన్న సత్యకుమార్
- 785 ప్రైవేట్ ఆసుపత్రులకు నిధులు అందాయని విడుదల
- ఇప్పటి వరకు మొత్తం రూ. 5,556 కోట్లు విడుదల చేశామని వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం ప్రభుత్వం రూ. 919.13 కోట్లను విడుదల చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

- మిగతా 2లో..

### కృష్ణమ్మ ఒడి నుంచి..పడవల

# 'వంద'నం

**రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో- నిధులు విడుదల**

- వంద బోట్లపై వచ్చి సీఎం, ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన మత్స్యకారులు
- ఇంటికి ఆహ్వానించి మత్స్యకారులను ప్రశంసించిన మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఇదొక అరుదైన కృతజ్ఞత. మరో ఆత్మీయ ఆతిథ్యం. రెండింటి కలయికు కృష్ణమ్మ వేదిక అయ్యింది.కూటమి ప్రభుత్వం రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో- నిధులు విడుదల చేయడంతో కృష్ణానదిలో పెద్ద సంఖ్యలో బోట్లు, పడవలతో సీఎం ఇంటి వరకూ వచ్చి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకటపాలెం, తుమ్మలపాలెం, సీతానగరం, కుమ్మర పాలెంలకు చెందిన మత్స్య కారులు సుమారుగా వంద బోట్లలో వచ్చారు. మత్స్యకారులను ఇంట్లోంచి చూసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వారికి అభివాదం చేస్తూనే..

- మిగతా 2లో..





### నేనున్నాను...

# ఆందోళన వద్దు

**దివ్యాంగ ప్రతినిధులతో వైసీపీ అధినేత జగన్**

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను ఆల్ యూనివర్శిటీ దివ్యాంగ్ వింగ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం. శ్రీనివాసరావు కలిసి తమ సమస్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 19 యూనివర్శిటీలలో మొత్తం 1523 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల

2 లో..

# మమతా బెనర్జీకి షాక్..

- ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్
- ఫాల్తా అసెంబ్లీ రీ-పోలింగ్‌కు మరో రెండ్రోజులు
- టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి విరమణ
- భవిష్యత్తులో కూడా ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన
- మమత మేనల్లుడు అభిషేక్‌కు జహంగీర్ సన్నిహితుడు



పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపోలింగ్‌కు కేవలం రెండు రోజుల ముందు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి

- మిగతా 2లో..



### వైద్యుని హత్య కేసులో

# నిందితుడికి జీవిత ఖైదు

**సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనాత్మకమైన డా.ఎస్.డి. సుబ్బయ్య హత్య కేసు నిందితుడికి సుప్రీంకోర్టు మంగళవారం జీవిత ఖైదు విధించింది. తొమ్మిది మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. పి. పొన్నుస్వామి, అతని భార్య మేరీ

2 పేజీలో..



### మొన్నటిదాకా ఎన్నికలతో బిజీ..

**ఇప్పుడు రష్యన్ ఆయిల్ కోసం అమెరికాను వేడుకుంటున్న మోడీ**

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : ఇంధన ధరల్ని పెంచి కేంద్రం ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం.. మోడీ ప్రభుత్వం సృష్టించిందేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ధరల పెంపు జరిగిన కేవలం నాలుగు రోజుల తర్వాత మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరల్ని మరోసారి పెంచింది.

2 పేజీలో..

ప్రజాభూమి
బుధవారం, మే 20, 2026 2

# సంపాదకీయం

## దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి !

మనదేశంలో సరైన విధానాలు లేక పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. సరైన మార్కెటింగ్ ఉండదు. సరైన రవాణా సౌకర్యం ఉండదు. సరైన వేదికలు ఉండవు. మదనపల్లి టమోటాలు పండించినా అవి ప్రజలకు చేరవు. నిజామాబాద్ పసుపు ప్రజలకు భారంగా మారింది. గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చికి పేరొందినా ధర మా÷-తరం ప్రజలకు ఘాటెక్కిస్తుంది. వడ్లు, మక్కలు, శనగలు పండించినా వాటిని ప్రజలకు చేరువ చేసే యంత్రాంగం ఉండదు. దేశంలో ఏ మూల ఏం పండినా అది మారుమూల ప్రజలకు చేరవేసే సమర్థ వంతమైన మెకానిజం దేశంలో ఇంకా బలపడలేదు. అందుకే రైతులు తమ పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలు కలగడం లేదు. వ్యాపారులు కూడా వాటిని కొనుగోలు చేసి, ప్రజలకు చేరవేయడం లేదు. మనదగ్గర మక్కలు పండితే ధరలు రావు. కానీ విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ మాత్రం వందల్లో డబ్బులు పోసి పావుకిలో కొంటాం. అదే మన మక్కను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకో లేక పోతున్నాం. తాజాగా ఆక్వా రైతుల పరిస్థితి అదేవిధంగా ఉంది. విజినరీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారే తప్ప, అందుకు మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరారు. ఇది మంచి ఆలోచనగానే గుర్తించాలి. అలాగే ప్రజలకు కూడా ఆక్వాను నేరుగా సరఫరా చేయగలగాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గణనీయ స్థాయిలో భాగస్వామ్యమవుతున్న చేపల, రొయ్యల రైతులకు ఆపన్నహస్తం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసి సరిపెడితే ఎలా అన్నది ఆలోచించాలి. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా చిత్తశుద్ధి చూపించట్లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఈ నిర్వాకం ఆక్వా రైతులను అధోగతి పట్టిస్తోంది. ట్రంప్ సుంకాలు, ధరల పతనం, వ్యాధులు, మేత రేట్ల మోత, పెట్రో ఛార్జీల పెంపు.. ఆక్వా రైతును ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పకోనీయడంలేదు. మరోవైపు రూ.వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం, పన్ను ఆదాయాలను తమ బొక్కసంలో వేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, ఇబ్బందులతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు ఆదుకోడానికి అస్సలు చేతులు రావట్లేదు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే బాదిన సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది రొయ్య రైతులు. మన రొయ్యలపై అమెరికా 60 శాతం వరకు దిగుమతి సుకం బాదింది. ఇక్కడ ధరలు 20-30 శాతం పడిపోయాయి. అమెరికా సుంకాల ప్రభావం మన రాష్ట్రం నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై పడింది. సుంకాలు తగ్గించేలా మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఆక్వా రైతులను ఆదుకోవడానికి ఏపిలో కూటమి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టుపట్టడం లేదు. ఒకటికి రెండు సార్లు లేఖలు రాయడం తప్ప టిడిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు. అంతలోనే ఫీడ్ కంపెనీలు ఇష్టానుసారం ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తాత్కాలికంగా ఆపించింది. ఫిబ్రవరిలో ఒకసారి ఫీడ్ ధరలను కిలోపై రూ.4 పెంచాయి. కేంద్రం కొన్ని రకాల పన్నులు తగ్గించిన సందర్భంలో కంపెనీలు నామమాత్రంగా ధరలు తగ్గించి, కొన్ని రోజులకే పెంచాయి. తిరిగి కిలోపై రూ.10 వరకు పెంచుతున్నట్లు ప్రకటించి వెనక్కి తగ్గాయి. ఏపి ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు. ప్రభుత్వం సమక్షంలో రైతులు, కంపెనీల మధ్య సంప్రదింపులతో జరగాలి. వరి, ఆహార ధాన్యాల కంటే చేపలు, రొయ్యల సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఊదరగొట్టాయి. దాంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. అనధికారిక సాగు ఇంకా ఎక్కువే ఉంటుంది. ఆక్వా సాగు రోజు రోజుకూ కాస్ట్లీ అయింది. రైతులు ఆ వైపు మళ్లడంతో గాలివాటుగానూ తయారైంది. వ్యాధులు, ప్రకృతి విపత్తులు తరచు నష్టాలు కలిగిస్తున్నాయి. తరచు ధరల పతనం, అదనంగా ట్రంప్ సుంకాల ప్రభావం, తాజాగా యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్‌కు కొరత. అంతలోనే వాటి ధరల పెంపు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. కూటమి సర్కార్ తాము ఫీడ్ ధరలు తగ్గించామని, యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామంటోంది. పెరిగిన ఫీడ్ ధరలతో పోల్చితే ప్రభుత్వం తగ్గించింది చాలా తక్కువ. విద్యుత్ సబ్సిడీకి సైతం పలు ఆంక్షలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ ఛార్జీలు సహా ఇతర సమస్యలను పరిష్కరించి ఆక్వారైతులను, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు దేశీయంగా వీటిని ప్రజలకు చేరువ చేయాలి. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలు కూడా చేర్చాలి. అందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. ప్రజల ఆహారం లో మన పంటలు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే, ఏ పంటయినా అమ్ముడు పోతుంది. మనదేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు చేరేలా చేయాలి. అలా చేయకుండా ఎన్ని ప్రకటనలు గుప్పించినా లాభం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. రైతులు పండించే పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేనంత కాలం ఇలాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సిందే. అందుకు ప్రభుత్వాలదే బాధ్యత.

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో భాగంగా ఈ నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన వివరించారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 785 ప్రైవేట్ ఆసుపత్రులకు ఈ నిధులు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రైవేట్ ఆసుపత్రులకు మొత్తం రూ. 5,556 కోట్లను చెల్లించామని, బకాయిల చెల్లింపుల హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన నివేదికను ట్రస్టు సీఈఓ చక్రధరబాబు మంత్రికి అందజేశారు.

### ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం - గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం

# తీరం మనదే-మత్స్య సంపదా మనదే

మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసేలా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటిపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకూ తావులేదు. ఫేక్ ప్రచారాలను నమ్మ వద్దు. ఈ తీరం మనది, బోటూ మనదే.. ఇక్కడ సంపద కూడా మనదే. ఈ విషయంలో రాజీ లేదు. మన తీరప్రాంతానికి పొరుగు రాష్ట్రం వారు ఎవరొచ్చినా సహించేది లేదు. మత్స్యకారుల హక్కులు కాపాడతాం. మన తీరప్రాంతంలో నిఘా పెట్టి పొరుగు రాష్ట్రాల బోట్లు రాకుండా చర్యలు తీసుకుంటాం. తీరం మనదే, బోటు మనదే వేటా మనదే ఇదే సీబీఎన్ మాట."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్ లా వ్యవహరిస్తా...**

"రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీళ్లు నిండుగా ఉన్నాయి. అక్కడ చేపల పెంపకం చేపట్టండి. ఆ మత్స్య సంపదను విక్రయించుకునే హక్కులను మత్స్య కారులకే అప్పగించాం. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను అందించేలా మత్స్య శాఖకు ఆదేశాలిచ్చాం. చేపల వేటతో పాటు కొత్త ఆదాయ మార్గాలను కూడా మత్స్య కారులకు అందుబాటులోకి తెస్తాం. మన రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం ఉంది. సముద్ర తీరప్రాంతంలో నివసించే మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు చేపడుతున్నాం. టెక్నాలజీతోపాటు... వినూత్న పద్ధతుల ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా ఆదుకుంటాం. చేపల వేటకు వెళ్లే మత్స్య కారులకు అండగా నిలబడడమే కాకుండా... మత్స్య కార మహిళలకు ఉపాధి కల్పించి.. ఆర్థిక సాధికారత కల్పిస్తాం. సీవీడ్ కల్చర్ ద్వారా మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. మత్స్య కార మహిళలు, డ్వాక్రా సంఘాల మహిళలు సముద్రపు నాచు పెంపకం ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా చేస్తాం. చేపలు మంచి పౌష్టికాహారం. ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ప్రోటీన్ ఉన్న ఈ ఆహారానికి అన్ని చోట్లా గిరాకీ ఉంది. మత్స్య ఉత్పత్తులకు గిరాకీ సృష్టించేలా మార్కెటింగ్ మేనేజర్ గా వ్యవహరిస్తాను."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**మత్స్య కారుల సేవలో ఉంటాం..అండగా నిలుస్తాం**

"దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఇది కొనసాగాలంటే... మత్స్య కారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి... వారికి అండగా నిలవాలి. ఆ దిశగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. మత్స్య కారులకు మేం అండగా ఉంటాం. మెకనైజ్డ్, మోటరైజ్డ్ డీజిల్ పడవలకు లీటరుకు రూ.9 మేర డీజిల్ సబ్సిడీ ఇస్తున్నాం. 2026-27లో రూ.50 కోట్ల విలువైన డీజిల్ సబ్సీడిని మత్స్య కార బోట్లకు అందించాం. రూ.3256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను కూడా ప్రభుత్వం నిర్మిస్తోంది. మత్స్య కారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్ పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. పడవలు, వలలు, పరిహారం సకాలంలోనే ప్రభుత్వం అందిస్తోంది. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారుల కోసం శాంక్షన్ చేస్తాం. 60 శాతం సబ్సీడీ ఇవ్వటంతో పాటు మిగిలిన మొత్తాన్ని రుణంగా మంజూరు చేస్తాం. మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు చేపలు ఎక్కడ లభ్యం అవుతాయో అనే సమాచారాన్ని కూడా ఇస్తున్నాం. మెకనైజ్డ్ బోట్లతో సులువుగా చేపల వేట చేసేలా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. ఆక్వా కల్చర్ కు అభివృద్ధి కోసం ఒక్కో యూనిట్ కు రూ.1.50కే విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మన రాష్ట్రానికి ఏ రంగంలో ఆదాయం వస్తుందో దానిపై శ్రద్ధ పెట్టి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సేవలో పేరిట రూ.20 వేల చొప్పున చేయూత అందిస్తున్నాం. రాష్ట్రంలో మత్స్య కారుల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచిస్తూ వారిని ఆదుకుంటున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతీ మత్స్య కార కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం ఇచ్చి సాయం చేశాం. 2014-19 మధ్యలోనూ చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల వరకూ ఆర్థిక సాయం చేసి టీడీపీ ప్రభుత్వం ఆదుకుంది. మళ్లీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు ఆర్థిక సాయాన్ని పెంచి ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**విధ్వంసం నుంచి వికాసం వైపు...**"గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఎక్కడా అభివృద్ధి చేయలేదు. సంక్షేమం అందించలేదు. అన్ని రంగాలను విధ్వంసం చేశారు.. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అలాగే మత్స్య రంగం కూడా దెబ్బతినేలా చేశారు. రాష్ట్రానికున్న సుదీర్ఘమైన తీరప్రాంతంలో లక్షల మంది మత్స్య కారులు చేపల వేటతో ఉపాధి పొందుతున్నారు. వారికి నాటి ఐదేళ్ల పాలనలో కష్టాలే ఉన్నాయి. 2019-24 మధ్యలో చేపల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత మత్స్య సంపద పైనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. ఇలాంటి రంగాన్ని కూడా వాళ్లు విధ్వంసం బాట పట్టించారు. గొడ్డలి పార్టీ లేనిపోని కుట్రలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి పెద్ద దస్తగిరి వరకూ హత్యలు చేస్తూ... కుట్రలు పన్నుతూ రాష్ట్రాన్ని వెనక్కు లాగుతోంది. వైసీపీ చేసిన విధ్వంసాన్ని సరి చేయడానికి 23 నెలల సమయం పట్టింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటంతో పాటు విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. బుల్లెట్ స్పీడ్ లో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 24 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. రాయలసీమలో డిఫెన్సు, డ్రోన్స్, స్పేస్ ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశ్రమలు వస్తున్నాయి. రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ తిరుపతి వద్ద బుల్లెట్ మోటారు సైకిల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. నెల్లూరు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. మరిన్ని వస్తాయి. పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతంలో 25 మత్స్య కారుల గ్రామాలను కనెక్టు చేస్తూ మెటల్ రోడ్లు వేస్తాం. నార్త్ బకింగ్ హామ్ కెనాల్ డీసిల్టింగ్ కు రూ.6.19 కోట్లను మంజూరు చేస్తున్నాం. ఈ కాలువను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ గానూ తీర్చిదిద్దుతాం. ప్రతీ ఇంటిపైనా, పొలంలోనూ సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు.**

"టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారు. బీసీలకు- టీడీపీకి దశాబ్దాల అనుబంధం. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల వేతనం, వడ్డెర్లకు, గీత కార్మికులకు గనులు, మద్యం దుకాణాలను కేటాయిస్తున్నాం. 45 ఏళ్లుగా బీసీలు టీడీపీని ఆదరించారు. వారి రుణం తీర్చుకుంటాం. బీసీల కోసం... బీసీ మహిళల కోసం కొత్త విధానాలను అమల్లోకి తెచ్చి.. వారిని ఆర్థికంగా చేయూత ఇస్తున్నాం. సీవీడ్ లాంటి కొత్త ప్రత్యామ్నాయాలను ఎంచుకోవటం ద్వారా అదనపు ఆదాయం సంపాదించేలా చర్యలు చేపడతాం. మత్స్య కారుల జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. మత్స్య కార యువతకు నైపుణ్యాలు నేర్పి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రయత్నిస్తున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ప్రజల సేవకులే. జవాబుదారీతనంతో పనిచేయాలనే లక్ష్యాన్ని పెట్టాం. పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడింది. ఆయిల్ ధరలు పెరిగాయి. గ్యాస్ కొరత ఉంది. మనం అంతా నా దేశం- నా బాధ్యత అనుకుని పనిచేయాలి. ప్రధాని మోదీ 7 సూత్రాలను సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలి. అనవసరపు ప్రయాణాలు తగ్గించుకుందాం. ప్రజా రవాణాను మాత్రమే వినియోగిద్దాం. బంగారం కొనుగోలును వాయిదా వేద్దాం. టూరిజం కోసం విదేశీ ప్రయాణాలు తగ్గించుకుందాం. మన దేశంలోనే పర్యాటక ప్రాంతాలు, బీచ్ లకు వెళ్లాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**మత్స్యకార మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ :** మత్స్య కారుల సేవలో బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన శాఖల స్టాళ్లను ముఖ్యమంత్రి తిలకించారు. అలాగే సీవీడ్, తీర ప్రాంత నిఘా కేంద్రాన్ని సందర్శించారు. తీర ప్రాంతంలో సముద్రపు నాచు సాగు చేసేలా మత్స్య కార మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మత్స్యకార మహిళలు అదనపు ఆదాయం పొందేలా సీవీడ్ కల్చర్ చేసేందుకు శిక్షణ ఇవ్వనున్నారు. తీరప్రాంతాల్లో మహిళలు సముద్రంలో సీవీడ్ సాగు చేసేలా శిక్షణతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు మత్స్యకార మహిళల శిక్షణకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కోసం జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ఫర్ సీ పెట్రోలింగ్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, అటవీశాఖ, స్థానిక మత్స్య కారులతో సంయుక్తంగా సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల మత్స్యకారుల బోట్లు చొరబడకుండా గస్తీ కోసం శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. డ్రోన్ల ద్వారా గస్తీ నిర్వహించి హెచ్చరికలు జారీ చేసే సాంకేతిక వ్యవస్థను అధికారులు సీఎం ఎదుట ప్రదర్శించారు. ఏపీ సరిహద్దుల్లోని సముద్ర జలాల్లోకి ప్రవేశించిన పొరుగు రాష్ట్రాల బోట్లకు తెలుగు, తమిళం ఇతర భాషల్లో హెచ్చరికలు జారీ చేసేలా డ్రోన్లను వినియోగిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. స్థానిక మత్స్య కార బోట్లు అంతర్జాతీయ జలాల్లోకి వెళ్లినప్పుడు హెచ్చరికలు వచ్చే జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను సీఎం పరిశీలించారు. ఇక స్థానికంగా పండిన మామిడి కాయలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతును అభినందించారు. డీఆర్డీఓ, వెపన్ సిస్టమ్స్ తయారీ కంపెనీల స్టాళ్లను సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ ఒడి నుంచి..పడవల వంద-నం

రమ్మంటూ వారిని తన ఇంటికి ఆహ్వానించారు.

మత్స్యకారులంతా సీఎం ఇంటికి వచ్చారు.

**మత్స్యకారుల ప్రేమాభిమానాలు మరువలేం :** కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి వచ్చిన మత్స్యకారులను అభినందించిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ-గంగపుత్రులు..అభిమాన మిత్రులు. యువగళం పాదయాత్ర జువ్వలదిన్నె చేరుకున్నప్పుడు మత్స్యకారుల పట్టుదల, ఐకమత్యం చూశాను. ఊరంతా ముగ్గులు వేశారు. నేను వచ్చేంతవరకూ ఆ ముగ్గులపై ఎవ్వరినీ నడవనీయలేదు. ఊరంతా శుభ్రం చేసి, రంగు రంగుల ముగ్గులతో ఒక పండగలా నాకు స్వాగతం పలికారు. అంతా కలిసి ఒక్క మాట అనుకుంటే, దానిపై నిలబడతారు. మత్స్యకారుల నుంచి ఈ మాట మీద నిలబడే తత్వం అందరం అలవర్చుకోవాలి. - అని కొనియాడారు.

**మత్స్యకారుల పిల్లలకు మెరుగైన ఉద్యోగాలు :** -వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంత ధ్వంసమైందో అందరూ చూశారు. ప్రతీ ఒక్కరూ బాధితులయ్యారు. కంపెనీలు తరలిపోయాయి. రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తూనే, ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్నాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకుంటూ ఇవన్నీ చేస్తున్నాం. మత్స్యకారుల కష్టం నేను కళ్లారా చూశాను. ఇన్ని కష్టాలు పడినా, పిల్లలను బాగా చదివిస్తున్నారు. పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రపంచం మొత్తం తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నాం. ఇందులో భాగంగానే జువ్వలదిన్నెలో డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన చేశాం- అని లోకేష్ తెలియజేశారు. తమిళ జాలర్లు మన వైపు రాకుండా, వాళ్లకు మనకు మధ్య సర్వేలెన్స్ కోసం అటానమస్ పెట్రోలింగ్ బోటు ను సాగర్ డిఫెన్స్ కంపెనీ ఏర్పాటు చేయబోతోందని తెలిపారు.

**మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి :** మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య అయినా ఎప్పుడూ మా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ భరోసా ఇచ్చారు. ఇంట్లో కూర్చోబెట్టుకుని మత్స్యకారులందరితోనూ ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి.. ఫోటోలు దిగారు. తాము సీఎంకు కృతజ్ఞతలు చెప్పడానికి వస్తే..మంత్రి లోకేష్ తమకు ఆత్మీయ ఆతిథ్యం అందించారని మత్స్యకారులు సంతోషం వ్యక్తంచేశారు.

# మొన్నటిదాకా ఎన్నికలతో బిజీ..

మొదటి పేజీ తరువాయి

పొదుపు గురించి ప్రబోధిస్తూ, తమ వైఫల్యాల భారాన్ని ప్రజలపై మోపుతున్నారు. ప్రపంచ గురువుగా చెప్పుకునే మోడీజీ ఇప్పుడు రష్యా చమురు కొనుగోలు ఇచ్చిన అనుమతిని ఒక నెల పొడిగించమని అమెరికాను బతిమాలుతున్నారు. అతను (మోడీ) ఇలా చేసిన ప్రతిసారి 140 బిలియన్ల భారతీయు గౌరవాన్ని దెబ్బతీస్తూనే ఉన్నాడు. గతంలో ఏ ప్రభుత్వమూ ఈ స్థాయికి దిగజారలేదు అని దుయ్యబట్టారు.

బలహీన దేశాలకు సహాయం చేసేందుకు సముద్రంలో చిక్కుకుపోయిన రష్యా చమురుపై అమెరికా 30 రోజుల పాటు మినహాయింపును పొడిగించిన నేపథ్యంలో భారత్‌లో తాజాగా ఇంధన ధరలను పెంచడం వెనుక ఉన్న కారణం ఏంటి? అని ఖర్గే కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం చెబుతున్నట్లు.. ఇలా చేయడానికి అనుమతి ఉన్నట్లయితే.. ప్రజలపై భారాలు ఎందుకు మోపుతున్నారు? ఈ బిజెపి ప్రభుత్వానికి దూరదృష్టి లేదు అని ఖర్గే విమర్శించారు. సంక్షోభం వచ్చినప్పుడు, వారు (మోడీ) ఎన్నికలతో తీరిక లేకుండా ఉన్నారు. ఆ తర్వాత దోపిడీకి ఒక పథకాన్ని రూపొందించడానికి జిత్తులమారి మాటలు మాట్లాడారు. ఈలోగా తమ ప్రాణ స్నేహితుడిని కూడా గట్టెక్కించారు! కేవలం విదేశాల్లో ప్రాయోజిత ప్రచార కార్యక్రమాలు చేసినంత మాత్రాన 'విశ్వగురువు' అయిపోరు. మోడీజీ మీరు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. అసలైన ప్రశ్నల నుండి పారిపోకండి. మీరు మామిడి పండ్లను ఎలా తింటారు లేదా ఏ టానిక్ తాగుతారు అనే విషయాలపై ప్రజలకు ఆసక్తి లేదు. ఈ సంక్షోభం నుండి గట్టెక్కడానికి మీరు వాస్తవంగా ఏమి చేస్తున్నారో ప్రజలకు చెబితేనే నిజమైన ప్రధాన సేవక్‌గా ఉంటారు. లేకపోతే కేవలం ఒక ప్రచారకర్తగానే మిగిలిపోతారు అని ఖర్గే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# నేనున్నాను...ఆందోళన వద్దు



చేసినప్పటికీ, దివ్యాంగులకు ఎలాంటి రిజర్వేషన్లు కల్పించలేదని వారు వైయస్ జగన్‌కు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి, పీహెచ్‌డీలు పూర్తి చేసిన తమలాంటి దివ్యాంగులు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.దివ్యాంగుల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న =అస్త్రష్ట్రం శీట్రావతీంశీఅం షఫ్త్ర ణఅయిఎఅశ్రీఉఅవం‌ాూష్ 2016 చట్టాన్ని చంద్రబాబు ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దివ్యాంగులు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కోల్పోతున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో కూడా తమకు తగిన అవకాశాలు ఇవ్వడం లేదని వాపోయారు. దివ్యాంగుల సమస్యలను సావధానంగా విన్న వైయస్ జగన్, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



## వైద్యుని హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

పుష్పం, వారి కుమారులు పి. బాసిల్, పి. బోరిస్ సహా తొమ్మిది మంది నిందితులకు వ్యతిరేకంగా ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎస్.సి. శర్మలతో కూడిన ధర్మాసనం సమర్థించింది.

ఈ కేసులో తండ్రి మరియు ఇద్దరు కుమారులతో సహా ఏడుగురు నిందితులకు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించింది. శ్రీమతి పుష్పం, మరో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. తొమ్మిది మంది నిందితులను హైకోర్టు నిర్దోషులుగా విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2013 సెప్టెంబర్ 14న చెన్నైలోని రాజా అన్నామలైపురంలోని బిల్రోత్ ఆసుపత్రి సమీపంలో న్యూరోసర్జన్ ఎస్.డి.సుబ్బయ్యపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. తీవ్రగాయాలైన ఆయన చికిత్స పొందుతూ సెప్టెంబర్ 23న మరణించారు. డాక్టర్ మరణించడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ లో నమోదు చేసిన ఐపిసి సెక్షన్ 307(హత్యాయత్నం)ను సెక్షన్ 302(హత్య)కు మార్చి 10మందిని అరెస్ట్ చేశారు. ఈ నిందితుల్లో పదవ వ్యక్తి అప్రూవర్గా మారాడు. ఆస్తి వివాదం కారణంగానే పొన్నుస్వామి, ఆయన కుటుంబసభ్యులు వైద్యుడు సుబ్బయ్యను హత్య చేసేందుకు నిందితులను పురికొల్పారని పోలీసులు నిర్ధారించారు.

## మమతా బెనర్జీకి షాక్..

ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు.మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్తా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది.

ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్తా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌కు రెండ్రోజుల ముందు టీఎంసీ అభ్యర్థి చేతులెత్తేయడం బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్రవ్యాప్తంగా ₹286 కోట్ల వేట నిషేధ భృతి విడుదల**
**కృష్ణా జిల్లాలో 18,157 మంది మత్స్యకారులకు ₹36.31 కోట్ల మెగా చెక్కు పంపిణీ**
**గిలకలదిండి హార్బర్ వద్ద బోట్ల తయారీ శిక్షణా కేంద్రానికి 6 ఎకరాల స్థలం**
**మచిలీపట్నంలో ₹2.70 కోట్లతో పీతల హేచరీ: రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మం త్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారుల కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, రాష్ట్రవ్యాప్తంగా 1,30,000 మందికి రూ. 286 కోట్ల వేట నిషేధ భృతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమానికి అనుసంధానంగా, మంగళవారం ఉదయం మచిలీప ట్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, డీసీఎంఎస్ అధ్యక్షులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లాకు చెందిన 18,157 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 36 కోట్ల 31 లక్షల 40 వేల మెగా చెక్కును మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.మంత్రి కొల్లు రవీంద్ర ప్రసం గంలోని ముఖ్యాంశాలు..

చారిత్రాత్మక నిర్ణయం: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, గతంలోనే మత్స్యకార సేవలో పథకం ద్వారా రూ. 20 వేల భృతిని ఇచ్చిన ఘనత సీఎం చంద్ర బాబు నాయుడిదే. గతంలో మా మామగారు నడుకుదిటి నరసింహారావు ప్రత్యేక కృషితో వేట నిషేధ కాలంలో బియ్యం, ఆయిల్ సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా రూ. 4,000 వేట నిషేధ భృతిని అందించాం.జీవో నెం. 217 రద్దు: గత ప్రభుత్వం చెరువులను కొట్టేయడానికి తెచ్చిన గిరాకీ జీవో 217కు వ్యతిరేకంగా పోరాడి, మా ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేసి మత్స్యకారులకు మేలు చేశాం.బోట్ల నిర్మాణానికి 60% సబ్సిడీ: 'ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన' కింద రూ. 1.20 కోట్లతో డీప్ సీ బోట్ల నిర్మాణానికి కేంద్రం 40% సబ్సిడీ ఇస్తోంది. మన ప్రాం తంలో ఎస్సీ సోదరులకు, మహిళలకు అదనంగా మరో 20% సబ్సిడీ ఇచ్చేలా సీఎంను ఒప్పించాం (మొత్తం 60% సబ్సిడీ). మిగిలిన మొత్తానికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తాం.ఉపాధి - శిక్షణ: గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ వద్ద పడవల నిర్మాణం, సాంకేతికతపై మత్స్యకారులకు శిక్షణ ఇచ్చేందుకు 6 ఎకరాల స్థలాన్ని కేటాయి స్తున్నాం. సముద్ర నాచు పండించేందుకు డ్వాక్రా మహిళలకు సింగరాయకొండ పరిశోధన కేంద్రం ద్వారా శిక్షణ ఇప్పిస్తాం.పీతల హేచరీ మంజూరు: మచిలీపట్నంలో పీతల హేచరీ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 2.70 కోట్లు మం జూరు చేసింది. అందులో తొలి విడతగా రూ. 75 లక్షలు విడుదలయ్యాయి. మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. గత ప్రభుత్వం చంద్రన్న బీమాను రద్దు చేసి మత్స్యకారులను ముం చిందని, ప్రస్తుత ప్రభుత్వం రూ. 286 కోట్లు నేరుగా మత్స్యకారుల ఖాతాల్లో వేసి ఆదుకుందని కొనియాడారు.లబ్ధిదారుల హర్షం: కూటమి ప్రభు త్వానికి ధన్యవాదాలు!బలరాం, చిన్న గొల్లపా లెం (మత్స్యకారుడు):"గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ. 4000 ఇచ్చింది. ఆ తర్వాత గత ప్రభుత్వం రూ. 10,000 ఇచ్చినప్పటికీ మా కుటుంబాల అవసరాలకు సరిపోయేది కాదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏకంగా రూ. 20,000 ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. వేట లేని ఈ కాలంలో మా కుటుంబానికి ఇది పెద్ద భరోసా. సీఎం చంద్రబాబు నాయుడు గారికి మా కృతజ్ఞతలు."హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మచిలీపట్నం ఏఎంసీ చైర్మన్ కుంచె నాని, మల్లేశ్వరం ఏఎంసీ చైర్మన్ వడుగు తులసిరావు, మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.





# వైసిపి హయాంలో దళితులపై దారుణ దాడులు..

**ప్రజలు మరిచిపోరు మాచవరపు ఆదిరాయణ**
**డ్రైవర్ సుబ్రహ్మణ్యం డోర్ డెలివరీ హత్యోదంతం రాష్ట్రాన్ని కుదిపేసింది**
**దళిత ద్రోహిగా మిగిలిన గత ప్రభుత్వం..**
**నేడు చంద్రబాబు పాలనలోనే దళితులకు రక్షణ**
**కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుల ధ్వజం.. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

గత వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన దాడులు, అన్యాయాలు, అత్యా చార ఘటనలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్య క్షులు మాచవరపు ఆదిరాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్సీ అనం త బాబు తన డ్రైవర్, దళిత యువకుడైన సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని అంబులెన్స్‌లో తెచ్చి డోర్ డెలివరీ చేసిన ఘటన రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాం తికి గురిచేసిందని ఆయన గుర్తుచేశారు. ఆ దారుణ ఘటన జరిగి నేటికి కొన్ని సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మృతుడు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.జగన్ పాలనలో పెరిగిన సామాజిక వివక్షమచిలీపట్నంలో జరిగిన ఒక కార్య క్రమంలో ఆదిరాయణ మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి పాలన లో దళితుల పై దాడులు, హత్యలు, సామాజిక వివక్ష ఘటనలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు.అనేక సందర్భాల్లో బాధితులకు న్యాయం జరగకుండా అప్పటి ప్రభుత్వం నిందితులను వెనకేసుకొచ్చిందని ఆరోపించారు.దళితుల అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం, ఆచరణలో మాత్రం దళిత సమాజాన్ని తీవ్రంగా వంచించిందన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి, దళిత సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయంప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని తెలుగుదేశం ప్రభుత్వం దళితుల సంక్షేమం, భద్రత, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని ఆదిరాయణ స్పష్టం చేశారు. దళితుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. గతంలో దళితుల పేరుతో ఓట్లు దండుకుని రాజకీయం చేసిన వైసిపి నేతలకు ప్రజలు ఇప్పటికే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, దళితుల ఆత్మగౌరవం, రక్షణ కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మచిలీపట్నం 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, రాష్ట్ర కార్యదర్శి బురక బాలాజీ, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రటరీ వసంత కుమారి, ఎస్సీ లీడర్ చిట్టూరి యువరాజ్, మచిలీపట్నం ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం విజయ్, ఉపాధ్యక్షులు లక్ష్మీ నాంచారమ్మ, పెడన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి వెంకటరత్నం, బలుసుపల్లి రత్న కుమార్, కొల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వంగడాల సృష్టికర్తలుగా ఎదగాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**-పెదప్రోలులో రావెప్, రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన**



అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

వ్యవసాయ కళాశాల విద్యార్థినులు నూతన వంగడాల సృష్టి కర్తలుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ పిలుపునిచ్చారు. మోపిదేవి మండలం పెదప్రోలు అద్దంకి నాంచారమ్మ ఆలయ ఆవరణలోని మండపంలో ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అను బంధ బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ అవ గాహన కృషి అనుభవ కార్యక్రమం (రావెప్), రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్ర సాద్ మాట్లాడుతూ గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సుమారు 31 మంది విద్యార్ధినులు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సహ కారం తో బాపట్ల వ్యవసాయ కళాశాల నుంచి వ్యవసా యాన్ని ప్రాక్టికల్ రూపంలో అభ్యసించటం శుభ పరిణా మం అన్నారు. వ్యవ సాయంపై మక్కువతో విద్యార్థినులు ఈ కోర్సును అభ్య సించడం హర్షణీయమన్నారు. విద్యార్థినులు భవిష్యత్తులో వ్యవ



సాయ శాస్త్రవేత్తలుగా, అధికారులుగా ఎదగాలని ఆకాం క్ష వ్యక్తం చేశారు. నూతన పరిశోధనలు, కృత్రిమ మేధస్సుతో పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలు తేవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో నిత్యం ముందుండే ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం లోను, పరిపాలనలోనూ ఏఐను విజయవంతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వ్యవసాయ సలహాలు ఇచ్చేందుకు నూతన ఏఐ ఆధారిత యాప్స్ అందుబాటులోకి రానుం డటం శుభ పరిణామం అన్నారు. రైతులకు కూటమి ప్రభు త్వం గత సీజనులో యూరియా నూరు శాతం సరఫరా చేసిం ద ని, యుద్ధం నేప థ్యంలో ముడి చమురు సరఫరా కొరత కారణంగా ప్రపం చంలో పరిణామాలు గమనించి సంక్షో భం నుంచి బయట పడేందుకు అనువుగా వ్యవసాయ విశ్వ విద్యాలయం తగిన సూచనలు సలహాలను రైతులకు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రకృతి వ్యవసాయం, రసాయన ఎరువుల పరిమిత వినియోగం దిశగా రైతులు ఆలోచించాలని సూచించారు. అవశేష రహిత పంటలు, మార్కెట్ డిమాండ్ అనుగుణంగా పంటలు పండించి రైతులు లాభాలు పొందాలని సూచించారు.


ఈ సంద ర్భంగా ఆయనను విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. ముందుగా బాపట్ల కళాశాల విద్యార్థినులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను ఎమ్మె ల్యే తిలకించి అభినందించారు. గుంటూరు లాం ఫామ్ పరిశోధన విభాగం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ వీ వీ ఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో బాపట్ల కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కే.శ్రీనివాస్, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ డీ.సుధా రాణి, రావెప్ ప్రిన్సిపల్ రిప్రెసెంటేటివ్ జే.స్వర్ణ భారతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, ఇంచార్జి ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, సహకార సంఘ అధ్యక్షులు నాదెళ్ల శరత్ చంద్రబాబు, శాస్త్రవేత్త డాక్టర్ సుధా జాకబ్, ఏఓ హెప్సిబా రాణి, ఎంపీటీసీ ఎం.శ్రావణి, మాజీ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రైతు పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 15 నుంచి ఇంటింటికీ ఓటర్ల నమోదు ప్రక్రియ : కలెక్టర్ డి.కె. బాలాజీ

**రాజకీయ పార్టీలు వెంటనే బిఎల్ఎలను నియమించాలి**
**ఫారాలు తిరిగి ఇవ్వని వారి పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవు**
**రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి ఏజెంట్ల (BLA) పాత్ర అత్యంత కీలకమని, జిల్లాలోని మొత్తం 1,769 పోలింగ్ కేంద్రాలకు అన్ని రాజకీయ పార్టీలు వెంటనే తమ ఏజెంట్లను నియమించి జిల్లా యంత్రాం గానికి సహకరించాలని కోరారు. బిఎ ల్ఎలను నియ మించని పార్టీలు భవిష్యత్తులో ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు చెప్పే అవకా శాన్ని కోల్పోతారని కలెక్టర్ ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ వివరాలుతేదీలు నిర్వహించే కార్యక్రమంజూన్ 5 నుంచి జూన్ 14 సవరణ కార్యక్రమంపై సన్నద్ధత, శిక్షణలు, ముద్రణలుజూన్ 15 నుంచి జూలై 14 బూత్ స్థాయి అధికా రులు (BLO) ఇంటింటికీ తిరిగి ఓటర్ల నమోదు, ఫారాల పంపిణీజూలై 14 పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణజూలై 21 ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణజూలై 21 నుంచి ఆగస్టు 20 ఓటర్ల జాబితాపై క్లెయిములు, అభ్యంతరాల స్వీక రణ జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారంసెప్టెంబర్ 22 ఓటర్ల జాబితా తుది (చివరి) ప్రచురణఆయా పార్టీల బిఎల్ఎ (BLA) ల నియామక స్థితి:జిల్లాలోని మొత్తం 1,769 పోలింగ్ కేంద్రాలకు గాను ప్రస్తుత నియామకాల వివరాలు ఇలా ఉన్నాయి:తెలుగుదేశం పార్టీ (TDP): 1,710 మందివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (YSRCP): 1,233 మంది (గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల్లో ఇంకా ఒక్కరిని కూడా



నియమించలేదు)జనసేన పార్టీ: 267 మందిభారతీయ జనతా పార్టీ (BJP): 21 మందికాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ: ఇప్పటివరకు ఒక్కరిని కూడా నియమించలేదు.ముఖ్య గమనిక:బూత్ స్థాయి అధికారులు (BLO) ఇంటింటికీ వచ్చి ఇచ్చే ఓటరు నమోదు పత్రాలను ప్రజలు భర్తీ చేసి తిరిగి వారికే అందజేయాలి. ఒకవేళ ఆ పత్రాలను తిరిగి ఇవ్వకపోతే, వారి పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉండవు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓట రుగా నమోదు కావాలన్నదే ఈ కార్యక్రమ ము ఖ్య ఉద్దేశం.ఈ సమావేశంలో తెలుగుదేశం ప్రతి నిధి బి.ఎం.వి. దాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, రాష్ట్ర కార్యదర్శి గజేంద్రరావు, బీఎస్పీ ప్రతినిధి బాలాజీ, సిపిఎం ప్రతినిధి కొడాలి శర్మ, వైసిపి ప్రతినిధి సిలార్ దాదా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి శ్యామ్ పాల్గొన్నారు.

# దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం కి నివాళులర్పించిన కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన



బంటుమిల్లి మండలం ముంజలూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో చనిపోయిన దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో 256 మంది దళితుల పై దాడులు చేసారని దళిత న్యాయమూర్తి పైన, దళిత డాక్టర్ సుధాకర్ చిత్రహింస చేసి చంపేశారన్నారు. దళితులను చంపిన ఎవరేమీ చేయలే రని దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని డోర్ డెలివరీ ని చేసిన అనంత బాబు ను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తూ పార్టీలోనే కొనసాగిస్తున్నారన్నారు. దళితులను మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి దళితుల వినాశనాన్ని కోరుకునే కంస మామయని ఆరోపించారు.

# దళితులను హత్యలు చేసి, డోర్ డెలివరీ చేసిన విష సంస్కృతి వైసీపీ పార్టీది:మేడికొండ విజయ్



అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి

ఈ రోజు అవనిగడ్డ నియోజ క వ ర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో, తెలుగు యువత నాయకులు మేడికొండ విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో, వైసీపీ ఎమ్మెల్సీ డ్రైవర్ విధీ సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం పలువురు తెలుగుదేశం నేతలు విధీ సుబ్రహ్మణ్యం కు నివాళులు అర్పించి, నాడు వైసీపీ హయాంలో దళితుల పై జరిగిన హత్యలు, దౌర్జన్యాలు, దాడుల ను ప్రస్తా విస్తూ, వైసీపీ తీరుపై మండిపడ్డారు, అంతేకాకుండా ఇప్పటికి ఆ పార్టీ నాయకులు తీరుమార్చుకోకపోగా, దళితులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను అడ్డుకునేలా ఇప్పటికీ వైసీపీ పార్టీ నాయకుల ధోరణి ఉంది అని తెలిపారు. అయినా రాష్ట్ర వ్యాప్తంగా దళితులంతా గౌరవ ముఖ్య మంత్రినారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలా మనోహర్, నాగిడి రాంబాబు, మేడికొండ రవిబాబు, చాట్రగడ్డ వినయ్, సోడాబట్టిన విజయ్, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి, కృష్ణా



మచిలీపట్నం : ప్రభుత్వ విధుల పట్ల అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.నియామకాలు పొందిన వారిలో నలుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురికి ఆఫీస్ సబార్డినేట్లు గా నియమించారు.

# గురు ధామ్ ధర్మక్షేత్రానికి విచ్చేసిన శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారు మంగళవారం జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గురుధాం ధర్మక్షేత్రానికే విచ్చేసారు. కావేరీ నది అంత్య పుష్కరాల కై కాలేశ్వరం వెళ్తూ మార్గమధ్యలో మహాస్వామి వారు బలును పాడు గురుధాంకు విచ్చేశారు. మహాస్వామి ఆగమనం సందర్భంగా గురుధాం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ గెంటేల వెంకటరమణ గురు దంపతుల ఆధ్వర్యంలో గురు ధామ్ భక్త బృం దం సభ్యులు మహా స్వామివారికి భక్తి పూర్వక అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో స్వాగత కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు సాంప్రదాయ దుస్తులతో జయ జయ శంకర హర హర శంకర అనే స్వామి నామ కీర్తనతో స్వామివారికి స్వాగతాన్ని పలుకుతూ ప్రణామాలను అర్పించారు. ఈ సందర్భంగా రమణ గురుదేవులు మాట్లాడుతూ కామాక్షి స్వరూపమైన శ్రీ మహా స్వామి వారి దర్శన భాగ్యం పొందటం తమ అదృష్టమని, స్వామి రాకతో ఈ ప్రాంతం పావన మైందని అన్నారు. మహాస్వామి అనుగ్రహ భాషణ చేస్తూ ధర్మ పరిరక్షణ , దేశ ఔన్నత్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరు విధిగా ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ , పెద్ద సంఖ్యలో గురుధాం భక్త బృంద సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 20, మే 2026


## వేలేరుపాడులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

వేలేరుపాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన వర్ధంతి వేడుకలలో భాగంగా ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ధర్ముల రమేష్, జిల్లా నాయకులు మడివి దుర్గారావు లు మాట్లాడుతూ, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, నిస్వార్థ త్యాగశీలీ, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు వ్యవస్థాపకుడు,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు గెలవగానే ఆడంబరాలు, చుట్టూ మంది మార్బలం తోటి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు,కానీ సుందరయ్య రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన కాలములో సైకిల్ మీదే పార్లమెంటుకు వెళ్లేవారు, నీతికి, నిజాయితీకి నిలువుటద్దామని కొనియాడారు. తనకు వాటగా వచ్చినటువంటి వ్యవసాయ భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చినటువంటి మహోన్నత వ్యక్తిని గుర్తు చేశారు. సుందరయ్య ఏ ఆశయాల కోసం అయితే పనిచేశారో ఆ ఆశయాలను సాధించటం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గుమ్మల వెంకట నరసయ్య, కొత్తవెంకటేశ్వర్లు, శ్రీను, ప్రకాష్,ఏసుబాబు,వెంకట్రావ్ తదితరులు ఉన్నారు.

## గర్భిణులు, బాలింతలకు కిల్కారి సేవలపై అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కిల్కారి కాల్ సేవలపై ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిల్కారి రీజినల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గర్భిణులు మరియు బాలింతలకు తల్లి--శిశు ఆరోగ్య సమాచారాన్ని వాయిస్ కాల్స్ ద్వారా అందించేందుకు ఈ సేవలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భధారణ నాలుగో నెల నుంచి శిశువు ఏడాది వయస్సు వచ్చే వరకు ఆరోగ్య సూచనలు మొబైల్‌కు చేరుతాయని చెప్పారు. కిల్కారి కాల్ నంబర్ 911600403660 ను మొబైల్‌లో సేవ్ చేసుకుని కాల్స్‌ను వినాలని సూచించారు. అవసరమైతే 14423 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారాన్ని తిరిగి వినవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సీహెచ్‌వో, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం
### –ఎస్ఐ జ్యోతిబసు




ప్రజా భూమి ప్రతినిధి– నూజివీడు

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో నూజివీడు రూరల్ ఎస్ఐ జ్యోతిబసు తూర్పు దిగవల్లి గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి సామాజిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, ఈవ్ టీజింగ్ నివారణ, సైబర్ మోసాలు, దొంగతనాల నియంత్రణ, అత్యవసర సేవల వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. బ్యాంకు ఓటీపీలు, పిన్ నంబర్లు ఎవరికీ చెప్పొద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112, సైబర్ మోసాలపై 1930 నంబర్లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామాల్లో అపరిచితుల కదలికలపై అప్రమత్తంగా ఉండి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### అభయాంజనేయ స్వామి ఆలయంలో
## అన్నసమారాధన ప్రారంభించిన రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



ఏలూరులోని డీ మార్ట్ సమీపంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జ యంతి మహోత్సవాల సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన ఏలూరు నియోజ కవర్గ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ హనుమజ్జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. రాష్ట్ర ప్రజలందరిపై శ్రీ అభయాంజనేయ స్వా మి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేమూరి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు



ఏలూరు జిల్లా పెదపాడు మండలం అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు దేవాలయం వద్ద ఆలయ సిబ్బంది అభిమానులు మధ్య కోలాహలంగా నిర్వహించారు. దేవస్థాన సిబ్బంది వేమూరు శ్రీనివాసరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో పి తారకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రజలను తప్పుదోవ పట్టించే నిరసనలు మానుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

వైసిపి నాయకులు ఏ సమయంలో ఏ అంశంపై నిరసనలు తెలియజేయాలో కనీస రాజకీయ అవగాహన కూడా కోల్పోయారని జనసేన ఏలూరు ఇన్చార్జిరెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. మంగళవారం ఏలూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న తొలి రెండేళ్లలోనే పెట్రోల్ డీజిల్ ధరలపై సుమారు 31 రూపాయి వరకు భారం పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపారని ఆరోపించారు. అలాగే రోడ్డు సెస్ పేరుతో లీటరుకు రూపాయి అదనపు భారం విధించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు పెట్రోల్ డీజిల్ పై పన్నులు తగ్గించి ప్రజలకు ఊరటను కల్పించినప్పటికీ, అప్పటి ఆంధ్రప్రదేశ్ లో వైకాపా ప్రభుత్వం మాత్రం ప్రజలపై భారం తగ్గించే చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు ధరలను తగ్గించిన సమయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా తగ్గించలేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇంధన ధరలు, పెరుగుదల అంతర్జాతీయ పరిణామా లు



ముఖ్యంగా ఇరాన్ యుద్ధ పరిస్థితుల కారణంగా ధరలు పెరగడం సరఫరా వ్యవస్థ పై ప్రభావం పడడం వల్లే జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం తగదని, ప్రజా సమ స్యల పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూడడం సరికాదని విమర్శించా రు. ఈ కార్యక్రమంలోమాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ,రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకి పండు, గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, నాయకులు సరిది రాజేష్, బొత్స మధు, రెడ్డి గౌరీశంకర్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, బెజవాడ నాగభూషణం కుమార్, జనసేన రవి, కొండల ప్రసాద్, కన్న ప్రసాద్, వాసా సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ దేశవ్యాప్త పోరాటాలు

### –అక్కినేని వనజ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేపట్టనున్నట్లు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలిపారు. మంగళవారం ఏలూరులోని సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఎన్నికల కమి




షన్‌తో కుమ్మక్కై అక్రమ మార్గాల్లో విజయం సాధించిందని ఆరోపించారు.పశ్చిమ బెంగాల్‌లో లక్షలాది ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు పశ్చిమాసియా యుద్ధాన్ని కారణంగా చూపడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని విమర్శించారు. దేశంలో ఆర్థిక, దిగుమతి–ఎగుమతి విధానాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు 45.72 కాంటూర్ ప్రకారం పూర్తి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు బండి వెంకటేశ్వరరావు,రెడ్డి శ్రీనివాస్ డాంగే పాల్గొన్నారు.

## పాత నేరస్తులకు బైండ్ ఓవర్



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవోదయం-2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పాత నేరస్తులైన ఆరుగురిని చాట్రాయి తహసీల్దార్ ఎదుట హాజరుపరచి బైండ్ ఓవర్ చేశారు. ఒక సంవత్సరం కాలంలో తిరిగి ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై, నాటు సారా తయారీ, విక్రయాలు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులు మరియు బెల్లపు ఊటలకు సహకరించే భూయజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మస్తానయ్య తెలిపారు.

# ఆర్టీసీపై అసత్య ప్రచారం మానుకోవాలి

### రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న విమర్శలు పూర్తిగా అవాస్తవమని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. మంగళవారం ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫేజ్–1లో రాష్ట్రానికి ఎలక్ట్రిక్ బస్సులు రాకపోవడానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలే కారణమని తెలిపారు. 40 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని అప్ప



టి మార్గదర్శకాల్లో స్పష్టంగా ఉందన్నారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి నగరాలు లేకపోవడంతో బస్సులు రాలేదని వివరించారు. ఫేజ్–2లో వచ్చిన బస్సులను ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి నడిపించామని పేర్కొన్నారు.వైసీపీ హయాంలో ఆర్టీసీ వ్యవస్థ బలహీనపడిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక సంస్థను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచిందని చెప్పారు. ఆర్టీసీ అభివృద్ధితో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కూటమి ప్రభుత్వ ముఖ్య నిర్ణయమని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను మహిళలు, పేదలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ఈ సమావేశంలో పలువురు జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ తన సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, పోక్సో చట్టం, నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో డయల్ 112, సైబర్ మోసాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, ఏపీకే ఫైళ్లకు స్పందించవద్దని హెచ్చరించారు. గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని భద్రతా చర్యలపై అవగాహన పొందారు.

# వేసవి వేడిలో ప్రజలకు చల్లని ఉపశమనం

## 32వ డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

నగరంలోని 32వ డివిజన్‌లో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి కడలి పాండురంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి మామిళ్ళపల్లి



జయప్రకాష్ (జేపీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని ఉపశమనం కలిగించే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న బాధ్యతా భావంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనవాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి – బుట్టాయగూడెం.

ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుండి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు.జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మత్తులు, విద్యుత్ సమస్యలు, ఉపాధి హామీ పనులు, వైద్య సేవలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల నమ్మకంతోనే తాము ప్రజాప్రతినిధులుగా ఉన్నామని, ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై వారి సమస్యలను స్వీకరించి పరిష్కరించాలనే ఉద్దేశంతో 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా స్పందనతో వ్యవహరించాలని, ప్రతి వినతిపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవల మెరుగుదల, విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



సారించిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జనవాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుతో విని స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, తహసీల్దార్ రాధాకృష్ణ, పలు శాఖల అధికారులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నల్లూరి కృష్ణమోహన్, జనసేన పార్టీ సీనియర్ నేతలు కరాటం సునీల్, మారిశెట్టి అనిల్, కొప్పుల రాజేష్, పూనెం రాజా, తీగల గోపాలకృష్ణ, త్రుష్టి వెంకటేష్, సింగంశెట్టి మనోహర్, పద్మరాజు, నాగు, ఏలేటి ఏడుకొండలు, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 15వ తేదీ నుంచి ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జూన్ 15వ తేదీ నుంచి ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభకానున్నది అని అన్నారు. జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు నిర్వహించే ఇంటింటా సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జూలై 21వ తేదీన



ముసాయిదా ఓటరు జాబితా విడుదల అవుతుందని తెలిపారు. తదుపరి అభ్యంతర సేకరణ కార్యక్రమం జూన్ 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు నిర్వహించాలని అన్నారు. అనంతరం సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటర్లు జాబితా విడుదల చేస్తారని తెలిపారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించే ప్రత్యేక విస్తృత పునశ్చరణ ( ఎస్ ఐ ఆర్ ) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలకంమని అన్నారు. ఇందుకు సంబంధించి ఇఆర్వోస్, ఏఇఆర్వోస్, బూత్ లెవెల్ అధికార్లు, సూపర్వైజర్లు, తదితరులకు జూన్ 05 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఏర్పాట్లు, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు సమర్ధవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. జూన్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకూ బూత్ లెవల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ వర్కు షాపు ఇఆర్వోస్ నిర్వహించాలని ఆదేశించారు. 1200 మంది ఓటర్లు దాటిన పోలింగు బూతులను వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు సమావేశంలో చర్చించి, క్రొత్త పోలింగు స్టేషనులకు ప్రతిపాదనలను పంపించాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్లగణనను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఈనెల 25వ తేదీలోగా జిల్లా స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, బి.ఎల్.వో పోస్టులు వివరాలుపై నివేదికను వెంటనే సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకదేవి, ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు రూ.52 కోట్లతో శంకుస్థాపన



## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట

పుష్కర ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు రూ.52 కోట్లతో జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైతు రథం ర్యాలీ: ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ఇంధన పొదుపును ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు రథం ర్యాలీని అతి తక్కువ వాహనాలతో జగ్గంపేట క్యాంప్ ఆఫీస్ నుండి తాళ్లూరు వరకు నిర్వహించారు. ఇరిగేషన్ ఎస్‌ఈ ఏసుబాబు, ఈఈ రాజేశ్వరరావు, మెగా కంపెనీ ప్రతినిధి సతీష్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ భరత్ తో కలిసి గంగాదేవికి పూజ చేసి, పైలాన్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తూ - 31 వేల ఎకరాలకు వరం: ఈ ప్రాజెక్టు పూర్తయితే 31 వేల ఎకరాలకు సాగునీరు అంది శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఇది నా అదృష్టం. యువనేత త్యాగం: నారా లోకేష్ చేతుల మీదుగా జరగాల్సిన ఈ కార్యక్రమం ఇంధన పొదుపు దృష్ట్యా ఆయన రద్దు చేసుకోవడంతో నా చేతుల మీదుగా ప్రారంభమైంది. 6 ఏళ్ల నిర్లక్ష్యానికి తెర: గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.52 కోట్లు కేటాయించి క్యాబినెట్ ఆమోదం తెలిపారు. మెగా కృష్ణారెడ్డి ముందుకు వచ్చి పనులు ప్రారంభించడం అభినందనీయం. చంద్రబాబు 4 సార్లు సీఎంగా ఉన్నప్పుడు నేను 4 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి, ఆయన సహకారంతో 4 ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకురావడం దేశంలోనే అరుదు. విమర్శలపై స్పందన: దేవుడి కార్యక్రమాలపై, గోశాల గడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కార్యకర్తల సహకారంతో ప్రతి పనినీ విజయవంతంగా చేస్తున్నాం. కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి: గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోంది. పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, అడపా భరత్, కన్నబాబు, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ,జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, ఉండవల్లి వీర్రాజు, తోట రవి, దాసరి తమన్న దొర, గెద్దాడ సత్యవేణి, కుంచే రాజా, జాస్తి వసంత్, తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున సోములగూడెం ఆశ్రమ పాఠశాల బాలికా రెజ్లర్లు అద్భుత ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

మండలంలోని సోములగూడెం గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థినిలు మడకం సురేఖ33 కేజీల, బంధం సరిత 36 కేజీల అండర్ 15 విభాగాలలో కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఈ నెల 16,17 తేదీలలో జాతీయ స్థాయి సౌత్ ఇండియా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలకు హాజరై మడకం సురేఖ అద్భుత ప్రదర్శన కనబరిచి 33కేజీల విభాగంలో మొదట తెలంగాణ, తరువాత కేరళ, తమిళనాడు రాష్ట్రలతో పోటీ పడి విజేతగా నిలిచి, ఫైనల్ లో కర్ణాటక రాష్ట్రంతో స్వర్ణ పతకం కోసం పోటీపడి కాంస్యం పతకం సొంతం చేసుకుంది సురేఖ. తదుపరి బంధం సరిత 36 కేజీల విభాగం లో మొదట కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రలతో పోటీ పడి సెమీఫైనల్ కు చేరుకొని కేరళ చేతిలో ఓడిపోయి, రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలికల విభాగంలో మూడవ స్థానం సాధించారు. సౌత్ ఇండియా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో సోములగూడెం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకి మంచి పేరు తెచ్చినందుకు రెజ్లర్లను పిడి శివకుమార్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత మరియు పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## పెట్రోలు, డీజిల్ రేట్లను తగ్గించాలి



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

ఈ కూటమి ప్రభుత్వంలో పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగటం వల్ల సామాన్య ప్రజల మీద భారం పడుతుందనీ, తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించి ఈ రాష్ట్ర ప్రజలకు భారం పడకుండా చూడాలని, మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ వైసీపీ మాజీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటశీ జయరాజు కోరారు. మంగళవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ పెరగటం వల్ల బంకులు లేని ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నారని, దళారులు బంకు దగ్గర ఒక రేటు కొని ఎక్కువ రేటు అమ్ముతున్నారనీ, అలాంటివి జరుగకుండా ఈ కూటమి ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోశీడి రామారావు, పాయశీ సత్యనారాణ, ఎం రాజులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో దళితులపై అనేక దాడులు జరిగాయి

- వీధి సుబ్రహ్మణ్యం, డా. సుధాకర్ లపై జరిగిన అమానుష ఘటనలే ఇందుకు నిదర్శనం
- కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- ఒకటి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అణచివేతలు తీవ్రస్థాయిలో జరిగాయని బండారు సత్యానందరావు ఆరోపించారు. మే 19న వీధి సుబ్రహ్మణ్యం హత్య జరిగిన రోజును పురస్కరించుకుని మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి మృతదేహాన్ని ఇంటి వద్ద పడేయడం రాష్ట్రాన్ని కలిచివేసిన ఘటన అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిపై తీవ్ర ఆరోపణలు వచ్చినా అప్పటి ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అలాగే కరోనా సమయంలో పీపీఈ కిట్లు కావాలని కోరినందుకు డాక్టర్ సుధాకర్‌ను రాజకీయంగా, సామాజికంగా వేధింపులకు గురిచేశారని గుర్తు చేశారు. ప్రశ్నించిన వారిని అణచివేసే విధానమే వైసీపీ పాలనలో కనిపించిందన్నారు. దళితుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని, అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరును కూడా మార్చడం బాధాకరమన్నారు. దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.18 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలు విడుదల చేయడం, విద్యార్థులకు కార్పొరేట్ విద్య, రైతులకు యంత్ర పరికరాలపై రాయితీలు, మహిళలకు స్వయం ఉపాధి రుణాలు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ అందించి అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు.

## 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు కత్తుల శేఖర్‌కు ఆహ్వానం

### సాహిత్య రంగంలో గుర్తింపు పొందిన యువకవికి అరుదైన అవకాశం

ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట



చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో శ్రీశ్రీ కళావేదిక - అంతర్జాతీయ సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభ లకు రావులపాలెం మండలం లక్ష్మీపోలవరం గ్రామానికి చెందిన యువకవి, తెలుగు ఉపాధ్యాయుడు, సాహిత్యాభిమాని కత్తుల శేఖర్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. తెలుగు భాషా, సాహిత్యాల అభివృద్ధికి సేవాభావంతో కృషి చేస్తూ సాహిత్య రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కత్తుల శేఖర్‌కు ఈ మహాసభల్లో పాల్గొనే అవకాశం రావడం స్థానిక ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మహాసభలు జూన్ 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరం లోని గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా "కవిత్వం -- పదాలు, సామాజిక కోణం" అనే అంశంపై కత్తుల శేఖర్ తన అభిప్రాయాలను, సాహిత్య దృక్పథాన్ని సభలో వివరించనున్నారు. సాహిత్యంపై ఆయనకు ఉన్న అభిరుచి, సమాజ సమస్యలను కవిత్వ రూపంలో ప్రతిబింబించే తీరు పలువురు సాహితీ వేత్తల ప్రశంసలు అందుకుంది. ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు ఆహ్వానం అందుకోవడం పట్ల పలువురు రచయితలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు కత్తుల శేఖర్‌ను అభినందించారు.

## ఘనంగా పుచ్చపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.



భారత కమ్యూనిస్టు ఉద్యమ రథసారథి, ప్రజానేత స్వర్గీయ కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలు వి.ఆర్.పురం మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద ఉన్న సుందరయ్య స్థూపం వద్ద సీపీఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు శనివారం ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిజాం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, సుందరయ్య1976 వరకు కమ్యూనిస్ట్ పార్టీఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, నాయకుడు అంటే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాడని, కుర్చీకి పరిమితమయ్యేవాడు నాయకుడు కాదని చాటి చెప్పిన నేత పుచ్చలపల్లి సుందరయ్య అని, అంతేకాదు పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లి నిరాడంబరుడిగా పేరొందిన నేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్, మండలకార్యదర్శి వర్గ సభ్యులు కారం సుందరయ్య, వడ్లది రమేష్, పూనం ప్రదీప్‌కుమార్, కారం. సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు, గుండె పొడి లక్ష్మణరావు, నాయకులు కుంజ నాగిరెడ్డి, ఆసు లక్ష్మయ్య హాజరత్ జిహెచ్ సుబ్బారావు, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు రమాదేవి పాల్గొన్నారు.

## మండిపోతున్న ఇంధన ధరలు సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక

మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో రోజురోజుకూ పెరిగిపోతున్న పెట్రోల్, డిజిల్ ధరలకు వ్యతిరేకంగా సీపీఐ శ్రేణులు వినూత్న నిరసనతో హోరెత్తించాయి. ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వాహనాలకు తాడు కట్టి చేతులతో లాగుతూ రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ పెట్రోల్, డిజిల్ ధరల పెంపు కేవలం వాహనదారుల సమస్య మాత్రమే కాదు. డిజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, కూరగాయల నుంచి పప్పు దినుసుల వరకు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని , సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భద్రమ్మ, పూస రాఘవులు, ఏడిద సుబ్బారావు, పీడియాల రంగమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు, పద్దం సత్తెమ్మ,సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవిత చరిత్రలతో పిల్లల్లో విజ్ఞాన వికాసం



ప్రజాభూమి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులను ఆకట్టుకుంటోంది. పిల్లలు మహనీయుల జీవిత చరిత్రలు, కథల పుస్తకాలు చదువుతూ పఠనాభిరుచిని పెంపొందించుకుంటున్నారు. అలాగే క్యారమ్, ఇండోర్ క్రికెట్, క్విజ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పిల్లల్లో చదివే అలవాటు, సృజనాత్మకత పెంపొందించడమే శిబిరం లక్ష్యమని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## ముందస్తు సాగునీరు విడుదల - సార్వాసాగుకు సమాయత్తంపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - నగరం



నగరం రైతు సేవా కేంద్రం వద్ద ముందస్తు సాగు నీరు విడుదల - సార్వా సాగుకు సమాయత్తంపై రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా వ్యవసాయాధికారి యమ్. వి. రామారావు మాట్లాడుతూ ఈ నెల 31 న పంట కాలువలకు సాగు నీరు విడుదల చేస్తున్నట్టు తెలియజేసారు. కావున కాలువలకు నీరు చేరగానే వరి నారుమడులు వేసుకోవాలని రైతులకు సూచించారు. సాగు నీటి విడుదల వలన రైతులు త్వరగా నారు పోసి,ముందుగా సాగు చేయడం వలన మూడవ పంట అపరాల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చునని రైతులకి సూచించారు. సాగు ముందుకు రావడం మూలంగా పంట చేతికి అందే సమయంలో సంభవించే అకాల వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల నుండి తప్పించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సార్వా సాగుకు అవసరమైన విత్తన రకాలు MTU -1318, MTU - 1064 , MTU - 7029 ఈ వారంలో రైతు సేవ కేంద్రాలు మరియు ప్రైవేటు షాపుల నందు అందుబాటులో ఉంచుతామని తెలియజేసారు. మారుటేరు వరి పరిశోధనా స్థానం నందు MTU-1318 రకం ఫౌండేషన్ విత్తనం సిద్ధంగా ఉందని కావలసిన రైతులు పరిశోధనా స్థానంలో సంప్రదించి పొందవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి ఎన్. వి. వి. సత్యనారాయణ ,వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. శివ రామకృష్ణ, వ్యవసాయ సహాయకులు జి వెంకటేశ్వర రావు , షైక్ గౌస్‌మొహిద్దీన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె జానకి, రైతులు జాలెం సుబ్బారావు, వానరాశి ప్రసాద్, కడలి బాబురావు, తాటికాయల ఉదయ భాస్కరరావు, వానరాశి త్రిమూర్తులు, కోళ్ల సురేష్ పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ నిరవధిక పోరాటాలు కొనసాగిస్తాం : ఎస్కే గౌస్

ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రతి ఒక్క కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగే వరకూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నిరవధిక పోరాటాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ స్పష్టం చేశారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఏలూరు జిల్లా కమిటీ సమావేశం వేలేరుపాడు పార్టీ కార్యాలయంలో జరిగినది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కె గౌస్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ముంపు నిర్వాసితులకు 2017 కటీఫ్ తేదీగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని ప్రకటించి, 9 సంవత్సరాలు వరకు ఇవ్వకుండా కాయాపన చేస్తూ, వస్తున్నారన్నారు. 45.72 కాంటూర్ లో ఉన్న కుర్రాజులగూడెం, చాగరపల్లి తదితర గ్రామాలన్నిటిని 41.15లో కలిపి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని కోరుతున్నాం . లేనియెడల నిర్వాసితులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు , గడ్డల ముత్యాలరావు, కట్టం వీరాస్వామి,పోలవరం పార్టీ డివిజన్ కార్యదర్శి కట్టం ముత్యాలరావు, నార్లవరం మాజీ ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, తిరుమలపురం మాజీ సర్పంచ్ సోడె విజయ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నిరసనలు హాస్యాస్పదం: ఎమ్మెల్యే బండారు

- రోడ్లు వేయకుండా రోడ్ టాక్స్ పేరుతో సెస్ వసూలు చేసిన ఘనత వైయస్సార్ జగన్ ది
- వైసీపీ నాయకులు రిక్షాలు తొక్కుతూ డ్రామాలు చేయడం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసనల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిక్షాలు తొక్కుతూ ధర్నాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని బండారు సత్యానందరావు విమర్శించారు. మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రజలపై ఇంధన భారం అధికంగా మోపబడిందని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు జగన్ పాలనలో డీజిల్ ధరలు 22 నుంచి 27 శాతానికి, పెట్రోల్ ధరలు 31 నుంచి 35 శాతానికి పెరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. 2019తో పోలిస్తే ఒక్క లీటర్ పెట్రోల్ ధర రూ.41 వరకు పెరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా సెస్ పేరుతో అదనపు భారం మోపిందన్నారు. అప్పట్లో ఇంధన ధరల పెంపుపై తెలుగుదేశం పార్టీ నిరసనలు చేపట్టినప్పుడు, అప్పటి మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అన్నారు. "ధరలు పెరిగితే కేంద్రం వద్ద నిరసనలు చేయాలి కానీ రాష్ట్రంలో ఎందుకు చేస్తారు?" అంటూ అప్పట్లో వైసీపీ నేతలు మాట్లాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే వైసీపీ నాయకులు రిక్షాలు తొక్కుతూ నిరసనలు చేయడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచలేదని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో దేశంలోనే అత్యధికంగా ఇంధన ధరలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవని, రోడ్లు నిర్మించకుండా "రోడ్ డెవలప్‌మెంట్ సెస్" పేరుతో పన్నులు వసూలు చేశారని విమర్శించారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే లీటరుకు రూ.5 నుంచి రూ.10 వరకు అధిక ధరలు రాష్ట్ర ప్రజలు చెల్లించాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగానే ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా మధ్య ఉద్రిక్త తలు, యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగాయని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ప్రతి పక్షంగా ఉనికి చాటుకునేందుకు వైసీపీ నాయ కులు చేస్తున్న హడావుడిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు "డ్రామాలు" మానుకోవాలని, లేకపోతే ప్రజల్లో మరింత విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా



బుధవారం 20 మే 2026

# రీసర్వే పనులను నాణ్యతగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## - : కంబదూరు మండలం ఓబుగానిపల్లెలో రీసర్వే పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రీసర్వే పనులను అత్యంత నాణ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం కంబదూరు మండలం తిమ్మాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఓబుగానిపల్లె గ్రామంవద్ద జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నాల్గవ దశ రీసర్వేలో భాగంగా గ్రామ సర్వేనెంబర్ 258/1, 246 లలో చేపడుతున్న గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇందులో రైతులతో మాట్లాడుతూ రీసర్వే వల్ల ఏమైనా ఉపయోగం ఉందా, హద్దులను ఎలా నిర్ణయించారు, ఏ కార్యక్రమాలు చేపట్టారు, గ్రామంలో ఎంత సర్వే పూర్తి అయ్యింది, నాణ్యత బాగుందా, సర్వే విషయం రైతులకు ఫోన్ చేసి తెలియజేస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వల్ల ఎంతో ఉపయోగముందని, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సరిహద్దు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పక్కాగా, సక్రమంగా చేపట్టాలన్నారు. రైతులకు నోటీసులు అందించి రీసర్వే చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా రీసర్వే జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని, సజావుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. నాల్గవ దశ రీసర్వే జరుగుతున్న ఓబుగానిపల్లెలో 9,944.51 ఎకరాల భూమి ఉండగా, అందులో ప్రభుత్వ భూమి 1,358.96 ఎకరాలు, పట్టా భూమి 2,939.27 ఎకరాలు, అసైన్ ల్యాండ్ 5,377 ఎకరాలు, ఇతర భూమి ఉండగా, వేగంగా రీసర్వే చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, రీసర్వే డిటి గణేష్ బాబు, డిఐఓఎస్ నాగరాజు, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్లు లక్ష్మీ, సోమశేఖర్, నాగేంద్ర, విఆర్వో శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ముందుకెళ్లి సమస్యలు సాధించుకుందాం

## -శ్రీ సత్య సాయి జిల్లా కాపునాడు అధ్యక్షులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కాపులంతా ఐక్యంగా వెలిగి సమస్యలను పరిష్కరించుకుందామని శ్రీ సత్య సాయి జిల్లా కాపునాడు అధ్యక్షులు ఈటికింటి మహేష్ రాయల్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీపురం లో ఉన్న బాలాజీ కళ్యాణ మండపంలో జిల్లా కాపునాడు ఆత్మీయ సమావేశం జరిగింది. తొలుత గుర్నాథ్ సర్కిల్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాపునాడు అధ్యక్షులు మాట్లాడుతూ, ఎలాంటి విభేదాలకు అవకాశంలేకుండా అందరూఐకమత్యంతో ముందుకు వెళదామని సూచించారు. శ్రీకృష్ణదేవరాయల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు మహేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బలిజ విశ్వనాథ్తో పాటు లేపాక్షి, చిలమత్తూరు, పరిగి, మడకశిర, అమరాపురం, రొళ్ల, అగళి, రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి, పుట్టపర్తి మండలాలకు చెందిన కాపునాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజనలో లోపించిన పారదర్శకత -వైఎస్సార్సీపీ ఆగ్రహం

## -డోర్ నెంబర్ల వారీగా పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్

## -మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ పరిధిలో ప్రస్తుతం ఉన్న 38 వార్డులను 52 వార్డులుగా పునర్విభజన ప్రక్రియ రాజకీయం గా వేడెక్కుతోంది. సోమవారం విడుదల చేసిన వార్డు విభజన జాబితాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వైఎస్సార్సీపీ నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. విడుదల చేసిన జాబితాల్లో చేర్పులు, మార్పులు, సర్వే నంబర్ల ఆధారంగా జరిగిన విభజనలు, ప్రజలకు సమాచారం అందకపోవడం వంటి అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వార్డు పునర్విభజన ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. ఏ డోర్ నెంబర్ ఏ వార్డులోకి వస్తుందనే స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని పేర్కొన్నారు. సర్వే నెంబర్ల ఆధారంగా విభజనలు చేపట్టినా, సంబంధిత మ్యాప్లు పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సమావేశం అనంతరం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కలిసి, వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో మొత్తం 52 వార్డులకు సంబంధించిన పూర్తి మ్యాప్ను బహిర్గతం చేయాలని, సర్వే నంబర్ల ఆధారంగా విభజించిన వార్డులకు సంబంధించి డోర్ నెంబర్ల వారీగా పూర్తి వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధంగా తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజలకు స్పష్టత ఇవ్వకుండా వార్డు విభజనలు అమలు చేస్తే భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నాయకులు హెచ్చరించారు. ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని కమిషనర్ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జబీవుల్లా, నాయకులు బాలాజీ మనోహర్, ఆసీఫ్, దాదు, రామచంద్ర, మింటూ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ కథా రచనలకు పురస్కారాలు

## -రచయిత సడ్లపల్లె చిదంబ రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రతియేటా తరహాలోని ఈ ఏడాది తపన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ కథా రచనలకు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ప్రముఖ రచయిత సడ్లపల్లె చిదంబరరెడ్డి తెలిపారు. మంగళవారం తపన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సడ్లపల్లె కథా పురస్కారం కోసం కథల పుస్తకాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. దీంతో వివిధ ప్రాంతాలనుండి 30కి పైగా కథల పుస్తకాలు వచ్చాయని చెప్పారు. వాటిలో ఉత్తమ కథా సంపుటాలుగా ఈ సంవత్సరం తెలంగాణా రాష్ట్రం మెదక్ జిల్లాకు చెందిన పరకపల్లి యాదగిరి రాసిన "పొలిమేర దాటేవేళ" పుస్తకం, రాయలసీమ కర్నూలు జిల్లాకు చెందిన గాజుల ఉమా మహేశ్వర్ రాసిన "ఆహానికి ఆవల" అనే పుస్తకం ఉత్తమ కథల పుస్తకాలుగా ఎన్నిక అయ్యాయని తెలిపారు తెలిపారు. పుస్తకాలకు ఆచార్య అట్టెం దత్తయ్య (తెలంగాణా), యం. వి. రామిరెడ్డి (కోస్తా ఆంధ్ర ), పలమనేరు బాలాజీ (రాయలసీమ) అనే ముగ్గురు సాహిత్య విమర్శకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. కేవలం రచనలే కాదు అందరికీ అన్నం పెట్టే రైతును కూడా ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యం తో కర్నూలు జిల్లాకు చెందిన సుధాకరరెడ్డి గంగిరెడ్డి అనే వ్యవసాయదారుడికి "మట్టి మనిషి" అనే అవార్డును ప్రకటించారు. ఉత్సాహంగా పోటీలో పాల్గొన్న రచయితలకు, పురస్కారాలకు ఎన్నికైన రచయితలకు, న్యాయ నిర్ణేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నగదు పురస్కారం, సన్మాన కార్యక్రమం ఎప్పుడు, ఎక్కడ అన్న విషయాలు త్వరలోనే తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తపన సాహిత్య వేదిక సభ్యులు సభ్యులైన డాక్టర్ ఏటిగడ్డ అశ్వత్తనారాయణ, సిద్దగిరి శ్రీనివాస్, నాగిరెడ్డి రాజశేఖరరెడ్, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, యువ కవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీలపై జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అరాచకాలను ప్రజలకు వివరించండి - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి,కదిరి: రాష్ట్రంలో గత వైసిపి పాలనలో ఎస్సీలపై జరిగిన అరాచకాలను అక్రమాలను దళితవాడలోని ఎస్సీలతో పాటు మిగిలిన ప్రజలకు కూడా వివరించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సామాజిక వర్గ నాయకులకు పిలుపునిచ్చారు మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 19, 20 మరియు 21 తేదీలలో ఎస్సీ కాలనీలలో సమావేశాలను నిర్వహించి వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అరాచకాలను ప్రజలకు వివరించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వైసీపీ హయాంలో ఎస్సీలపై జరిగిన ప్రధాన దౌర్జన్యాలను వివరించారు. 19వ తేదీ మే 2022 న వీధి సుబ్రహ్మణ్యం, 21 వ తేదీ మే 2021 డాక్టర్ సుధాకర్,వైసీపీ ఎమ్మెల్సీ వద్ద మాజీ డ్రైవర్ గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం.. సదరు ఎమ్మెల్సీతో తలెత్తిన వివాదం కారణంగా హత్యకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.ఆయన మృతదేహాన్ని తీసుకొచ్చి వాళ్ల ఇంటి వద్దే పడేసి, మొదట్లో దీనిని ఒక ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశారని.. అయితే, తీవ్రంగా కొట్టడం వల్లే ఆయన మరణించాడని దర్యాప్తులో వెల్లడైందన్నారు . రాజకీయ అండతో అధికారాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో మరియు వారిలో జవాబుదారీతనం ఎంతలా లోపించిందో చెప్పడానికి ఈ ఘటనే స్పష్టమైన నిదర్శనమన్నారు. ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ అనస్థీటిస్ట్, కోవిడ్-19 సమయంలో పీపీఈ కిట్ల కొరత గురించి ఆందోళనలు లేవనెత్తిన తర్వాత సస్పెండ్ చేయడంతో బహిరంగంగా వేధింపులకు గురయ్యారని అన్నారు. వైసీపీ పాలనలో ప్రశ్నించే గొంతుకల అణిచివేతకు మరియు ఎస్సీ వృత్తినిపుణులను లక్ష్యంగా చేసుకుని వేధించడానికి ఆయన ఒక సజీవ సాక్ష్యంగా, ఒక ప్రతీకగా మిగిలిపోయారని కరాకండిగా తేల్చి చెప్పారు. ఈ ఘటనలన్నీ కలిపి చూస్తే.. ముఖ్యంగా ఎస్సీ లు వృత్తిపరమైన నిపుణులు, మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలపై వైసీపీ హయాంలో నిరంతర బెదిరింపులు, దౌర్జన్యాలు మరియు వ్యవస్థాగత అన్యాయాలకు ఇవి అద్దం పట్టాయన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీ వర్గాలపై జరిగిన దౌర్జన్యాలు, అణిచివేత మరియు అన్యాయాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్సీ కాలనీలు, దళిత యువజన సంఘాలు, ఆరోగ్య నిపుణులు మరియు స్థానిక వర్గాల్లో అవగాహన మరియు భావోద్వేగ అనుసంధానాన్ని పెంపొందించడం.స్మరణ కార్యక్రమాలు, సామూహిక సమావేశాలు మరియు సామాజిక భాగస్వామ్యం కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి ఇలాంటి సంఘటనలను తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గునివాండ్ల జయరాం టిడిపి ఎస్సీ సెల్ నాయకులు విశ్వనాథ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి - పారిశుద్ధ్య నిర్వహణలో సమన్వయంతో ముందుకెళ్లాలి

## -సమీక్షా సమావేశంలో కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ ఇంజనీర్లకు సూచించారు. మంగళవారం కమిషనర్ చాంబర్లో ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టణంలో కొనసాగుతున్న రూ.92.50 కోట్ల అభివృద్ధి పనులతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న పనులు, మున్సిపల్ సాధారణ నిధులు, సబ్ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీర్లు కార్యాలయాలకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారులు, డ్రైనేజీలు, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అదే విధంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోకుండా వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువల శుభ్రత, చెత్త తొలగింపు పనులను నిరంతరం పర్యవేక్షించి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇన్చార్జ్ ఎంఈ వాణి, డీఈ మదన్మోహన్, లోకేశ్వర్రెడ్డి, ఏఈలు జనార్ధన్, రాజేంద్ర, శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఆర్థిక స్వావలంబన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## - : కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో చేనేత కార్మికులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి.. కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

చేనేత కార్మికులు ఆర్థిక స్వావలంబన సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన సందర్భంగా మంగళవారం కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని భంభం బాబా స్వామి మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులు, చేనేత కార్మికులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చేనేత కార్మికుల ఆర్థిక స్థితిగతులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ముడిసరుకు ఎక్కడి నుంచి వస్తుంది, చీరలను ఎవరికి మార్కెట్ చేస్తారు, చీర మార్కెట్ ఎంత, ఒక చీర తయారు చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది, ఒక వార్పుకి ఎన్ని చీరలు వస్తాయి, ముద్ర రుణం తీసుకున్నారా, ఉచిత విద్యుత్ వల్ల ఉపయోగాలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తే తాము ఆదాయం పెంచుకోగలమని చేనేత కార్మికులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసేందుకు, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎన్రోల్మెంట్ సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి వరప్రసాద్, చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి బసవరాజు, తహసిల్దార్ బాలకిషన్, ఎంఈఓ ఉమాపతి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ భారతి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తిమ్మప్ప, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కంబదూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డుల గది, ఇతర గదులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, డిప్యూటీ తహసిల్దార్, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు -వై.ఎస్.షర్మిలా రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం విజయవాడ ఎకన్వెన్షన్ హాలు నందు నిర్వహించిన కార్యక్రమంలో, వై.ఎస్.షర్మిలా రెడ్డి, పీసీసీ అధ్యక్షురాలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ జిల్లాల నుండిభారీగా చేరికలు జరిగాయి. వై.ఎస్.ఆర్.కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి,కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆధ్వర్యంలో కడప అసెంబ్లీ పరిధికి చెందిన పలువురు వివిధ రాజకీయ, సామాజిక సంస్థల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా జనతాదళ్ సెక్యులర్ జిల్లా అధ్యక్షుడు పి. నాగమునయ్య, లోక్ జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు, నేషనల్ బీసీ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంచపు వీరయ్య, లోక్ జనశక్తి పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె. అమీర్ బాషా; లోక్ జనశక్తి పార్టీ యువజన నాయకులు కె. ఇస్మాయిల్; కడప నియోజకవర్గం- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వన్నూరప్ప ; మైదుకూరు నియోజకవర్గం నుండి వంశీకృష్ణారెడ్డి ; లోక్ జనశక్తి పార్టీ నాయకులు కె. వెంకటేశ్వర్లు, జి. సోహైల్, జి. గౌస్, డి. ఇర్ఫాన్, ఎస్. ముబారక్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలోచేరారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. వై.ఎస్.షర్మిలా రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి, , మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కమల్ భాష, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, రామిరెడ్డి, జవహర్ బాలమంచు జిల్లా అధ్యక్షులు పుల్లారు భాష పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల భద్రత ఎక్కడ.... సిపిఐ మండిపాటు

## ఉపాధి పనుల్లో కనిపించని అధికారుల పర్యవేక్షణ సిపిఐ -ఉపాధి హామీ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిపిఐ బృందం



ప్రజాభూమి పోరుమామిళ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు భద్రత కరువైందని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, వారి బృందం ఉపాధి కూలీలు చేస్తున్న పనులను పరిశీలన చేయడం జరిగింది.;ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఐ మండల బృందం పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలో చేస్తున్న ఉపాధి హామీ పథకం,పేరు మార్చి, నిధుల కోతలతో పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వంఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలను కల్పించాలి కోరారు ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా, పేరు మార్చి, నిధులు తగ్గించి నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని, కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . మండుతున్న ఎండల్లో గంటల తరబడి పనిచేస్తున్న మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలకు తాగునీరు, నీడ సదుపాయం, మజ్జిగ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, విశ్రాంతి కేంద్రాలు వంటి వసతులు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో వైద్య సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. 2005లో గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు పార్టీల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం దేశంలో మొదటిసారిగా "పని చేసే హక్కు"ను చట్టబద్ధ హక్కుగా గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, కూలి చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. నెట్‌వర్క్ సమస్యలు,బయోమెట్రిక్ లోపాల కారణంగా పని చేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పని చేసిన తరువాత 15 రోజుల్లోగా కూలి చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధన ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో వారాలు, నెలల తరబడి డబ్బులు జమ కావడం లేదని చెప్పారు. ఉపాధి హామీ పథకం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభం, ఉపాధి కొరత, అకాల వర్షాలు, కరవు పరిస్థితుల మధ్య ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత 100 రోజుల ఉపాధిని కనీసం 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు సవరించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభలకు అధికారం ఇవ్వాలని, అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనులను కేవలం గుంతలు తవ్వే కార్యక్రమాలకే పరిమితం చేయకుండా చెరువుల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, పశుగ్రాస అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ పనులకు అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో గ్రామీణాభివృద్ధికి తోడ్పాటుతో పాటు శాశ్వత ఆస్తుల సృష్టి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఇది గ్రామీణ పేదల జీవించే హక్కును కాపాడే చట్టం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, ఏరియా కార్యవర్గ సభ్యులు పేరయ్య, షాహిదా, మండల నాయకులు శ్రీనివాసులు, చంద్ర, విష్ణు, నరసింహులు,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తూగుట్ల మధు అర్థ జ్ఞానం తో మాట్లాడటం హాస్యాస్పదం -వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామ్యులుగా ఉంటూ అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం లో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి సెస్సుల పేరుతో జేబులు నింపుకోవడం చంద్ర బాబు కే సిగ్గుచేటు.ఏ మాత్రం అవగాహన లేకుండా తూగుట్ల మధు మతి భ్రమించి , అర్థం పర్థం లేకుండా మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మున్సి పల్ విభాగ అధ్యక్షుడు కొంగనపల్లి రవి, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి కనక, పట్టణ కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం వారు జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలు చెప్పి అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లోకేష్ ఈ రోజు ఎందుకు పక్క రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోల్ డీజిల్ అమ్మకాలు జరుగుతున్నాయో ప్రజలకు సమాధా నం చెప్పాలన్నారు.ఎక్కడ లేనివిధంగా పెట్రోల్ డీజిల్ పై అధిక వ్యాట్, రోడ్ డెవలప్మెంట్ సెస్ అంటూ సామాన్యుల పై విపరీతమైన భారం మోపడం జరుగుతున్నది అన్నారు.సామాన్యులకు సంక్షేమం ,అభివృద్ధి లేదు ,రైతాంగానికి పెట్టుబడి సాయం , మద్దతు ధరలు లేక మన రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది అన్నారు.కేవలం రెండేళ్లల్లో హరితాంధ్ర ప్రదేశ్ ను అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం నిర్వాకం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత అసంతృప్తి పెరిగింది, ఈ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలే మట్టి కరిపించి కూటమి నాయకులను తరిమి కొట్టే రోజు త్వరలోనే వస్తుందని వారన్నారు. రెండేళ్లు గడుస్తు న్నా ప్రతి విషయానికి జగన్ కు ముడిపెట్టడం టీడీపీ నేతలకు అలవాటుగా మారిందని వారన్నారు. తూగుట్ల మధు మాట్లాడేటప్పుడు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.

# పార్వతీపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ప్రీస్కూల్ సంసిద్ధత ఉత్సవం



ప్రజాభూమి, సిద్ధవటం: వైఎస్ఆర్ కడప జిల్లా సిద్ధవటం మండలం భాకరాపేట సెక్టార్ పరిధిలోని పార్వతీపురం అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రీస్కూల్ సంసిద్ధత ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ విద్యా సంవత్సరంలో లబ్ధిదారులైన త్రీ ప్లస్, ఫోర్ ప్లస్ వయస్సు గల పిల్లలకు బోధించిన పూర్తి సిలబస్‌పై తల్లుల సమక్షంలోనే ప్రత్యేక మూల్యాంకన పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సీడీపీఓ ఎన్. శోభారాణి గారు మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పునాది పడుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే చిన్నారులలో శారీరక, మేధో, భాషా, గణిత మరియు సామాజిక అభివృద్ధిని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ఈ సంసిద్ధత పరీక్షలు నిర్వహించినట్లు ఆమె వివరించారు. అనంతరం పరీక్షల్లో పిల్లలు కనబరిచిన ప్రతిభ ఆధారంగా రూపొందించిన ప్రగతి నివేదికలను వారి తల్లులకు అందజేశారు. ప్రతి బిడ్డ సాధించిన ప్రగతి స్థాయిని తల్లులకు వివరిస్తూ, నిత్య జీవితంలో ఇంట్లో లభించే సాధారణ వస్తువుల సహాయంతోనే పిల్లల మేధస్సుకు పదును పెట్టేలా ఎలాంటి కృత్యాలు చేయాలో సీడీపీఓ గారు తల్లులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ స్వరూపారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వరలక్ష్మి దేవి, సుగుణ, శ్రీవిద్య, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

# మురికి కాలువలు, వాలు గుంతలు శుభ్రపరచాలి

## - ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణ పరిధిలో మురికి కాలువలు, తాగునీటి వాలు గుంతలు పరిశుభ్రత లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి రహమతుల్లా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డులో ఆయన మాట్లాడుతూ, కాలువలు మట్టిగడ్డలను తలపించేలా నిండిపోయాయని, తాగునీటి వాలు గుంతల్లో చెత్తాచెదారం పేరుకుపోయి లీకేజీల కారణంగా నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టలేదన్నారు. గత 25 నుంచి 30 రోజులుగా పరిశుభ్రత కోసం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ లకు సమాచారం ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని మురికి కాలువలు, తాగునీటి వాలు గుంతలను వెంటనే శుభ్రపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు, మహిళలు, ఆమ్ఆద్మీ పార్టీ మండల సభ్యులు ఎస్ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాసింజర్లను పట్టించుకోకుండా తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల- ధర్మవరం మధ్య తిరుగుతున్న కొన్ని పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులు ప్యాసింజర్లు చెయ్యి ఎత్తినప్పటికీ ఆపకుండా వెళ్ళిపోతున్నారని ముఖ్యంగా మహిళా ప్రయాణికులు వాపోతున్నా రు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించినప్పటి నుంచి ప్రభుత్వ ఆశయానికి గండికొడుతూ కొంతమంది సిబ్బంది బస్సులు ఆపకుండా వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవా రం సాయంత్రం ధర్మవరం చెందిన 4252 సర్వీస్ నెంబర్ బస్సు పలు స్టాప్పింగ్ లలో ఆపకుండా వెళ్లిపోయి ఇబ్బందులకు గురి చేసిందని పలువురు ప్రయాణికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి ఈ పరిస్థితి కొనసాగుతుందని పలువురు మహిళా ప్రయాణికు లు, ఇతర ప్రయాణికులు వాపోతున్నారు. వాస్తవా నికి ప్రభుత్వం ప్రయాణికులకు ఉచిత సేవలు అందించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్ప టికీ సదరు ఆర్టీసీ బస్సులలో కొంతమంది సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రయాణికులు ఉన్నప్పటికీ బస్సులను పలు స్టాపిశీగులలో నిలుపకుండాకుండా వెళుతున్నారు. ఈమేరకు కొంతమంది పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. అయితే పులివెందులలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉన్న సమయంలోకూడా ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ప్రయాణికులు ఆ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రాథమికఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ డెమో ఆర్ ప్రసన్నలత

ప్రజాభూమి,పులివెందుల

కోవరగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు చెందిన బలపనూరు , పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంగళవారం డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్నలత సందర్శించారు. ఈ సందర్భంగా పీసీ పిన్ డీటీ టీనేజ్ ప్రెగ్నెన్సీ, గర్భస్రావాలు, బాల్య వివాహాలు, తగ్గుతున్న లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ చిన్న వయసులో గర్భధారణ అమ్మాయిల ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిపారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, విద్య భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని తెలిపారు.అనవసర గర్భస్రావాలు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయ ని హెచ్చరించారు.ఆడబిడ్డల పట్ల సమాన దృష్టి కలిగి ఉండాలని, లింగ నిష్పత్తి కాపాడాలని సూచించారు. ప్రతి కుటుంబం పిల్లల విద్య, ఆరో గ్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డాక్టర్ స్నేహ ప్రతుషా, డిప్యూటీ హెజ్ ఈ ఓ హెప్సిబా సూపర్ విజిర్ ఖలీల్ నగరిగుట్ట సిబ్బంది, బలపనూర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# పెట్రోల్ డీజిల్ పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

## - ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి కూటమి ప్రభుత్వం సామాన్యుని నడ్డి విరుస్తుందని, కాలము ఎప్పుడు ఒకే మాదిరి ఉండదు మనకు మంచి రోజులు వస్తాయి, సహనంగా పనిచేయండి, ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళ వారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ పెంచడం తో సామాన్యులతో పాటు రైతులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. నిత్యవసర సరుకులు వంటనూనెలు అమాంతంగా కూటమి ప్రభుత్వంలో పెరిగాయన్నారు. ప్రతి కార్యకర్త సహనంగా పని చేయాలని మనకు మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నా రు. అంతకు ముందుగా పులివెందుల నియోజక వర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించా రు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

# ముమ్మడిగుంటపల్లె ఎస్సీ కాలనీలో మురుగునీటి సమస్య

## రోగాల బారిన పడుతున్నామని స్థానికుల ఆవేదన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ముమ్మడిగుంటపల్లె ఎస్సీ కాలనీలో మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాగునీటి బోరు వద్దే మురుగునీరు స్తంభించిపోవడం, ఆ కలుషిత నీరు తాగునీటి పైపుల్లోకి వెళ్లే ప్రమాదం ఉండటంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మురుగునీటి వల్ల గ్రామంలో తీవ్ర దుర్వాసన వస్తోందని, రాత్రి వేళల్లో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయి నిద్ర కరువైందని సోమవారం స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీరు, దోమల వల్ల విష జ్వరాలు, ఒంటి నొప్పులు, విరోచనాలు వంటి రోగాలు సోకే ప్రమాదం ఉందని, అధికారులు వెంటనే స్పందించి మురుగునీటిని తొలగించాలని డిమాండ్ చేశారు.అధికారుల వివరణ:ఈ సమస్యపై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా.. ముమ్మడిగుంటపల్లె ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, మురుగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# కోదండరాముని సన్నిధిలో జోషిత్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మాధవరం-1 గ్రామ పంచాయతీ రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీలేఖ, జనసేన పార్టీ యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్ దంపతుల కుమారుడు జోషిత్ మొదటి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జోషిత్ పుట్టినరోజును పురస్కరించుకుని దంపతులు కుటుంబ సమేతంగా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కోదండరామస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టులను దర్శించుకుని, ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. అర్చకులు చిరంజీవి జోషిత్‌కు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొని బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ రస్తా ఆక్రమణల తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలో పంట పొలాలకు వెళ్లే ప్రభుత్వ రహదారిపై ఉన్న ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించారు. సర్వే నెంబర్ 16 లోని ప్రభుత్వ రాస్తాను నిమ్మకాయల ఓబుల్ రెడ్డి, నిమ్మకాయల భాస్కర్ రెడ్డి అనే ఇరువురు రైతులు కబ్జా చేసి, ఇతరులు వెళ్లకుండా అడ్డంగా గేటు నిర్మించారని బాధిత రైతు జి. సిద్దయ్య మండల తహశీల్దార్ ఆకుల తిరుమల బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ ఆదేశాల మేరకు, విఆర్ఓ కేశవులు పొలాల రహదారికి అడ్డంగా ఉన్న గేటును, ఇతర ఆక్రమణలను జెసిబి యంత్రం సహాయంతో పూర్తిగా తొలగించారు. ఈ మార్గం ద్వారా రైతులు తమ పొలాల్లోకి వెళ్లేందుకు హద్దులు కూడా ఉన్నాయని, ఆక్రమణలు తొలగించినందుకు తహశీల్దార్‌కు రైతు సిద్దయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పుల బాధతో యువకుడు అదృశ్యం.. కేసు నమోదు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని బంగారుపేట గ్రామానికి చెందిన వింజమూరు మస్తాన్ (30) అనే యువకుడు ఈనెల 4వ తేదీ ఉదయం నుంచి కనిపించకుండా పోయాడు. ఆ రోజు ఉదయం ఇంట్లో టిఫిన్ చేసి బైక్‌పై వెళ్లిన మస్తాన్.. తిరిగి ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోయింది. కొంతమంది దగ్గర దాదాపు రూ.10 లక్షలకు పైగా అప్పులు చేసి అతను కనిపించకుండా పోయినట్లు సమాచారం. తండ్రి కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల ఎస్సై హారిక సోమవారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య

ప్రజాభూమి, పులివెందుల

అహోబిలాపురం ఉల్లి మెల్ల రోడ్డు పరిసర ప్రాంతాల లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఫీవర్ (జ్వర) సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, వర్షాకాలం, వాతావరణ మార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రజలు తమ ఇళ్ల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వారికి తగిన వైద్య సలహాలు అందించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇళ్లలోని డ్రమ్ములు, కూలర్లు, పూల కుండీలు, మరియు ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. దోమల లార్వా గుర్తించి వాటిని నిర్మూలించేందుకు అబేట్ ద్రావణా న్ని పిచికారీ చేశారు. వారానికి ఒకరోజు 'డ్రై డే' గా పాటించాలని, నిల్వ నీటి పాత్రలను శుభ్రం చేసుకో వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చంద్రకళ, అమ్మని, ఆశా కార్యకర్త ప్రమీల పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
బుధవారం 20 మే 2026

# బడి పిలుస్తుంది ర్యాలీ లో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు

**ముఖ్య అతిథులుగా డీఈవో కె.వి.ఎన్ కుమార్,టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకుడు క్రిస్టియన్ కేవీసీ ప్రెసిడెంట్ వేము దినకర్ బాబు**






ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో బుధవారం నాడు ఎంఈఓలు అజయ్ కుమార్,నసీం ఆలీ ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈవో కె.వి.ఎన్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకుడు క్రిస్టియన్ కేవిసి నాయకుడు వేము దినకర్ బాబు లు పాల్గొన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఉండేలా నవ యుగానికి శ్రీకారం చుట్టారు "బడి పిలుస్తోంది" ర్యాలీ ముఖ్య అతిథి డిఇఓ కె.వి.ఎన్. కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చేరి అత్యధిక మార్పులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తిరుపతి జిల్లా డీఈవో కె.వి.ఎన్. కుమార్ చేతుల మీదుగా అవార్డులు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికను పెంచే లక్ష్యంతో, విద్యాశాఖ నూతన యుగానికి శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా బడి పిలుస్తోంది 22వ రోజు వాకాడు మండలంలో ఇంటింటికీ ప్రచార రథంకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక నాయాజజుఖీ హైస్కూల్ నుంచి అశోక్ పిల్లర్ సెంటర్ వరకు మండలంలోని ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు,బడి పిల్లలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడి బాట - బంగారు బాట అంటూ విద్యార్థులు ప్లకార్డులతో ఉత్సాహంగా పాల్గొని . విద్యార్థులు కోలాటలు నృత్యాలతో ర్యాలీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా వీజూ అజయ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని 36 మండలాలకు 36 రోజులు బడి పిల్లల నమోదు పెంచడం,బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రసాద్,రామలింగా రెడ్డి, ఉపాధ్యాయులు,సిఆర్పిలు,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మగుంట, ఫౌండేషన్ వారిచే100 మంది, పిల్లలకు జెర్సీలు అందజేత






ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

జీవగ్రామం ఫుట్బాల్ అసోసియేషన్ వారి 17వ సమ్మర్, ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంప్, కొరకు అమ్మ గుంట ఫౌండేషన్ వారు అందజేసిన జెర్సీల ను పిల్లలకు అందజేసిన, సీనియర్ కోచ్ దీన దయాకర్, శేఖర్ పరమానందం, శ్రీపతి, వినోద్ బాబు , దీపక్ బాబు,షీలా, స్వామిదాస్, నిఖిల్ సన్నీ, నవీన్, వందమంది పిల్లలకు జెర్సీలను అందజేయడం చాలా సంతోషంగా ఉందని అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు, అమ్మగుంట నాగరాజు, తెలియజేశారు.

# తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ , తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సోదరి అయిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిలకు గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్ మరియు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.ఆలయ సాంప్రదాయం ప్రకారం మంత్రి అనగాని సత్యప్రసాద్, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డిలకు దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్ గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం వారు అమ్మవారి మూలవిరాట్టును దర్శించుకుని, ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సస్యశ్యామలం కావాలని అమ్మవారిని ప్రార్థించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు మంత్రికి, తుడా ఛైర్మన్‌కు వేద ఆశీర్వచనం పలికారు. ఛైర్మన్ మహేష్ యాదవ్ వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, అమ్మవారి పవిత్ర ప్రతిమను బహూకరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహా యాదవ్ తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, శ్రీధర్ వర్మ, పులిగోరు మురళి కృష్ణ,జిల్లా నాయకులు, దేవస్థానం బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 'మత్స్యకార సేవ' కార్యక్రమం: వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్.**

**పాల్గొన్న తుడా ఛైర్మన్, ఎస్పీ, జేసీ, పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ ఛైర్మన్లు.**





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మత్స్యకార సేవ' విడియో కాన్ఫరెన్స్ మీటింగ్‌లో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని, మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివరించారు.ఈ ఉన్నత స్థాయి సమావేశంలో తిరుపతి జిల్లాకు చెందిన పలువురు శాసన సభ్యులు,ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ ఛైర్మన్ లు,మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో సుజుకి ఎండి సురేష్ నాయుడు కుటుంబం..

**- శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరుడి దర్శనం.. ప్రత్యేక రాహు-కేతు పూజలు**
**- సుజుకి షోరూం డీలర్ రవి ఆధ్వర్యంలో ఘన స్వాగతం.. వేదాశీర్వచనం**



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్:

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామి వారిని ప్రముఖ వాహన రంగ సంస్థ సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక సుజుకి షోరూం డీలర్ రవి దగ్గరుండి ఘన స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం సురేష్ నాయుడు కుటుంబ సభ్యులకు డీలర్ రవి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో రాహు-కేతు పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి, స్వామి, అమ్మవార్ల చిత్రపటం తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజుకి డీలర్ రవి, శివ, సుధీర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తి..ఉద్యమాలకు నాంది



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలకాలని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. తదనంతరం మణి మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయమన్నారు. దక్షిణాదిన తొలితరం కమ్యూనిస్టు వీరుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా ఆయన చేసిన పోరాటాలు అనిర్వచనీయమనీ, అనుసరణీయమని కొనియాడారు. సుందరయ్య పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని నేటితరం కమ్యూనిస్టులు స్వార్థ రాజకీయాలపై ఉద్యమ జెండా ఎగరేసేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారత దేశ లౌకిక, సార్వ భౌమాధికారాన్ని దెబ్బ తీసే కుట్రలు చేస్తున్న మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేసేందుకు వామపక్ష శ్రేణులు సన్నద్ధం కావాలని సూచించారు. పెనగడం గురవయ్య, కత్తి రమణయ్య, రెడ్డిపల్లి సురేష్, లతారెడ్డి, రాధమ్మ, వెంకటేష్, సంక్రాంతి వెంకటయ్య, అన్వర్ బాషా, బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొండవాడ ఎస్టి మహిళ భాగ్యవతి నాయకులకు వేడుకోలు

**సేట్ కు నన్ను ఏజెంట్ అమ్మేశాడు. కువైట్లో నరకయాతన అనుభవిస్తున్నా రక్షించండి**




ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి: బతుకు తెరువు కోసం పీలేరుకు చెందిన ఏజెంట్ చిన్నబ్బను సంప్రదించగా ఆయన నన్ను కువైట్ లోని ఓ సేటుకు 6 నెలల క్రితం అమ్మి వేశాడని, నన్ను పంపిన పనికి సంబంధం లేకుండా కువైట్ సేట్లు తనని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని ఈ చిత్రహింసలు భరించలేక తాను ఇండియాకు తిరిగి రావాలనుకున్నట్లు భాగ్యమతి తన బాధలను వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఐటి శాఖ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వీడియో కాల్ ద్వారా విన్నవించుకోవడం జరిగింది. ఏజెంట్ చిన్నబ్బను సంప్రదించగా ఓ ఇంటిలో పనిమనిషిగా పంపిస్తున్నానని నాకు తెలిపి పంపించడం జరిగిందని, అయితే అలా కాకుండా నన్ను మరొక సేట్ కు అమ్మి డబ్బులు సొమ్ము చేసుకున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి పనులు కాకుండా మరొక, మరొక పనులతో కువైట్ సేట్లు వేధిస్తున్నారని ఎలాగైనా నన్ను ఇండియాకు రప్పించాలంటూ భాగ్యవతి దీనస్థితిలో ఓ వీడియో కాల్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ మానసిక, శారీరక ఇబ్బందులు తట్టుకోలేక నేను ఇండియాకు తిరిగి వెళతానని సేటుకు తెలుపగా తాను ఏజెంట్ కు ఇచ్చిన డబ్బులు ఇచ్చి వెళ్ళమని వేధిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఇదే విషయాన్ని తొండవాడలో ఉంటున్న తన తల్లి తులసమ్మకు తెలియపరచగా తులసమ్మ ఈనెల 16వ తేదీన చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తన కుమార్తెను ఎలాగైనా రక్షించాలంటూ ఫిర్యాదు చేసింది. పీలేరుకు చెందిన చిన్నబ్బ మాయమాటలను నమ్మి నా కుమార్తె కువైట్ కు వెళ్లడం జరిగిందని కానీ చిన్నబ్బ నా కుమార్తెను మరొక సేటుకు అమ్మినట్లు తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నానని తెలిపింది. నమ్మించి మోసం చేసి నా కుమార్తెను కువైట్ సేట్ కు అమ్మి సొమ్ము చేసుకున్న చిన్నబ్బ కు ఫోన్ చేయగా, స్విచ్ ఆఫ్ అని వస్తున్నట్లు ఆమె తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నది. ప్రజా ప్రతినిధులు, నాయకులు, పోలీసులు, బాధితురాలు భాగ్యవతిని ఎలాగైనా రక్షించి ఇండియాకు తీసుకొని రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# వైకాపా పాలనలో దళితులపై అఘాయిత్యాలు పెరిగాయి

## - చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

2019 నుంచి 2024 వరకు వైకాపా పాలనలో దళితులపై జరిగిన అఘాయిత్యాలు, దాడులు, హత్యలు, వేధింపులపై చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దళితుల విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుసరించిన వైఖరిని ఖండిస్తూ చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు, ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎస్సీ సామాజిక వర్గాలపై అమానవీయ ఘటనలు, హత్యలు, దౌర్జన్యాలు యథేచ్ఛగా సాగాయని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్సీ అనంతబాబుకు సంబంధించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో దళిత యువకుడిని దారుణంగా హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, ప్రభుత్వం నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అలాగే కరోనా సమయంలో రక్షణ పరికరాల కొరతపై ప్రశ్నించిన దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను సస్పెండ్ చేసి, అనంతరం విశాఖపట్నంలో అర్ధనగ్నంగా రోడ్డుపై నడిపిస్తూ అవమానించారని, ఆ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన దళిత యువకుడికి పోలీస్ స్టేషన్‌లోనే శిరోముండనం చేసి దాడి చేయడం అమానవీయమని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దళిత యువకుడు తోట కిరణ్ కుమార్ హత్యకు గురయ్యాడని, కోడికత్తి కేసులో జనిపల్లి శ్రీనివాసరావును సరైన విచారణ లేకుండా ఏళ్ల తరబడి జైలులో ఉంచి మానసిక క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వైసీపీ పాలనలో దళితులపై వేల సంఖ్యలో దాడులు జరిగాయని, ఎస్సీ మహిళలపై అత్యాచారాలు పెరిగాయని, ప్రజాస్వామ్యాన్ని తలదించుకునే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. అలాగే దళితుల సంక్షేమానికి కేటాయించిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా అనేక సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఇకనైనా వైకాపా నాయకులు తీరు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని టీడీపీ నేతలు హెచ్చరించారు.

# డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ పై దండయాత్ర 2.0



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రేతలు, వినియోగదారుల కదలికలపై నిఘా ఉంచామని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. 'డ్రగ్స్ పై దండయాత్ర 2.0' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేణిగుంటలో గంజాయి అలవాటు ఉన్న అనుమానితులకు ప్రత్యేక కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నవారు, గంజాయి విక్రయించే పెడ్లర్స్, అలాగే వినియోగదారుల కన్జ్యూమర్స్ వివరాలను సేకరించి, వారిని పిలిపించి ఎన్టీఆర్ కూడలి వద్ద'బయో-చెక్' కిట్ల ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు.అనుమానితుల నుంచి సేకరించిన నమూనాలను ఈ కిట్ ద్వారా పరీక్షించి గంజాయి వాడుతున్నారా లేదా అనేది నిర్ధారిస్తారు.ఈ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి నెట్‌వర్క్‌కు సంబంధించిన ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్ లింకులను ఐడెంటిఫై చేసి అదుపులోకి తీసుకుంటామన్నారు.గంజాయికి బానిసలైన వారిని ఆ అలవాటు నుంచి దూరం చేసేందుకు వారి తల్లిదండ్రుల అంగీకారంతో కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు.పాపానాయుడుపేటలోని 'రాస్' సంస్థ పునరావాస కేంద్రం, అలాగే స్విమ్స్,రుయా ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి విముక్తి కలిగించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. సమాజంలో గంజాయి మహమ్మారిని నిర్మూలించేందుకు ఈ తనిఖీలు మరియు పరీక్షలు నిరంతరం కొనసాగుతాయని, గంజాయి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట సీఐ జయచంద్ర, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రగిరి శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గురువారెడ్డి..!

**మంచి పుస్తకానికన్నా మించిన మిత్రుడు లేడు..**




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరిలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవివిజ్ఞాన శిబిరాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రవేశపెట్టినటువంటి ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో అనే విషయాన్ని ఆయన పరిశీలించారు. గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలలో జరుగుతున్నటువంటి శిక్షణను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాల ద్వారా విద్యార్థులు మేధాశక్తిని పెంచుకొని పుస్తక పఠనం వైపు ఎక్కువ సమయం కేటాయించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్,తెలుగు గ్రామర్, తెలుగు పద్యాలు గేయాలు యోగ పరిశుభ్రత కంప్యూటర్ నాలెడ్జ్ జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తూ క్రాఫ్ట్ వర్క్ నేర్పించటం జరుగుతన్నట్లు లైబ్రేరియన్ రెడ్డమ్మ ఛైర్మన్ దృష్టికి తీసుకొని వచ్చారు. విద్యార్థుల హాజరు పట్టిని, అదేవిధంగా గ్రంథాలయ రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులను ఎక్కువమంది ఈ శిబిరాలను ఉపయోగించుకునే విధంగా చైతన్యం చేయాలని స్థానిక గ్రంథాలయ అధికారి రెడ్డమ్మకు సూచించారు అదేవిధంగా విద్యార్థులు ఆడుతున్నటువంటి ఆటలు క్యారం బోర్డ్ లాంటి వాటిని ప్రత్యేకంగా ఛైర్మన్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో రాయల్ విక్టరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు యం.సుమలత,విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

# మాధవమల గ్రామంలో దళితుల స్మశాన భూమి ఆక్రమణ

**ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్న రైతు**



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి రూరల్..

శ్రీకాళహస్తి రూరల్ మండలం మాధవమాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 51లో ప్రభుత్వం దళితుల స్మశానం కోసం కేటాయించిన భూమిని ముచ్చివోలుకు చెందిన ఓ రైతు ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 51 లో మొత్తం 11.66 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో 1.50 ఎకరాలను 'మాధవమాల హరిజనవాడ శ్మశానం' పేరుతో కేటాయించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, స్మశానం కోసం కేటాయించిన 1.50 ఎకరాల స్థలంలో కొంత భాగాన్ని ముచ్చివోలు గ్రామానికి చెందిన రైతు ఆక్రమించి జెసిబి తో చదన చేశాడు.దీనిని గమనించిన దళితులు అతడిని ప్రశ్నించగా, వారిపై ఎదురుదాడికి దిగుతూ మీ మీదే కేసులు పెడతాను అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే గతంలో నాయకుల ఆదేశాల మేరకు పలుమార్లు రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి స్థలాన్ని కేటాయించి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ముచ్చివోలు గ్రామానికి చెందిన రైతు వచ్చి దౌర్జన్యం చేయడంపై దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాస్థాయి అధికారులు స్మశాన స్థలాన్ని కబ్జా గురి కాకుండా చేయాలని కోరుతున్నారు.

# దళితులకు అన్యాయం చేసింది వైసిపి ప్రభుత్వం -ఎమ్మెల్యే సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి గూడూరు

దళితులను మోసం చేసింది, దళితుల ద్రోహి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తన హయాంలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడు అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోలేదు. నేరస్తుడిగా అభియోగాలు మోపుతున్న నిందితుడ్ని వెంటేసుకుని తిరుగుతున్నారు. తాడిపత్రిలో దళిత సిఐని కులం పేరుతో దూషించి అద్దె ఇంట్లో బలవన్మరణానికి పాల్పడేలా చేశారు. కోడికత్తి డ్రామాతో దళిత బిడ్డ జనుపల్లి శ్రీనివాస్ ని ఐదేళ్లుగా జైలులో మగ్గబెట్టి తల్లిదండ్రులను కష్టాలు పాలేశారు. ప్రశాంతంగా ఉండే కోనసీమ జిల్లాలో కులచిచ్చు పెట్టేందుకు భారీ కుట్రకు పాల్పడ్డాడు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టి, దాన్ని వివాదంగా మలిచి, కులాల మధ్య కుంపటి రాజేసేందుకు విఫలయత్నం చేశాడు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు గౌరవ ప్రధమైన వృత్తిలో ఉన్న దళిత డాక్టర్ సుధాకర్ ను నడి రోడ్డు మీద బట్టలు లేకుండా నిల్చోబెట్టి పోలీసులతో లాఠీలతో కొట్టించి సైకో ముద్ర వేసి మానసిక వైద్యశాలలో వేశారు. చివరకు ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు జిల్లాలో వైసీపీ కార్యకర్త ఓం ప్రతాప్ మదనపల్లెలో ఓ మద్యం దుకాణం వద్ద నాణ్యత లేని మద్యాన్ని అధిక ధరలతో విక్రయిస్తున్నారు అని దూషించిన వీడియో వైరల్ అయిన మరుసటి రోజు అనుమానస్పదంగా మరణించాడు. వరప్రసాద్ అనే వ్యక్తి అక్రమ ఇసుక దందాను ప్రశ్నించినందుకు శిరోముండనం చేసి అవమానించారు. డా. అచ్చెన్న కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ – కులం పేరుతో వేధించి హత మార్చారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని ఏన్.సీ.ఆర్.బీ రిపోర్టు స్పష్టం చేసింది. నెల్లూరు జిల్లా ఉదయగిరికి చెందిన దళిత యువతి అనూష అత్యాచారం చేసి హత్య చేశారు. పులివెందులలో దళిత మహిళ నాగమ్మ పై అత్యాచారం, హత్య జరిగితే కనీసం పరామర్శకు కూడా వెళ్లలేదు. పరామర్శించడానికి వెళ్లిన టీడీపీ దళిత నాయకులపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన జాతీయ స్థాయి జూనియర్ క్రీడాకారిణి అయిన స్నేహలత అనే దళిత యువతిపై అత్యాచారం, హత్య చేసిన వైకాపా గూండాలు.దళితులంటే ప్రేమే లేదు. ఎన్నికల సమయంలో మాత్రమే మి నాయకునికి దళితుల యోగ క్షేమాలు గుర్తుకు వస్తాయి. ఓట్లు కోసం దళితులు కావాలి, పక్కన కూర్చోడానికి మాత్రం దళితులు వద్దు. దళితుల ఓట్లతో రాజకీయ పీఠమెక్కాలి. వాళ్ల ధన, మాన, ప్రాణాలకు మాత్రం రక్షణ కరువు. గత ఐదు సంవత్సరాల్లో మీరు దళితులపై చూపించినది కపట ప్రేమ మాత్రమే అని అన్నారు.

# 14వ దశలో రూ.1 కోటి విలువైన 500 మొబైల్ ఫోన్లు రికవరీ

- సిఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు మొబైల్ ఫోన్ల అప్పగింత
- ఇప్పటివరకు 4,785 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన తిరుపతి జిల్లా పోలీసులు
- ఇతర రాష్ట్రాల నుండి కూడా మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ.
- సి ఈ ఐ ఆర్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ
- మొబైల్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సిబ్బందికి అభినందనలు








ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమంలో 14వ దశలో భాగంగా సుమారు రూ.1 కోటి విలువ గల 500 మొబైల్ ఫోన్లను సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందజేశారు.ఇప్పటివరకు నిర్వహించిన 13 దశల్లో మొత్తం రూ.10 కోట్లు 52 లక్షలు 70 వేల విలువ గల 4,785 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగింది.తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ యల్.సుబ్బరాయుడు, ఐపీఎస్. వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగంగా మారిందన్నారు. అలాంటి ఫోన్ పోగొట్టుకున్నప్పుడు ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి నుంచే సి ఈ ఐ ఆర్ సేవల ద్వారా ఫిర్యాదు నమోదు చేసి తమ మొబైల్ ఫోన్లను తిరిగి పొందే అవకాశం కల్పించామని తెలిపారు. తిరుపతి జిల్లా పోలీసులు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల నుండి కూడా మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు సేవలను పొందేందుకు 9490617873 వాట్సాప్ నంబర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపడం ద్వారా సి ఈ ఐ ఆర్ లింక్‌ను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ నంబర్ ద్వారా సీఈఐ ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడానికి అవసరమైన పూర్తి మార్గదర్శకం మరియు సాంకేతిక సహాయం అందించబడుతుందని వివరించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సీఈఐ ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా ఫోన్ రికవరీ అవకాశాలు పెరుగుతాయి. సైబర్ మోసాలు మరియు డిజిటల్ నేరాల నుండి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ బలమైన పాస్‌వర్డు ఉపయోగించడంతో పాటు వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. ప్రజల ఆస్తుల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తారు.

# రేణిగుంటలో ఘనంగా కమ్యూనిస్టు , పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి!!





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, "కమ్యూనిస్టు గాంధీ"గా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు రేణిగుంటలో, సిపిఐ ఆఫీసునందు ఆయన చిత్రపటానికి నారాయణ, దస్తగిరి కలిసి పూలమాల వేసి సిపిఎం కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. "రెడ్ సెల్యూట్" కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య.. మీ ఆశయాలను సాధిస్తాం. అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సుందరయ్య 1913, మే 1న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో జన్మించారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు 1930లో చదువును మధ్యలోనే వదిలి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) సిపిఐ(వీ) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 1964 నుండి 1978 వరకు ఆ పార్టీకి మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. జీవితాంతం నిరాడంబరంగా జీవించి, పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాడారు.స్ఫూర్తిదాయక జీవితంసుందరయ్య ప్రజల మనిషిగా, సమసమాజ స్థాపన కోసం తన ఆస్తిపాస్తులను సైతం త్యజించి ప్రజల కోసం అంకితమైన మహనీయుడు. ఆయన చేసిన త్యాగాలు మరియు పాటించిన విలువలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఐదు మంది కొత్త కార్యకర్తలకు ఆక్సిలరీ నుండి క్యాండిడేట్ సభ్యత్వం ను భారతి, సులోచన, పద్మమ్మ, నారాయణ, దస్తగిరి లకు ఇవ్వడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టౌన్ సిపిఎం పార్టీ కార్యదర్శి కె.ఈశ్వరమ్మ, భారతి, సులోచన, లక్ష్మమ్మ, పద్మమ్మ, మహాలక్ష్మమ్మ, నారాయణ, దస్తగిరి, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు పట్టణ వీధుల్లో సైకిల్ పై విహరించిన ఎమ్మెల్యే





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఇందనం పొదుపు కార్యక్రమంలో భాగంగా సోమవారం క్యాంప్ కార్యాలయం నందు జరిగే గ్రీవెన్స్ కొరకు వారి స్వగృహం నుండి సైకిల్ పై బయలుదేరిన గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఇందును పొదుపు కోసం సైకిల్ ఎంతో ప్రయోజనకరమని తమ పార్టీ సింబల్ కూడా సైకిల్ దేనని ఆరోగ్యపరంగా సైకిల్ తొక్కడం ఎంతో ప్రయోజనకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోడీ సూచనల మేరకు ఇంధన వాడకాన్ని తగ్గించి ఇలా సైకిల్ పై గూడూరు పట్టణంలో జరిగే కార్యక్రమాలకు తాను హాజరవుతానని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు అనంతరం జరిగిన ప్రజా దర్బార్ – గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా టిడిపి క్యాంప్ కార్యాలయం నందు ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు అందించి సమస్యలను త్వరతాగతిన పరిష్కరించాలని తెలిపిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకి అర్జీలు సమర్పించారు. వీటిని సంబంధిత అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చారు.

## సైదాపురం-దేగపూడి డబుల్ రోడ్డు పనులు, ఇనామ్ భూముల రైతుల సమస్యలపై అధికారులకు జనసైనికుల వినతి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

సైదాపురం మండలంలోని ఇనామ్ అబాలిష్ భూములకు సంబంధించి రైతులకు పట్టాపాసు పుస్తకాలు అందిం చాలని, అలాగే సైదాపురం – దేగపూడి డబుల్ రోడ్డు పనులను పటిష్టంగా చేపట్టాలని కోరుతూ స్థానిక జనసైనికులు సి.హెచ్ రవీంద్రనాథ్, గునసాని శ్రీనివా సులు, ఎలికం చలపతి, ఊస ప్రసన్న కుమార్ తదితరులు ఆధ్వర్యంలో తహశీల్దార్ సుభద్ర , ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి లకు గ్రీవెన్స్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సి.హెచ్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన భరోసాతో పార్టీలో సరికొత్త ఆశలు చిగురించాయని, కూటమితో కలిసి మండల అభివృద్ధికి, జనసేన బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం 9490082670 నంబరును సంప్రదించాలని కోరిన కార్యక్రమంలో పార్టీ నాయకులు అడనపల్లి భార్గవ్, అబ్దుల్ రెహమాన్, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో దళితులపై దాడులు -దళితుల సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన అంటున్న టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో మంగళవారం రోజు న బ్యారేజ్ గెస్ట్ హౌస్ ప్రెస్ మీట్ లో ప్రధానంసంగా లో కాకినాడకు చెందిన దళితుడు సుబ్రహ్మణ్యం వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు జరిపిన మారణకాండానికి 2022 మే 19 న ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా బుధవారం నాడు మే 19 కావడంతో సుబ్రహ్మణ్యంను గుర్తు చేసుకుంటూ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గత ప్రభుత్వ అరాచకాలపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు భుజగేంద్రరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందని, అరాచకాలు సృష్టించిందని ఆరోపించారు.విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ అనే దళిత వైద్యుడిపై కూడా అక్రమ కేసులు బనాయించి, మానసికంగా వేధించి మరణానికి కారణమయ్యారని,అదే విధంగా ఎమ్మెల్సీ అనంత బాబు కారు డ్రైవర్ దళిత యువకుడు సుబ్రహ్మణ్యం నిజాలు ప్రజలకు ఎక్కడ బయట పెడతాడో అని చంపి డెడ్ బాడీని ఇంటికే డోర్ డెలివరీ చేసిందని వైసీపీ ప్రభుత్వం మీద ధ్వజమెత్తాడు.ప్రస్తుతం రాష్ట్రం దళితులు కూటమి పాలనలో సుభిక్షంగా,సుఖ సంతోషాలతో ఉన్నారని, టిడిపి ప్రభుత్వం దళితులకు న్యాయం చేస్తుందని చెప్పారు. అలాగే ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తీపలపూడి. రమణయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం దళితులపై అన్యాయపు కేసులు బనాయించిందని, అందులో తానే ఒక ఉదాహరణ అని తెలిపారు. వాకాడు మండలంలో కొంతమంది వైసీపీ నాయకులు తన మీద అన్యాయపు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతిదీ ఇసుక, మద్యం, రెవెన్యూ పనితీరు అన్నీ కుంభకోణాలుగా మారిపోయాయని, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలను హాయిగా పరిపాలన చేస్తోందని చెప్పారు. గూడూరు నియోజకవర్గంలో దళితులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కొండంత అండగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల దళిత నాయకులు అరుణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం యాగప్పరెడ్డి కండ్రిగ (మూల సపర్లు) గ్రామానికి చెందిన బాదూరు అర్జున్ రెడ్డి కుమారుడు బాదూరు పునీత్ రెడ్డి (7) విషాదకరంగా మృతి చెందాడు. వేసవి సెలవుల సందర్భంగా చంద్రగిరి మండలం ఏ.రంగంపేటలో ఉన్న తన మేనత్త ఇంటికి వెళ్లిన పునీత్, అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆ భగవంతుడే ఈ విషాద సమయంలో కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని స్నేహితులు, బంధుమిత్రులు భగవంతుని ప్రార్థిస్తున్నాను.

# రైల్వేకోడూరు మండలం ,బాలాయపల్లి చెక్‌పోస్టు వద్ద భారీ అగ్నిప్రమాదం





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం బాలుపల్లి చెక్‌పోస్టు సమీపంలో సోమవారం భారీ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న లారీని వెనుక నుంచి ఓ కారు ఢీకొనగా, వెంటనే మరో కారు వచ్చి ఆ కారును ఢీకొట్టింది. దీంతో మూడు వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదానికి గురయ్యాయి. ప్రమాదం అనంతరం వాహనాలకు ఒక్కసారిగా మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనలో ముగ్గురికి గాయాలు కావడంతో స్థానికులు వెంటనే వారిని తిరుపతిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆన్‌లైన్ ఔషధాల విక్రయాలకు వ్యతిరేకంగా 20న గూడూరులో మెడికల్ షాపుల బంద్

**స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌ను విజయవంతం చేయండి: గూడూరు మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ సుభాన్**



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆన్‌లైన్ మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన (బుధవారం) 'ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్' పిలుపునిచ్చిన దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని గూడూరు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుభాన్ కోరారు. నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం రోజున ప్రతి ఒక్క మెడికల్ షాపు నిర్వాహకుడు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బంద్‌లో భాగంగా బుధవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక టవర్ క్లాక్ కూడలి నుంచి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి, అక్కడ ఆర్డీవోకు తమ సమస్యలపై వినతి పత్రం అందజేస్తామని, అనంతరం ప్రెస్ మీట్ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, దయాకర్ యాదవ్, కృష్ణ ప్రసాద్, సందాని భాషా, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం

**ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్.సి.డి క్లినిక్-333 నందు ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సి.డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడు తూ... ఆసుపత్రిలో ప్రతిరోజూ అవసరమైన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్, రక్తపోటు (బీపీ), మరియు మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు సంబంధించిన ఉచిత పరీక్షలతో పాటు ఉచిత వైద్యం కూడా అందించబడుతుందని తెలిపారు. గూడూరు మరియు దాని పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని, ప్రాణాంతక క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారి నుండి తమను తాము రక్షించుకోవాలని ఆయన కోరారు. ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమంలో డాక్టర్ వేలమూరి సాయిశృతితో పాటు నర్సింగ్ అధికారిణులు ప్రసన్న, ఐశ్వర్య, అశ్విని మరియు పలువురు వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోవాలో జరిగిన జాతీయ స్థాయి నృత్య పోటీల్లో విజేతలుగా నిలిచిన గూడూరు సిస్టర్స్

**శ్రీ శివలలిత భరతనాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు పిండి మల్లిక వెంకయ్యలకు పురస్కారం**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

రిథమ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్యర్యంలో గోవా లోని కర్చోరెమ్ రవీంద్ర భవన్ లో ఆదివారం నాడు ఆల్ ఇండియా నేషనల్ విన్నర్ డ్యాన్స్ ఛాంపియన్ షిప్,ఆల్ ఇండియా నేషనల్ డాన్స్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది.ఈ ఫెస్టివల్ లో గూడూరు కు చెందిన సుహర్షిణి కి ప్రథమ స్థానం లభించినట్లు నృత్య గురువు,శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు పిండి మల్లిక-వెంకయ్యలు తెలిపారు.ద్వితీయ స్థానం ప్రజ్ఞ సాధించినట్లు తెలిపారు.కర్చోరెమ్ శాసన సభ్యులు నీలేశ్ కాబరల్,సౌత్ గోవా జిల్లా పరిషత్ చైర్మన్ సిద్ధార్థ,మాజీ ఛైర్పర్సన్ అనిత లు ముఖ్య అతిథిలుగా హాజరై బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కోనేటి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నృత్య గురువును ఘనంగా సన్మానించారు.విజేతలుగా నిలిచిన ఇరువురు అక్కా,చెల్లెళ్ళు కావడం ఇరువురు విజేతలుగా నిలవడంతో అందరూ అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన ట్రయిల్ రన్ నిర్వహణ - జిల్లా ఎస్పీతుషార్ డూడి



ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం

కుప్పం నందు జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భముగా కుప్పం కు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి పర్యటన సందర్భముగా కాన్వాయ్ విధులలో పాల్గొనే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి దిశానిర్దేశం.తుంసి నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి కుప్పం పట్టణంలో ఉన్న గంగమ్మ ఆలయం వరకు ట్రయల్ రన్ నిర్వహించి, కాన్వాయ్ సిబ్బంది యొక్క విధులను వివరించారు. కాన్వాయ్ లో ఉన్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి పొరపాటుకు తావివ్వకూడదని వివరించారు. కాన్వాయ్ వెళుతున్న సమయంలో ప్రతి డ్రైవర్, రోప్ పార్టీ, పైలట్ వాహన సిబ్బంది అత్యంత జాగ్రత్తగా, సమన్వయంతో వ్యవహరించాలి. డ్రైవర్లు వాహనాల మధ్య తగిన గ్యాప్‌ను పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించాలి. ఏవైనా అనూహ్య పరిస్థితులు ఎదురైతే వెంటనే వాకీటాకీ ద్వారా సమాచారం ఇవ్వాలి. సి.ఎం. ఏ ప్రదేశంలోనైనా వాహనాన్ని ఆపితే, రోప్ పార్టీ వెంటనే అప్రమత్తమై ఆ ప్రదేశాన్ని భద్రతా పరంగా కవర్ చేయాలి. రోడ్ మూసివేసి, ప్రజలను అదుపులో పెట్టాలి. పైలట్ వాహనం ముందుగా వెళ్లి మార్గాన్ని పరిశీలించాలి, ప్రమాదకర పరిస్థితులు ఉంటే వెంటనే కాన్వాయ్‌ను ఆపే సూచనలు ఇవ్వాలి. పైలట్ వాహనం ఇచ్చే సిగ్నల్స్‌ను ఇతర వాహనాలు గమనించి అనుసరించాలని ఎస్పీ గారు తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి గారి కార్యక్రమం ముగిసే వరకు ఎవ్వరూ విధుల పట్ల అలసత్వం వహించకుండా, తమకు కేటాయించిన బాధ్యతలను అప్రమత్తంగా నిర్వర్తించి పర్యటనలో ఎలాంటి భద్రతా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీఈ సందర్భంగా సూచించారు.



# దేశం రజక సంఘ నాయకుడు బెల్లంకొండ శీనయ్య మృతి బాధాకరం: గాలి మురళి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



తిరుపతి పార్లమెంట్, శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం దిగువ కొనతనేరి పంచాయితీ గుర్రప్ప నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన శీనయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత నెల రోజులుగా తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్ నందు మరియు నెల్లూరులోని హాస్పిటల్ నందు చికిత్స పొందిన ప్రయోజనం లేకపోవడంతో స్వగ్రామమైన గుర్రప్ప నాయుడు కండ్రికకు తీసుకొని రావడంతో తుది శ్వాస విడవడం జరిగింది. శీనయ్య భౌతిక కాయానికి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, కొనతనేరి ఆయకట్టు అధ్యక్షులు లెక్కల వెంకట ముని నాయుడు, మాజీ ఎంపీటీసీ భాస్కరయ్య, బూత్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, లెక్కల సుధాకర్ నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాలి మురళి నాయుడు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అయిన ఖర్చులు మీ కుటుంబానికి తీసిస్తామని, తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందనీ భరోసా కల్పించారు.

# చంద్రగిరినియోజకవర్గంలోమహానాడు కార్యక్రమం వర్చువల్ గా నిర్వహిస్తాం -ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



ప్రతి సంవత్సరం మహానాడు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పండుగ వాతావరణం లో జరుపుకోవడం మనకు ఆనవాయితీ .... ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ సంవత్సరం వర్చువల్ గా నిర్వహిస్తున్నాం అనిఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని పిలుపుమేరకు మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ గా నిర్వహించాలని మన అధినాయకుడు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు అన్నారు. అన్ని రకాలుగా పొదుపు పాటిస్తూ అధినాయకుడి ఆదేశానుసారం ఈనెల 27, 28 న మహానాడు ను నిర్వహిస్తున్నాం.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలాలలో రోజుకు మూడు మండలాల చొప్పున రెండు రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నాం అన్నారు. ప్రతి మండలంలో జరిగే మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. మన పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, కో క్లస్టర్ ఇన్చార్జిలు , నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్ దివాకర్ రెడ్డికి 'డాక్టరేట్' ప్రధానం: ఎస్వీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి,తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డికి పిహెచ్.డి డిగ్రీ ప్రధానం చేసినట్లు వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా బి. రాజమాణిక్యం ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన ప్రముఖ ఆచార్యులు ప్రొఫెసర్ జి. సవరయ్య పర్యవేక్షణలో అలాగే కో-రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ ఆర్. సునీత మార్గదర్శకత్వంలో డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి తన పరిశోధనను పూర్తి చేశారు."కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులు: చిత్తూరు జిల్లాలో ఒక కేస్ స్టడీ" అనే సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆయన సుదీర్ఘ పరిశోధన చేసి, రూపొందించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు కంట్రోలర్ వివరించారు. పరిశోధనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో సుమారు 312 మంది కౌలు రైతుల కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను డా॥దివాకర్ రెడ్డి నిశితంగా విశ్లేషించారు. వ్యవసాయ రంగంలో కౌలు రైతుల పెట్టుబడులు, అప్పుల భారం, ప్రభుత్వ పథకాల లబ్ధి తదితర అంశాలను శాస్త్రీయంగా తన గ్రంథంలో పొందుపరిచారు. తన పరిశోధనా కాలంలో డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి రాసిన పలు అత్యుత్తమ పరిశోధనా పత్రాలు ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. రాజకీయ, సామాజిక పదవుల్లో తీరిక లేకుండా ఉంటూనే, సమాజానికి ఉపయోగపడే కౌలు రైతుల అంశంపై డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి డాక్టరేట్ సాధించడం పట్ల వర్సిటీలో హర్షం వ్యక్తమవుతోంది.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి.. లేకుంటే ఉద్యమాలు తప్పవు

**సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు:




ప్రజల నడ్డి విరిచేలా పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే ఉద్యమ బాట పట్టక తప్పదని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య హెచ్చరించారు. గూడూరులోని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల సార్వత్రిక ఎన్నికల అనంతరం ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపే విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం దారుణమన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. పశ్చిమ ఆసియా దేశాలపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఆర్థిక ఆధిపత్యం కోసం యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని, ఇరాన్ వంటి ఆయిల్ ఉత్పత్తి దేశాలను బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ అంశాలపై భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో గళం విప్పాల్సిన అవసరం ఉన్నప్పటికీ మౌనం పాటిస్తోందని విమర్శించారు. దేశ ఆర్థిక లోటును భర్తీ చేసే పేరుతో రవాణా రంగంపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కె. చంగల్‌రావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి. మమత, నాయకులు బి. నవకోటి, ఎం. అనిల్, పి. వెంకటరమణయ్య, అన్నజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత కామ్రేడ్.పుచ్చలపల్లి సుందరయ్య - గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు పట్టణంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్.పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా సీ.పీ.ఎం పార్టీ శాఖ ఆద్వర్యంలో సోమవారం రోజు కామ్రేడ్ జక్కా వెంకయ్య శ్రామిక నగర్, పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ, వాటర్ ట్యాంక్ సెంటర్,పాత బస్టాండ్ లోని టవర్ క్లాక్ సెంటర్ తదితర ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి,కామ్రేడ్. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు ప్రజలు సానుభూతిపరులు,ఘనంగా నివాళులు అర్పించారు. గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్,సబ్ రిజిస్ట్రార్లు నంద కిషోర్,



శ్రీనివాసులు,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, మాట్లాడుతూ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా విడలూరు మండలం అలగాను పాడు గ్రామంలో సంపన్నుల కుటుంబంలో జన్మించి తన సొంత గ్రామం లోనే, కూలీల కోసం, కూలీల రేట్లు పెంచుకోవడం కోసం ఉద్యమం చేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి అదే సంఘం ఈ రోజు వ్యవసాయ కార్మిక సంఘం గా భారతదేశ వ్యాప్తంగా ఏర్పడి కూలీల పోరాటాలకి, భూ పోరాటాలకి నిలయంగా మారిందని కొనియాడారు. మారుమూల గ్రామంలో పుట్టిన పుచ్చలపల్లి సుందరయ్య జాతీయస్థాయిలో నాయకుడుగా ఎదిగి, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు గా గుర్తింపు పొందారు అన్నారు. అనంతరం సి.పి.ఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ కి సైకిల్ లో పోయినటువంటి మొట్టమొదటి వ్యక్తిగాను, దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత గాను గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు మన పుచ్చలపల్లి సుందరయ్య అని పేర్కొన్నారు.నిజాయితీగా, నిత్యం దళిత, రైతు, వ్యవసాయ, కార్మికులు, విద్యార్థి, ఉద్యోగులు, మహిళల హక్కుల, కోసం పోరాడి అందరికీ మార్గదర్శకంగా నిలిచిన మన సుందరయ్య ఆయనే పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటరామిరెడ్డి,పామంజి మణి , కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య,సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య , గండి కోట మధు,ఎస్డి రఫీ, నారాయణ,మనమ్మ, నరసింహులు,జానీ,జిలానీ,బి. చంద్రయ్య,వెంకట రావు, ఆటో సంఘం నాయకులు లక్ష్మయ్య , రమేష్,భాష,గోపి,దేవిడ్, చెన్నూరు శాఖ నాయకులు ఆర్.శ్రీనివాసులు కార్యదర్శి గుర్రం రమణయ్య,కమిటీ సభ్యులు నారే వెంకటప్పయ్య, ఎస్కేహారును భాష,గంటా వెంకటేశ్వర్లు,తాడి చిరంజీవి,గద్దం వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరల పెంపుపై గూడూరులో వైసీపీ భారీ నిరసన ర్యాలీ

**క్లోక్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఆందోళన.. ధరలు తగ్గించాలని ప్రభుత్వానికి హెచ్చరిక**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా గూడూరులో వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గూడూరు క్లోక్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీ.ఈ.సీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ఎస్.ఇ.సి సభ్యులు కొడవలూరు భక్తవత్సల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ మాట్లాడుతూ, టీడీపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రస్తుతం ఇంధన ధరలను పెంచుతూ ప్రజలపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు మరియు రవాణా రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల వల్ల ప్రజలపై పడుతున్న భారాన్ని ప్రభుత్వం స్వయంగా భరించాలని కోరారు. అలాగే రైతులు, ఆటో కార్మికులు, రవాణా రంగానికి ప్రత్యేక ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. మంగళపూర్ ఘటనలో పోలీసుల వ్యవహార శైలిపై కూడా మెరిగ మురళీధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, గూడూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# అధిక లోడ్లతో రోడ్లపై దూసుకెళ్తున్న టిప్పర్లపై జనసేన ఫిర్యాదు

**గ్రామీణ రహదారులు ధ్వంసం.. ప్రజల ప్రాణాలకు ముప్పు అంటూ చర్యలు కోరిన నేతలు**



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు:

నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్లతో తిరుగుతున్న టిప్పర్ లారీల కారణంగా గ్రామీణ ఆర్ ఒ బి రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. అధిక లోడ్లతో, మితిమీరిన వేగంతో తిరుగుతున్న టిప్పర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం గూడూరు రవాణా శాఖ అధికారి కిషోర్‌కు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ వెందోడు, భువనగిరిపాలెం ప్రాంతాల్లోని క్వారీలు, క్రషర్‌ల నుంచి కొండాగుంట, వెంకటేశ్వరపల్లి, కాంద్ర, పారిచెర్ల, గాంధీనగర్ మీదుగా కుందకూరు, సైదాపురం ప్రాంతాల్లోని క్వారీలు, క్రషర్‌ల నుంచి గొల్లపల్లి, కొమ్మనేటూరు, తిప్పవరపాడు, చెన్నూరు గ్రామాల మీదుగా భారీ లోడ్లతో టిప్పర్ లారీలు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు.పరిమితికి మించి లోడ్లు మోసుకెళ్లడం వల్ల గ్రామీణ రహదారులు గుంతలు పడటం, పగుళ్లు ఏర్పడటం జరుగుతోందని పేర్కొన్నారు. టిప్పర్లపై రక్షణ నెట్‌లు ఏర్పాటు చేయకపోవడంతో పాటు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల కంకర రాళ్లు రోడ్లపై పడిపడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధిక లోడ్ వాహనాల రాకపోకలను నియంత్రించాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ఆర్టీవో కిషోర్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిప్పర్ లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని బ్రేక్ ఇన్స్పెక్టర్లు సునీల్, శాంతిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పీఓసీ కె. మోహన్, పట్టణ మరియు మండల జనసేన నాయకులు గుంటమడుగు నవీన్ రాజు, ఉప్పు సాయి కిరణ్, పారిచెర్ల శ్రీనివాసులు, అనిల్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్ ను కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పండిట్ దీన్ దయాల్ ప్రశక్షణ కార్యక్రమం లో భాగంగా కడపకి మంగళవారం విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్ ని కలిసిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సుప్రజ , రైతు శ్రేయస్సు కోసం బాగా పనిచేయమని సుప్రజ ని అభినందించడం జరిగింది.

# ఆదరణ 3.0తో శాశ్వత ఉపాధి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ప్రజా భూమి ప్రతినిధి, అమరావతి : ఆదరణ 3.0 పథకం ద్వారా బీసీలకు శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందజేస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం ఆదరణ 3.0 పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తొలుత ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా కుల వృత్తులకు ఎటువంటి ఆధునిక పరికరాలు ఇవ్వనున్నారో వివరించారు. యువతకు కూడా ఉపాధి లభించేలా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గతంలో ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. ఇప్పుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారని, ఇందుకోసం రూ.1000 కోట్లు వెచ్చిస్తున్నారని వెల్లడించారు. వ్యక్తిగతంగా, గ్రూపులుగా లబ్ధి కలిగేలా ఆదరణ యూనిట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. లబ్ధిదారులకు వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ అందజేస్తామన్నారు. లబ్ధిదారులకు రూ. 10 వేల నుంచి రూ. 50 వేల వరకు ఆదాయం వచ్చేలా యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదరణ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వమే కల్పిస్తుందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అన్ని బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకంపై అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. యూనిట్ల మంజూరులో వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు పేరెపి ఈశ్వర్, మల్లెల ఈశ్వరరావు, ఆకాశపు స్వామి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్ సిటీలో భారీ భూ కుంభకోణం.. వందల కోట్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి -: రైతు సంఘం డిమాండ్

## "60 ఎకరాల మైనింగ్ డాన్ ఎవరు..?" అధికారులకు రైతు నేతల సవాల్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు:




క్రిస్ సిటీ పేరుతో జరుగుతున్న భూ సేకరణలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, వందల కోట్ల రూపాయల భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు డిమాండ్ చేశారు. రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ క్రిస్ సిటీ భూముల వ్యవహారాన్ని పరిశీలించిన అనంతరం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్ సిటీ పేరుతో దాదాపు 1300 ఎకరాల భూమిని సేకరిస్తున్నారని తెలిపారు. నాలుగు తరాలుగా ఆ భూముల్లో జీవనం సాగిస్తున్న పేద రైతులు ఎకరా, అర ఎకరా భూములను సాగు చేసుకుంటూ కటిక దారిద్ర్యంలో బతుకుతున్నారని పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో వర్షాధార పంటలతో పాటు జీడి మామిడి, జామ్ ఆయిల్, సవక, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అలాగే ఆ భూముల్లో వందల సంఖ్యలో తాటి చెట్లు ఉన్నాయని, వాటిపై ఆధారపడి గీత కార్మికులు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. చిల్లకూరు మండలంలోని పల్లెవారిదిబ్బ, తీగలపాలెం, తమ్మినపట్నం గ్రామాల్లో సుమారు 700 కుటుంబాలు తాటి చెట్లు గీసుకుంటూ జీవిస్తున్నాయని వివరించారు. దాదాపు 1300 ఎకరాల భూమి భూ సేకరణలోకి తీసుకోగా, అందులో 900 ఎకరాలు తమ్మినపట్నం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వం కేవలం 400 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించిందని, మిగిలిన 500 ఎకరాలకు ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ సమస్యపై గ్రామస్థులు తిరుపతి జిల్లా కలెక్టర్, చిల్లకూరు తహసీల్దార్, గూడూరు ఆర్డీవోలకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్వయంగా భూములను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తమ్మినపట్నం గ్రామంలోని 291 సర్వే నెంబర్‌లో 128 ఎకరాల భూమి ఉండగా, అందులో 60 ఎకరాలు అనామత్తుగా ఉన్నాయని, అవి గ్రామస్తుల భూములు కావని అధికారులు తేల్చడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ 60 ఎకరాల భూమికి బదులుగా ఒక మైనింగ్ డాన్‌కు మరోచోట సిలికా భూములు ఇవ్వాలని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "ఆ 60 ఎకరాల మైనింగ్ డాన్ ఎవరు..? ఆయన పేరు ఏమిటి..? గ్రామంలో లేని వ్యక్తికి భూములు ఎలా కేటాయిస్తారు..? ఆ వ్యక్తి ఆకాశంలో ఉన్నాడా, భూమిలో ఉన్నాడా..?" అంటూ అధికారులకు సవాల్ విసిరారు. నిజంగా మైనింగ్ డాన్‌కు భూమికి బదులుగా భూమి ఇస్తే, 1300 ఎకరాల పేద రైతులకు కూడా భూమికి బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు సేకరించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రజల ఆమోదం తీసుకోవాల్సి ఉండగా, అలాంటి ప్రక్రియ ఎక్కడా జరగలేదని ఆరోపించారు. 500 ఎకరాల భూములకు పరిహారం చెల్లించకుండా పేదల మధ్య తగాదాలు సృష్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు భూ కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, సిలికా భూ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలు బహిర్గతం చేయాలని చిల్లకూరు తహసీల్దార్, గూడూరు ఆర్డీవోలను కోరారు. భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ ప్రభాకర్, నెల్లూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు షేక్ షాన్‌వాజ్, సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి. శశికుమార్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం : సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి





కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం నుండి దేవేంద్ర థియేటర్, రైల్వే కాలనీ, సుందరయ్య నగర్, యశోద నగర్ ప్రాంతాల మీదుగా సుందరయ్య చిత్రపటాలతో, కాగడాలతో, జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రాంతమంతా మారుమోగించారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో జన్మించిన పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్టు ఉద్యమానికి మార్గదర్శకుడని కొనియాడారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా సమానత్వ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా తన పేరులో ఉన్న "రెడ్డి" అనే కుల సూచిక పదాన్ని తొలగించి సమాన సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం గొంతెత్తిన నాయకుల్లో సుందరయ్య ఒకరని తెలిపారు. రైతులు, కార్మికులు, పేదల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, కుల వివక్ష, పేదలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడిగా ఆయనను స్మరించారు. 1964లో సిపిఎం పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సుందరయ్య అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, శాసనసభ్యునిగా, తొలి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. పదవులను ప్రజా సేవకు వినియోగించి నిరాడంబర జీవనానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నేటి సమాజంలో యువతను తప్పుదారి పట్టిస్తున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, రౌడీయిజం, మహిళలపై దాడులు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో సుందరయ్య చూపిన పోరాట మార్గమే ప్రజలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. సుందరయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యం లో జరుగుతున్న పోరాటాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. సుందరయ్య చేసిన త్యాగాలు, నిజాయితీ, నిరాడంబర జీవనం నేటి తరానికి ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో సమాన సమాజ నిర్మాణం కోసం పోరాటాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎన్. మాధవ్, పి. బుజ్జి, చల్లా వెంకటయ్య, మల్లికార్జున్, రాజు, రమేష్, చిన్న సుందరం, సాయి, మోదిన్, బాదుల్లా, వాసు, మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 82వ రోజుకు చేరిన స్విమ్స్ కార్మికుల పోరాటం

## ఈనెల 22 నుంచి నిరవధిక నిరాహార దీక్షల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన పోరాటం నేటికి 82వ రోజుకు చేరుకున్నప్పటికీ యాజమాన్యం నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేకపోవడంతో ఈ నెల 22వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభించనున్నట్లు స్విమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకటించారు. ఇందులో భాగంగా నేడు స్విమ్స్ కార్మికుల దీక్షా శిబిరం వద్ద నిరవధిక నిరాహార దీక్షలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, యూనియన్ కార్యదర్శి జి. రవి మాట్లాడుతూ, స్విమ్స్‌లో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను 'వార్డు బాయ్' విధుల్లో నియమించుకున్నప్పటికీ, వారికి తగిన హోదా, వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. శానిటేషన్ పేరుతో కార్మికులను తక్కువ వేతనాలతో పనిచేయించడం తీవ్ర అన్యాయమని, కార్మిక శాఖ సమక్షంలో ఇచ్చిన హామీలను అధికారులు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. గత 82 రోజులుగా మండుటెండల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతోనే పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా, చర్చలు జరిపినా సమస్య పరిష్కారం దిశగా చర్యలు లేకపోవడం విచారకరమని తెలిపారు. స్విమ్స్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని, శానిటేషన్ హోదాను రద్దు చేసి 'వార్డు బాయ్' హోదా కల్పించడంతో పాటు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 22 నుంచి చేపట్టనున్న నిరవధిక నిరాహార దీక్షలను మరింత విస్తృతంగా నిర్వహించి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి సూరి, మారి ముత్తు, కోటయ్య, మునికృష్ణ, మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ గంగమ్మ జాతర మహోత్సవ అమ్మవారు కు సారే సమర్పించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి శ్రీవాణి రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణం,ఎన్టీఆర్ నగర్ గంగమ్మ జాతర మహోత్సవ శుభ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి.ముందుగా ఎన్టీఆర్ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు బియ్యపు శ్రీవాణి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయకుని దేవాలయం నుండి అమ్మవారి సారెను



తీసుకొని ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లికి సమర్పించారు.దర్శనానంతరం వారికి ఆశీర్వచనాలు అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గంగమ్మ తల్లి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ యాదవ్, పఠాన్ ఫరీద్, మున్నా రాయల్,యోగ, బావాజీ, సురేష్, గాంధీ, జీవీకే రెడ్డి, ప్రవీణ్, తరుణ్, అభిషేక్, మోహన్, సూర్య, కల్లి, సమీర్, బాలాజీ రెడ్డి, రెడ్డి భాష, శివ, చెంచయ్య,శీన,భాను పాల్గొన్నారు.



# డి. మల్లవరంలో ఘనంగా కిషోరి వికాసం కార్యక్రమం

## కిషోరి బాలికల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి
రేణిగుంట



రేణిగుంట మండలం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని డి. మల్లవరం అంగన్వాడీ కేంద్రంలో చైల్డ్ ఫండ్-రాస్, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కృష్ణవేణి, సూపర్వైజర్ హేమావతి, అంగన్వాడీ కార్యకర్త గీతతో పాటు కిషోరి బాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ కృష్ణవేణి మాట్లాడుతూ కిషోరి బాలికల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసవి సెలవుల్లో ప్రత్యేకంగా కిషోరి వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికలకు విద్య ప్రాముఖ్యత, పోక్సో చట్టం, ఆర్థిక సాధికారత, బాల్య వివాహాల నివారణ, పోషకాహారం, పరిశుభ్రత, జీవన నైపుణ్యాలు వంటి అంశాలపై దశలవారీగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని కిషోరి బాలికలు ఈ సమావేశాలకు హాజరై అవగాహన పెంపొందించుకోవాలని, తాము తెలుసుకున్న సమాచారాన్ని గ్రామంలోని ఇతర బాలబాలికలకు కూడా తెలియజేయాలని సూచించారు.ప్రతి మంగళవారం గ్రామ స్థాయిలో కిషోరి బాలబాలికలకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఒక్కో అంశంపై విపులంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

# ఆశా వర్కర్లపై నిర్బంధ సబ్‌సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలి : ఐఎఫ్‌టీయూ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి నాగలాపురం



స్థానిక నాగలాపురం ధర్మరాజుల గుడి ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతిశీల ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆశా వర్కర్ల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దేశాండి అరుణాచలం మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో బాలింతలు, పసిపిల్లలు మరియు సామాన్య ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఆశా వర్కర్లతో సబ్‌సెంటర్లలో నిర్బంధంగా డ్యూటీలు చేయిస్తున్నారని, దీని వల్ల గ్రామాల్లో బాధితులకు సకాలంలో అందుబాటులో ఉండలేకపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా గర్భిణులను సమయానికి ఆసుపత్రులకు తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైగా సబ్‌సెంటర్ డ్యూటీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మురుగేషన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లను ఎన్సీడీసీ సర్వేలకు వినియోగించవద్దని, వ్యాక్సిన్ బాక్సులు మోయించే విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నాగలాపురం ధర్మరాజు గుడి సెంటర్ వద్ద ఆశా వర్కర్ల పీహెచ్‌సీ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో 12 మంది ఆశా వర్కర్లు పాల్గొనగా, నూతన ఆంధ్రప్రదేశ్ ప్రగతిశీల ఆశా వర్కర్ల సమాఖ్య కన్వీనర్‌గా జె. లతాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకుడు దక్షిణమూర్తి, ఆశా వర్కర్లు గీత, మునిలక్ష్మి, రూతు, లతా, కిరుభ, జయ, కోకిల, ధన, మీనా తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో 'డ్రగ్స్‌పై దండయాత్ర 2.0'.. గంజాయి వినియోగదారులపై ప్రత్యేక పరీక్షలు

## గంజాయి నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యం : డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి:



తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్‌డివిజన్ పరిధిలో గంజాయి విక్రేతలు, వినియోగదారుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. 'డ్రగ్స్ పై దండయాత్ర 2.0' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేణిగుంటలో గంజాయి అలవాటు ఉన్న అనుమానితులకు ప్రత్యేక బయో-చెక్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీఎస్పీ శ్రీనివాసరావు, గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నవారు, గంజాయి విక్రయించే పెడ్లర్స్, అలాగే వినియోగదారుల వివరాలను సేకరించి వారిని ఎన్టీఆర్ కూడలి వద్దకు పిలిపించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమానితుల నుంచి సేకరించిన నమూనాలను బయో-చెక్ కిట్ల ద్వారా పరీక్షించి గంజాయి వినియోగిస్తున్నారా లేదా అనేది నిర్ధారిస్తున్నామని చెప్పారు.ఈ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన ఫార్వర్డ్, బ్యాక్‌వర్డ్ లింకులను గుర్తించి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.గంజాయికి బానిసలైన వారిని ఆ అలవాటు నుంచి బయటపడేందుకు వారి తల్లిదండ్రుల అంగీకారంతో కౌన్సిలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. పాపానాయుడుపేటలోని రాస్ సంస్థ పునరావాస కేంద్రం, స్విమ్స్, రుయా ఆసుపత్రుల్లోని డీ-అడిక్షన్ సెంటర్ల సహకారంతోగంజాయి బానిసలకు చికిత్స, పునరావాసం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోగంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ఈ తనిఖీలు, పరీక్షలు నిరంతరం కొనసాగుతాయని, గంజాయి రహిత సమాజ నిర్మాణమే పోలీస్ శాఖ లక్ష్యమని డీఎస్పీ స్పష్టం చేశారు. రేణిగుంట సీఐ జయచంద్రతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ నందు గల ఏ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగినటువంటి జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు, ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు అని ఈరోజు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగినది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఈ జనసంద్రం చూస్తుంటే రాష్ట్రంలో, దేశంలో మరల కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని కొత్తగా పార్టీలో చేరిన వారు నిబద్ధతతో పార్టీ నియమావళి అనుసరించి పార్టీ పటిష్టత కొరకు నిత్యం ప్రజా సమస్యలపై పోరాడి పార్టీని ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఆరోగ్య రక్షణ కోసం మే 20 మెడికల్ షాపుల బంద్ శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు బందుకు సహకరించాలి

## ముందస్తు జాగ్రత్త ప్రాణ రక్షణ అవసరమైన మందులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచన




ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

మే 20న బుధవారం నిర్వహించనున్న వైద్య దుకాణాల బందుకు ప్రజలు సహకరించాలని శ్రీకాళహస్తి వైద్య దుకాణాల సంఘం మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది ప్రజల ఆరోగ్య హక్కులు వైద్య రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని అయితే సాధారణ అవసరాల కోసం ప్రజలు ముందుగానే అవసరమైన మందులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు ముఖ్యంగా వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తమకు అవసరమైన మందులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు పుత్తూరు ప్రజలు ఎప్పటిలాగే సహకార భావంతో స్పందించి వైద్య దుకాణాల బందును విజయవంతం చేయాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు ప్రజల ఆరోగ్య భద్రత వైద్య సేవల పరిరక్షణ కోసం అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ప్రజాభూమి



# మిల్కీ పుట్టగొడుగుల సాగుతో మహిళలు ఆర్థికంగా రాణించాలి : కలెక్టర్ డీకే బాలాజీ

## మైక్రో ఫామ్స్ పుట్టగొడుగుల సాగు కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

పుట్టగొడుగుల సాగుతో మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా స్థిరపడాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు రాణించాలన్న కలెక్టర్ సూచనలతో.. స్థానిక కొబ్బరితోటకు చెందిన మట్టా అరుణ కుమారి తన నివాసంలో మిల్కీ పుట్టగొడుగుల (మొష్రం) సాగును చేపట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కలెక్టర్ డీకే బాలాజీని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.

సాగు విధానంపై కలెక్టర్ ఆరాఈ సందర్భంగా అరుణ కుమారితో మాట్లాడిన




కలెక్టర్.. పుట్టగొడుగుల సాగు విధానం, అందులోని మెళుకవలు, మార్కెటింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ రంగాన్ని ఒక సవాల్‌గా తీసుకుని, సాగును మరింత విస్తరించాలని ఆమెకు సూ చించారు. సాగులో సరైన సాంకేతిక మెళుకవలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వ పక్షాన మార్కె టింగ్ సహకారంమహిళలు పండించిన పుట్టగొడుగులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం తరపున తగిన కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానికంగా పండుతున్న పుట్టగొడుగులను కొనుగోలు చేయాల్సిందిగా జిల్లాలోని ప్రముఖ హోటల్స్ నిర్వాహకులను కోరినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, మైక్రో ఫామ్స్ సంస్థకు చెందిన పుట్టగొడుగుల సాగు అవగాహన గోడపత్రికలు (పోస్టర్లు), కరపత్రాలను కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరించారు.

# దేశవ్యాప్త సర్వేలో అత్యుత్తమ కలెక్టర్ గా డీకే బాలాజీ

**ఫేమ్ ఇండియా - ఆసియా పోస్ట్ సర్వేలో కృష్ణా జిల్లా కలెక్టర్‌కు అరుదైన గౌరవం**

**దేశంలోని టాప్-25 అధికారుల జాబితాలో చోటు..**

**జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సర్వేలో అత్యుత్తమ కలెక్టర్లలో ఒకరిగా ఎంపికై జిల్లా కీర్తి పతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగురవేశారు. ప్రముఖ రేటింగ్ మ్యాగజైన్ 'ఫేమ్ ఇండియా', ఆసియా పోస్ట్ సహకారంతో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో ఆయనకు ఈ అరుదైన గుర్తింపు లభించింది.దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 800 జిల్లాల పరిపాలనా వ్యవస్థలను, అధికారుల పనితీరును ఈ సంస్థలు క్షుణ్ణంగా పరిశీలించాయి. క్షేత్రస్థాయి నివేదికలు, మీడియా విశ్లేషణలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా 100 మంది ఉత్తమ అధికారులను ఎంపిక చేయగా.. వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన టాప్-25 అత్యుత్తమ



కలెక్టర్ల జాబితాలో డీకే బాలాజీ చోటు దక్కించుకున్నారు. ఈ 25 మంది అధికారుల వివరాలను ఫేమ్ ఇండియా తన '2026 ప్రత్యేక ఎడిషన్'లో ప్రచురించనున్నట్లు వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ ప్రతిష్ఠాత్మక జాబితాకు ఎంపిక కావడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల్లో అమితానందం వ్యక్తమవుతోంది. సంయుక్త కలెక్టర్ (జేసీ) ఎం. నవీన్ తో పాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ గుర్తింపు ఎందుకంటే..?ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారంఅవినీతి రహిత, పారదర్శక పరిపాలనఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే తత్వంకలెక్టర్ డీకే బాలాజీ పరిపాలనా దక్షతకు, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు ఈ జాతీయ స్థాయి పురస్కారం నిదర్శనమని జిల్లా అధికారులు కొనియాడారు.

# ఘనంగా సర్దార్ సామినేని విశ్వనాథం 103వ జయంతి వేడుకలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను తండ్రి గారైన సామినేని విశ్వనాథం 103 జయంతి సందర్భంగా జగ్గయ్యపేటలో అభిమానులు సామినేని విశ్వనాథం విగ్రహాల వద్ద ఘన నివాళులు అర్పించారు.జగ్గయ్యపేటకు 23 ఏళ్ళు సర్పంచ్ గా పనిచేసి పట్టణానికి తాగునీరు, ప్రభుత్వాస్పత్రి, రోడ్లు తదితర మౌలిక వసతులు అందించిన అపర భగీరథుడు సర్దార్ సామినేని విశ్వనాథం 103వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు విశ్వనాథం అభిమానులు పట్టణంలోని బస్టాండ్ ఆవరణ, మరియు ఎస్ జి యస్ కళాశాలల్లోని సామినేని విశ్వనాథం కాంస్య విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామినేని విశ్వనాథం జగ్గయ్య పేట ప్రజలకు చేసిన సేవలను పలువురు ప్రముఖులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నేతలు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే పైవంతెనల పనులు వేగవంతం చేయండి: కలెక్టర్ డీకే బాలాజీ

**అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ పూర్తి చేయాలి**

**19 రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద పైవంతెనల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు**

**ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆదేశం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో మంజూరైన రైల్వే పై వంతెనల (ROB) నిర్మాణ పనులను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద పైవంతెనల నిర్మాణ పనులపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 67 రైల్వే లెవెల్ క్రాసింగ్‌లు ఉండగా, వాటిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన 19 రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రైల్వే పైవంతెనల నిర్మాణ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.ఈ ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు కలెక్టర్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:తక్షణ భూసేకరణ: రెవెన్యూ శాఖ అధికారులు పైవంతెనల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, ఆ స్థలాలను రైల్వే శాఖకు అప్పగించాలి. ఆటంకాల తొలగింపు విద్యుత్ శాఖ అధికారులు సదరు ప్రాంతాల్లోని విద్యుత్ స్తంభాలను వేరొక చోటికి మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.పైప్‌లైన్ల దారి మళ్లింపు ఎక్కడైనా మంచినీటి పైపులైన్లు ఉంటే వాటిని పక్కకు తొలగించాలి. అందుకు అయ్యే అంచనాల నివేదికను (Estimates) లేదా నిరభ్యంతర ధృవీకరణ పత్రాన్ని (NOC) తక్షణమే అందజేయాలి. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డీఓ సాంబశివ



రావు, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ పోతురాజు, రహదారులు-భవనాల శాఖ ఈఈ లోకేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, విజయవాడ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో దళితులకు నరకయాతన: మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా అరాచకాలు, అకృత్యాలు, దాడులు, హత్యలతో సాగిందని.. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన నీచ చరిత్ర వైసీపీ నాయకులదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరు లు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మాజీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య జరిగి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా, ఐదేళ్ల వైసీపీ పాలన దళితులకు నరక యాతన పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.వైసీపీ నేతల పైశాచికత్వానికి పరాకాష్టఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలపైనా, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలపై కక్ష సాధింపులకు పాల్ప డ్డారని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి, మృతదేహాన్ని ఇంటికి డోర్ డెలివరీ చేయడం వైసీపీ నేతల పైశాచికత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఈ కేసును తారుమారు చేసేందుకు ఎన్నో రకాలుగా ప్రయత్నించి, చివరికి సాక్షులను కూడా బెదిరించారని ఆరోపించారు. నిందితులపై చర్యలు తీసుకోకపోగా.. వారికి ఊరేగింపులు నిర్వహించడం సిగ్గుచేటన్నా రు.వైసీపీ హయాంలో జరిగిన దురాగతాల గురి గుర్తులు:జగన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడులను మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు:డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగినందుకు పిచ్చోడి ముద్ర వేసి, హింసించి చంపేశారు.ఓం ప్రతాప్ మద్యం అక్రమా లను ప్రశ్నించినందుకు హత్య చేశారు. వర ప్రసాద్ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు పోలీస్ స్టేషన్లోనే గుండు కొట్టించారు. తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య కిరాత



కంగా నడిరోడ్డుపైనే హత్య చేశారు.అమర్నాథ్ గౌడ్ పల్నాడులో పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు.ప్రజల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ప్రస్తుతం కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ రెడ్డి అండ్ కో కుట్ర లు చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. అధికారులకు కూడా కులం అంటగట్టి వేధిస్తున్నారని.. ఓ పాస్టర్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే, దానిపై మతం రంగు పూసి రాజకీయం చేయాలని చూశారని విమర్శించారు. వైసీపీ అక్రమాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తి నుండి రాష్ట్రాన్ని కాపాడుకునే యుద్ధంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ఇండోర్ స్టేడియం అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలసౌరి సత్వర చర్యలు: గొర్రెపాటి గోపీచంద్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ఇండోర్ స్టేడియం అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టినట్టు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. స్టేడియంలో మౌలిక సదుపాయాల కొరతపై క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు వ్యక్తం చేసిన ఆవేదనపై మంత్రి కొల్లు రవీంద్ర



తక్షణమే స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం గొర్రెపాటి గోపీచంద్, డివిజన్ ఇంచార్జి పి.వి. ఫణి కుమార్‌తో కలిసి స్టేడియంను సందర్శించారు. అక్కడ స్కేటింగ్ చేస్తున్న పిల్లలకు పండ్లను పంపిణీ చేసి, స్టేడియం స్థితిగతులపై నివేదిక రూపొందించేందుకు పరిశీలన జరిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం.. అయినా పోటీల నిర్వహణఈ సందర్భంగా చిన్నపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి, పలు సూచనలు సేకరించిన అనంతరం గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడారు.

గత వైసీపీ ప్రభు త్వంలో ఇండోర్ స్టేడియంను అసంపూర్తిగా నిర్మించారని ఆయన విమర్శించారు. అయినప్పటికీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్టేడి యంను వాడుకలోకి తెచ్చి, రాష్ట్ర స్థాయి పోటీ లను కూడా విజయవంతంగా నిర్వహించామని



గుర్తుచేశారు.త్వరలోనే పూర్తిస్థాయి వసతులుఈ ఏడాది కొత్తగా స్కేటింగ్ శిక్షణ ఏర్పాటు చేయడంతో పిల్లలు పెద్ద సంఖ్యలో వచ్చారని, అందువల్ల కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఎదురయ్యాయని గోపీచంద్ పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రుల సూచనల మేరకు త్వరలోనే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స హ కార ంతో స్టేడియంలో అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ స్టేడియం ద్వారా ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్ది, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇంచార్జి పి.వి. ఫణి కుమార్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వేము కోటేశ్వర రావు, డివిజన్ టీడీపీ నాయకుడు మురాల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు ..యుగంధర్ హెచ్చరిక



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లావైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) పి. యుగంధర్ పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహె చ్‌సీ) ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సందర్భంలో భాగంగా ఈహెచ్ఆర్ అప్‌డేషన్, ల్యాబ్ సేవలు, ఫార్మసీ నిర్వహణ, ఎస్‌డీసీ క్యాలెండర్, బర్త్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించారు. ప్రతి పీహెచ్‌సీలో నెలకు కనీసం 2 నుంచి 5 సాధారణ ప్రసవాలు (నార్మల్ డెలివరీలు) జరిగేలా పక్కా ప్రణాళికతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉద్యో గుల హాజరు పట్టికలను తనిఖీ చేసిన ఆయన.. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం వార్డులను సంద ర్శించి, రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు.

తనిఖీలో వెలుగుచూసిన లోపాలు:

తనిఖీ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణలో పలు లోపాలను డీఎంహెచ్ఓ గుర్తించారు. వాటి వివరాలు:పీహెచ్‌సీ పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొనడం.ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటం.లేబర్ రూమ్ (కాన్పుల గది) నిర్వహణ సరిగా లేకపోవడం.ఫార్మసీ రికార్డులు, బిన్ కార్డుల నిర్వహణలో లోపాలు.ప్రస్తుత నెలలో పీహెచ్‌సీలో ఒక్క ప్రసవం కూడా నిర్వహించకపోవడం.

15 రోజుల్లో మళ్లీ వస్తా.. గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్ది, ఆసు పత్రిలో పరిశుభ్రతతో పాటు సేవల ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందిని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఆసుపత్రి లో జరిగిన మార్పులను, మెరుగుదలలను సమీ క్షించేందుకు 15 రోజుల్లోగా మరోసారి ఆకస్మిక తనిఖీ చేస్తానని ఆయన హెచ్చరించారు.




## ధర్తీ మాత బచావో భూమాతను కాపాడండి అనే నినాదంతో జిల్లా స్థాయి సమీక్ష

ప్రజాభూమి కృష్ణా మచిలీపట్నం :


మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి లతో కలిసి ధర్తీ మాత బచావో భూమాతను కాపాడండి అనే నినాదంతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు

# నారా లోకేష్‌కు నెట్టెం రఘురాం అభినందనలు

## పార్టీ బలోపేతం, కేడీసీసీ బ్యాంక్ ప్రగతిపై చర్చ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం ఉండవల్లి నివాసంలో మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.యువశక్తికి దిశానిర్దేశం.. పార్టీకి మరింత బలంపార్టీని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా ముందుకు సాగుతున్న నారా లోకేష్ దూరదృష్టి, కార్యదీక్ష, ప్రజాసంకల్పాన్ని రఘురాం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర రాజకీయాల్లో యువశక్తికి నూతన దిశానిర్దేశం చేస్తూ, ప్రజల ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువెళ్తున్న లోకేష్ నాయకత్వం తెలుగు దేశం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని కొనియాడారు.కేడీసీసీ బ్యాంక్ సేవలపై సమీక్షఈ భేటీలో కేడీసీసీ బ్యాంక్ ద్వారా రైతులు, మహిళలు, చిన్న వ్యాపారవేత్తల సంక్షేమం కోసం చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంస్థ ప్రగతి, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి లోకేష్‌కు రఘురాం వివరించారు. ప్రజా సంక్షేమం, గ్రామీణ ఆర్థికాభివృద్ధి దిశగా కేడీసీసీ బ్యాంక్ చేస్తున్న కృషిని నారా లోకేష్ అభినందించారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నారా లోకేష్‌కు నెట్టెం రఘురాం మర్యాదపూర్వక అభినం దనలు.నాయకత్వంపై ప్రశంస: జాతీయ స్థాయి లో పార్టీ బలోపేతానికి, యువతకు దిశానిర్దేశం చేయడంలో లోకేష్ దూరదృష్టి అమోఘం.ఆర్థిక ప్రగతి: కేడీసీసీ బ్యాంక్ ద్వారా రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులకు అందుతున్న సేవలపై చర్చ; బ్యాంక్ కృషిని అభినందించిన లోకేష్.



Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

## ప్రజా దర్బార్లో మంత్రి సుభాష్ హామీ



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార విభాగం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి 40 అర్జీలు స్వీకరించారు. రామచంద్రపురం పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రిను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్వర్ణకారుల ఉపాధి, జీవనోపాధి, ప్రభుత్వ పథకాల అమలు, బ్యాంకు రుణాల మంజూరు, కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందే ప్రయోజనాలు వంటి అంశాలను మంత్రి దృష్టికి సంఘ నాయకులు తీసుకెళ్లారు. అలాగే స్వర్ణకారుల కుటుంబాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు పేర్కొన్నారు. వినతిపత్రంలో ముఖ్యంగా స్వర్ణకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయడం, కార్మిక సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేయడం, స్వర్ణకారుల దుకాణాలకు రుణ సదుపాయాలు కల్పించడం,యువ స్వర్ణకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలు అందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. వారి సమస్యలను విన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు చింతాడ శ్రీనివాస్, తాళాబత్తుల మురళి కృష్ణ, దార్ల శ్రీనివాస్, పొడగట్లపల్లి శ్రీను, త్రిపురారి సుబ్రహ్మణ్యం, కోరుకొండ అచ్యుత రామాచారి, కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## పాత తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
రామచంద్రాపురం పట్టణంలో గల పాత తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. రామచంద్రపురంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయిన విషయం తెలిసిందే ఈ కోర్టు ఏర్పాటుకు కక్షిదారుల సౌకర్యార్థం ప్రస్తుత కోర్టుల ప్రాంగణంలోనే ఉన్న పాత తహసిల్దార్ కార్యాలయంలో నూతన కోర్టు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లావరాజు ఆధ్వర్యంలో జిల్లా జడ్జి గంధం సునీత సందర్భంగా జాయింట్ కలెక్టర్ ని కోరారు.దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ వైదియాదేవి పాత తహసిల్దార్ కార్యాలయం పరిశీలించారు. వెంటనే రిపోర్టు పంపించాలని మండల సర్వేయర్ ను ఆదేశించారు. ఆర్డీవో ఏ.సరళావతి రామచంద్రాపురం తహసిల్దార్ మృత్యుంజయరావు, పలువురు న్యాయవాదులు ఉన్నారు


# చేనేతకు ఊపిరి పోస్తున్న కూటమి ప్రభుత్వం

- ఉచిత విద్యుత్, టెక్స్టైల్స్ పాలసీతో నేతన్నల్లో నూతన ఆశలు
- టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు విజయసాగర్.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
నిస్తేజంలో కూరుకుపోయిన చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం కొత్త ఊపిరి పోస్తోందని కొత్తపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, జిల్లా టీడీపీ చేనేత విభాగం మాజీ కార్యదర్శి కాసా విజయసాగర్ అన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో చేనేత పరిశ్రమ మళ్లీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. చేనేత కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నూతన టెక్స్టైల్స్ పాలసీతో పాటు చేనేత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు 250 యూనిట్లు, పవర్ మగ్గాలపై జీవించే కుటుంబాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించే నిర్ణయం తీసుకోవడం పట్ల నేతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం అమల్లోకి రావడంతో చేనేత కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. అలాగే చేనేత సొసైటీలలో త్రిపుర పండు స్కీమ్‌ను పునరుద్ధరించడం, ఆప్కోకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడం, సొసైటీల వద్ద ఉన్న సరుకును ప్రభుత్వం ఆప్కో ద్వారా కొనుగోలు చేయడం వంటి చర్యలు చేనేత రంగానికి ఊతమిస్తున్నాయని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో చేనేత రంగంపై ఆధారపడ్డ సుమారు 40 కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు చేనేత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయని కాసా విజయసాగర్ తెలిపారు.

# రేణిగుంటలో రోడ్డు ప్రమాదం - మహిళ మృతి



**ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట (రూరల్)**
తిరుపతి జిల్లా పుత్తూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎన్. అనిత (31) మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె తన గ్రామం నుంచి AP40FH1024 నెంబర్ గల మోటార్ సైకిల్‌పై తిరుపతి మార్కెట్‌కు బయలుదేరారు.మార్గమధ్యంలో రేణిగుంట మండలం తిరుపతి-నాయుడుపేట జాతీయ రహదారిపై కియా షోరూం సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. తొలుత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందనే అనుమానం వ్యక్తమైనప్పటికీ, గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కియా షోరూం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా, అనిత తన మోటార్ సైకిల్‌ను అధిక వేగంతో నడిపి అదుపు కోల్పోయి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఆమె రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు.గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఊరందూరు పంచాయతీ హరిజనవాడలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి రూరల్**
శ్రీకాళహస్తి మండలం, ఊరందూరు పంచాయతీ హరిజనవాడలోని దళిత గ్రామాల్లో పర్యటించి నా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. దళిత సోదర సోదరీమణులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాను. గత 2019 నుండి 2024 వరకు సాగిన జగన్ రెడ్డి పాలన దళితుల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం. దళిత ద్రోహిగా మారిన జగన్, ఐదేళ్ల పాటు దళితుల హక్కులను కాలరాస్తూ, వారి సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా, సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి కోలుకోలేని ద్రోహం చేశారు. గత ప్రభుత్వ వేధింపులను తట్టుకుని నిలబడిన నా దళిత కుటుంబాలకు మన కూటమి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుంది. దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, వారికి అన్ని విధాలా న్యాయం చేసి, వారి సర్వతోముఖాభివృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**ప్రజా భూమి ప్రతినిధి-సత్యవేడు**
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సత్యవేడు సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, మండల కార్యదర్శి మెలుగు రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలుఎర్ర జెండాను ఎగురవేసి పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సుందరయ్య స్ఫూర్తితో పేరడం మదనం బేడు నాగలాపురం సత్యవేడుకు చెందిన 30 మందికి పార్టీ సభ్యత్వం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాహిద పోరాట వీరుడు,కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివన్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి కమ్యూనిస్టులకు, యువతకు ఆదర్శమన్నారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుందరయ్య జమీందారీ వ్యతిరేక పోరాటాన్ని,తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్మించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పోరాట యోధుడని కొనియాగారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పూనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.సత్యవేడు ప్రాంతంలో బలవంత భూసేకరణ ఆపాలని నిరుపేదలైన దళితులకు, గిరిజనులకు ఇండ్ల స్థలాలు,సాగు భూమి పట్టాలు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మురళి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి పిఎం.తిరుమల రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ భాస్కర్, గ్రీన్ అంబాసిడర్ కార్మిక సంఘ కార్యదర్శి మునుస్వామి వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి కిష్టయ్య, నాగలాపురం మండల పార్టీ సభ్యులు ఆముద ,కార్యకర్తలు అముల్ రోస్లిన్, సుశీల,సెల్వం, కేశవన్,కొల్లాపిరి,జీవ తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ ఎన్‌టీఆర్ కృషితో విజయవంతంగా మ్యూజియం డే

## అధికారులు, భాగస్వామ్య సంస్థలకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు



**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**
గతంలో ఎన్నడూలేని విధంగా అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యమైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సాంస్కృతిక చారిత్రక సంస్థల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందించారు. సోమవారం విజయవాడలోని బాపూ మ్యూజియంలో నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశను ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్ శాఖ కమిషనర్ పి.సరేష్, డిప్యూటీ డైరెక్టర్ ఒ.రామ సుబ్బారెడ్డి, ఏడీలు ఎస్.వెంకటరావు, కె.నరసింహనాయుడు, ఆర్.శివకుమార్, ఇ.భాస్కర్ నాయక్, జి.గంగాధర తదితరులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా చేస్తున్న ప్రయాణంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా నిర్వహించిన అంతర్జాతీయ మ్యూజియం డే కార్యక్రమాలను విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ, ప్రతి సంస్థకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మన సంస్కృతి, చరిత్ర, వారసత్వ సంపదను కాపాడుకుంటూ భావితరాలకు విలువైన సంపదగా అందించినప్పుడే ఏ ప్రగతి అయినా సుస్థిరమవుతుందని పేర్కొన్నారు. "టీమ్ ఎన్‌టీఆర్" సమిష్టి కృషి, గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు ఘనవిజయం సాధించాయని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం, సృజనాత్మక ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యంతో మ్యూజియం డే వేడుకలు ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా చారిత్రక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువులు ధరలు తగ్గించాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో రాస్తారోకో




**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్,ఎరువుల ధరలు తగ్గించాలని, ఎరువులపై ఇచ్చే సబ్సిడీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని ,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఎరువుల బిల్లును ఉపసంహరించాలని, ఎరువుల బ్లాక్ మార్కెట్లను అరికట్టాలని, యూరియా కొరత వంకతో రైతులకు అవసరం లేని ఎరువులు మందులు అంటగట్టరాదని, పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం పట్ల తీసుకున్న నిర్ణయాలు రైతాంగాన్ని నష్టపరిచే విధంగా ఉన్నాయని, చీటికిమాటికి ఎరువుల ధరలు పెంచడం వల్ల రైతులకు పెట్టుబడి పెరిగిపోతుందని, ఇప్పటికే వ్యవసాయానికి సొంత రైతులు సైతం దూరమవుతున్న పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో మరో వృత్తి తెలియక జీవనాధారం కోసం కౌలు వ్యవసాయం చేస్తున్నారని, పెరుగుతున్న పెట్టుబడి భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటూ లేదా వలసలు పోతున్నారని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో వ్యవసాయం చేసే రైతు కనుమరుగవుతాడని తిండిగింజలు దొరకని పరిస్థితి ఏర్పడి ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తుందని అన్నారు. డీజిల్ పెట్రోల్ పెరగడం వలన ట్రాక్టరు మరియు వరి కోత యంత్రాలుకు ఖర్చు పెరుగుతుందని, అందుచేత ఎరువులు ధరలు తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు మరియు నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించి సామాన్యులకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.

## రద్దీకి చెక్.. మెయిన్ బజార్‌లో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**
ఆగిరిపల్లి మెయిన్ బజార్‌లో ప్రతిరోజూ సాయంత్రం వేళ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎస్ఐ శుభశేఖర్ మంగళవారం ప్రత్యేకంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రధాన రహదారిపై నిలిచిపోయిన వాహనాలను క్రమబద్ధీకరిస్తూ ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. రహదారులపై అనవసరంగా వాహనాలు నిలపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు నిరంతరం చర్యలు కొనసాగిస్తారని ఎస్ఐ తెలిపారు. ఈ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కాజులూరు 'స్వచ్ఛ రథాన్ని' ప్రారంభించిన మంత్రి సుభాష్



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**
కాజులూరు మండల పరిధిలో వివిధ గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని నిత్యావసరాలు అందించేందుకు ప్రవేశ పెట్టిన 'స్వచ్ఛ రథం' ను మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆయన తండ్రి సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం చేతుల ప్రారంభించారు.కాగా ప్రజలు ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాలు (కవర్లు, బాటిళ్లు), వంటివి రోడ్లపై, డ్రైనేజి లలో పడేయడం, గ్రామాలలో అపరిశుభ్ర వాతావరణం అలుముకుంటున్న పరిస్థితులలో వాటిని అల బయట పడేయకుండా తడి చెత్తతో కలపకుండా విడివిడిగా సేకరించి వాటితో పాటు పాత ఇనుము, అట్టపెట్టెలు వంటి పనికిరాని వస్తువులను సైతం స్వచ్ఛ రథానికి అందిస్తే ఆ వ్యర్థాలకు తగినట్లుగా ధర నిర్ణయించి, దానికి సమానమైన నిత్యావసర సరుకులు లేదా నగదును ప్రజలకు అందజేయడం స్వచ్ఛ రథం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కాదులూరు ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఒ యం. సత్యనారాయణ మూర్తి, మండల పరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారిణి ఆర్. పద్మలత, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కాజులూరు మండలం నుండి పలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు , క్లాప్ మిత్రులు తదితరులు హాజరయ్యారు.

## పట్టణంలో జనసేన పార్టీ స్థూపాల నిర్మాణం శ్రీకారం.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
రామచంద్రపురం పట్టణంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అధ్యర్యంలో జనసేన పార్టీ స్థూపాల నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో పలుచోట్ల నిర్మాణ ఏర్పాటులో ఆ పార్టీ నేతలు శ్రేణులు బిజీ బిజీ అయ్యారు. జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు శ్రీగొల్లపల్లి కృష్ణ ,కొండ్రెడ్డి శ్రీనివాస్ ,పర్యవేక్షణలో రామచంద్రపురం పట్టణం అన్ని వార్డులలో,జనసేన పార్టీ స్థూపాలను నిర్మించడం జరుగుతుందని ఈసంధర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 20, మే 2026

# అధిక మొత్తంలో యూరియా విక్రయాలపై తనిఖీలు

## నిబంధనలో ఉల్లంఘించిన డీలర్ లైసెన్స్ సస్పెన్షన్



ప్రజా భూమి ప్రతినిధి-కుక్కునూరు

ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా, కెఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి జి బుజ్జిబాబు, కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి ఆర్ బాలాజీ, సంయుక్తంగా కుక్కునూరు మండలం పెదరావి గూడెం గ్రామంలో రమేష్ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ ఎరువుల కేంద్రాన్ని ఆకస్మికంగా మంగళవారం నాడు తనకి చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు 2025 మరియు 2026 సంవత్సరాల ఏప్రిల్ నెలలో నమోదైన యూరియా విక్రయాల వ్యత్యాసాలను పరిశీలిస్తూ ఏలూరు జిల్లాలోని 50 మంది ఎరువుల డీలర్ల వద్ద ప్రత్యేకత నిఖీలు నిర్వహించబడుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ క్రమంలో రమేష్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం రికార్డును పరిశీలించగా గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 60 ఏరియా బస్తాలు మాత్రమే విక్రయించగా ప్రస్తుత సంవత్సరం అదే నెలలో 1552 బస్తాలు విక్రయాలు ఈపాస్ యంత్రంలో నమోదైనట్లు గుర్తించారు. విచారణలో భాగంగా గత మార్చి నెలలో జరిగిన కొన్ని విక్రయాలను ఏప్రిల్ నెలలో ఈపాస్ యంత్రంలో నమోదు చేయడం వల్ల విక్రయాల సంఖ్య అధికంగా నమోదైనట్లు తేలింది. అదేవిధంగా ఏప్రిల్ నెల విక్రయించిన 580 యురియా బస్తాలను స్థానిక రైతులైన అబ్బులు చౌదరి ,సంతోష్ రెడ్డి, నరసింహారావు మరియు రమణారెడ్డి తదుపరి పంట సీజన్ అవసరాల కోసం కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు వారి నివాసాల వద్ద నిర్వహించిన తనిఖీల ద్వారా నిర్ధారించారు. అధిక పరిమాణంలో యూరియా యిక్రయించిన అంశంపై రమేష్ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ యాజమాన్యానికి సంజాయిసి నోటీస్ జారీ చేయడంతో పాటు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు ఎఫ్.పి.ఓ 1985 నిబంధనలను ఉల్లంఘించినందుకు వారి లైసెన్సును సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతుల తమ వాస్తవ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని అవసరమైన సీజన్ లోని ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ముందస్తుగా అధిక పరిమాణంలో ఎరువులు నిల్వ చేసుకోవడం వల్ల అవసరమైన సమయంలో ఇతర రైతులకు ఎరువుల కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు .భవిష్యత్తులో కూడా యూరియా లేదా డి ఏ పి ఎరువులు అనవసరంగా నిల్వ ఉంచినట్లు గుర్తించిన రైతులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం యూరియా మరియు డీ ఏ పి ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నందున జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు 1985 ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.

## పేకాట స్థావరాలపై దాడి


ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శుభ శేఖర్ హెచ్చరించారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ఈ నేపథ్యంలో ఆగిరిపల్లి మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.3,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## రూ 12.90 కోట్లతో ప్రధాన ఆర్ అండ్ బి రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు. ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కూటమి పార్టీ శ్రేణులు.

-మంత్రులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు నియోజకవర్గంలో రూ. 12 కోట్ల 90 లక్షలతో ఆర్ అండ్ బి ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు లు శంకుస్థాపనలు చేశారు. పాలకొల్లు పట్టణం, శివదేవుని చిక్కాల, పూలపల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రులకు మేళ తాళాలు, మంగళ వాయిద్యాల మధ్య వేద మంత్రాలతో ప్రజలు, కూటమి నాయకులు స్వాగతం పలికారు. రూ. 5 కోట్ల 90 లక్షల తో పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల నుండి తిళ్ళపూడి పోవు రహదారి వరకు సిసి రోడ్డు మరియు బి.టి రోడ్డు నిర్మాణ పనులకు రూ. 3 కోట్ల తో పూలపల్లి నుండి పాలకొల్లు వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులకు, రూ. 4 కోట్ల రూపాయలతో పాలకొల్లు పట్టణం లో బ్రాడిపేట బైపాస్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పెట్రోల్, డీజిల్ కొరత నేపథ్యంలో శివదేవుని చిక్కాల గ్రామం నుంచి పాలకొల్లు పట్టణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బైకులపై ఇరువురు మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైనారు. పాలకొల్లు పట్టణంలో దేశాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని మంత్రులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆర్డీఓ దాసిరాజు, ఆర్ అండ్ బి ఎస్ ఇ, మండల రెవిన్యూ అధికారి వై. దుర్గా కిషోర్, డి ఇ, ఎ ఇ, డిప్యూటీ యం పి డి ఓ టి. మూర్తి బోస్, ఎ పి యం ఆచారి, పెద్దఎత్తున డ్వాక్రా మహిళలు, టిడిపి నాయకులు అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం అందిస్తూ కష్టపడి పనిచేస్తున్నాం

- రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీకి డిపాజిట్లు రాకుండా చూసే బాధ్యత ప్రజలదే
- రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



రాష్ట్రం రు.14 లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమంలో లోటు రానీయకుండా కూటమి ప్రభుత్వం లో మంత్రులు ఎమ్మెల్యేలు కష్టపడి పనిచేస్తున్నామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీకి డిపాజిట్లు రాకుండా చూసుకునే బాధ్యత ప్రజలదేనని ఏపీ రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రూ.12. 90 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యువగలంలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చిన మేరకు 20 లక్షల ఉద్యోగాలకు గాను ఇప్పటికీ ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2019 24 లో టిడిపి నాయకులను, కార్యకర్తలను అభిమానులను వైయస్సార్ పార్టీ జైల్లో పెట్టించి, హింసించారని, తనను కూడా 32 రోజులు పాటు జై జైలులో పెట్టారని తెలిపారు. తప్పు తెలుసుకున్న ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో పరిశ్రమలు పారిపోయాయని, ఇప్పుడు రెండు లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చేవారి ని కూడా తన ప్రభుత్వం వస్తుందని అప్పుడు వారిని జైలుకు పంపిస్తామని వైఎస్ఆర్సిపి నేతలు బెదిరించడం దుర్మార్గమని అన్నారు. మూడు వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని జిల్లాకు 260 కోట్లు పాలకొల్లులో రూ.40 కోట్లు మరోరూ.10 కోట్లు నిధులు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే వైఎస్ఆర్సిపి నాయకులకు తమకు అభివృద్ధి చేసే కూటమి నాయకులు ఉన్నారని ఎవరి అవసరం లేదని తిప్పి పంపాలని, వారిని తిరస్కరించాలని కోరారు. గొడ్డలి పార్టీకి ఇకపై ఓట్లు వేయకుండా నూటికి నూరు ఓట్లు కూటమి కి వేయాలని కోరారు. ఈ సభలో కూటం నాయకులు అంగర రామ్మోహన్, కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు, జీవి, యూ కబర్థి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, బోనం చినబాబు, తుల రామలింగేశ్వరరావు, బొప్పన హరి కిషోర్, కడల్ గోపి, కర్నేన్ రోజా రమణి, రియా, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వి ఫౌండేషన్ - 10వ తరగతి టాపర్లకు ప్రతిభా పురస్కారాలు

ప్రజా భూమి ప్రతినిధి-కోట.వాకాడు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కోట,వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల జడ్పీ హై స్కూల్స్ పదవ తరగతి టాపర్లకు సోమవారం ప్రతిభ పురస్కారాలు ప్రధానం చేసింది. సోమవారం కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల ఆవరణలో పండుగ వాతావరణంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ రావలసి ఉన్న, ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా అత్యవసర సమావేశం తో డీఈఓ ఆఖరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. కోట మండలం తాసిల్దార్ జె జె రావ్ ముఖ్యఅతిథిగా సభా వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కోట మండలం తాసిల్దార్ జె జె రావు ఆర్టీసీ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కోట బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో బహుమతి ప్రధానం ఆర్భాటంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంబేటీ వెంకట కృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు. తాసిల్దార్ జె జె రావు చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి,ఆర్ వి రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

ఆర్ వి రమణయ్య తన జీవితాన్ని, జీతాన్ని అంబేద్కర్ ఆశయ సాధన కొరకు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను అనుసరించి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల హక్కుల కోసం వారి పక్షాన నిలిచిన ఆర్ వి రమణయ్య తన జీవితాన్ని తన జీవితాన్ని తృణప్రాయంగా సమర్పించుకున్నారన్నారు. ఆర్ వి రమణయ్య ఆశయాలను, అంబేద్కర్ సిద్ధాంతాలను కొనసాగించాలని ఉద్దేశంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి, విద్య ద్వారానే పేదల జీవితాల్లో వెలుగు నింపబడుతుందన్న అంబేద్కర్ సూచనను అక్షరాల ఆచరిస్తున్న ఆర్ వి ఫౌండేషన్ను అభినందించారు.

**అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు వంట పట్టించుకోవాలి- వక్తలు**

ఆనాటి సామాజిక వ్యవస్థను సమూలంగా మార్చిన యుగపురుషుడు డాక్టర్ అంబేద్కర్ అని వాకాడు ఎవశీ నసీం అలీ పేర్కొన్నారు. ప్రత్యక్షంగా మనం చూసిన యుగపురుషుల్లో అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే నేటి భారతదేశ ప్రజలకు హక్కులు ప్రసాదించబడ్డాయన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కొరకు తీర ప్రాంతాలలో ఆర్ వి రమణయ్య విశేషమైన కృషి చేశారన్నారు. అంబేద్కర్ పేరు, చిత్రపటం తెలియనటువంటి తీర ప్రాంతాలలో అంబేద్కర్ను పరిచయం చేసిన మొదటి వ్యక్తి ఆర్ వి రమణ అన్నారు. ఆర్ వి రమణయ్య ఆశయ సాధన కొరకు , అంబేద్కర్ సిద్ధాంతాల నేటి యువతకు చేరవేయాలన్న ఉద్దేశంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్న అంబేద్కర్ మాటను స్ఫూర్తిగా తీసుకొని ఆర్ వి ఫౌండేషన్ పని చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకుండాపాటించిన గొప్ప వ్యక్తి ఆర్ వి రమణయ్య అని పేర్కొన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం అద్భుతం అన్నారు.

**ఆర్ వి ఫౌండేషన్ సొంత నిధులతో కార్యక్రమాలు**

**ఆర్వి ఫౌండేషన్ చైర్మన్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎంబేటీ వెంకటకృష్ణయ్య**

2025 లో అంబేద్కర్ సిద్ధాంతాలను, ఆర్ వి రమణయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఆర్ వి ఫౌండేషన్ స్థాపించబడిందన్నారు. 2026 నుంచి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.




ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఫౌండేషన్ సభ్యులు సహకారంతో , సొంత నిధులతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నామన్నారు. దీని కొరకు ఫౌండేషన్ సభ్యులు ఇస్తున్న సహకారం వెలకట్టలేనిది అన్నారు. వారి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు.

**టాపర్లకు బహుమతి ప్రధానం**

ఈ క్రమంలో 2025-26 విద్యా సంవత్సరంలో కోట,వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లో పదవ తరగతిలో మండల టాపరుకు 5000 రూపాయలు ప్రకటించారు. అలాగే అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్న ఆశయంతో కోట మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి 3000, ద్వితీయ స్థానం సాధించిన వారి వేయి రూపాయలు, కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేసారు. కోట తాసిల్దార్, కోట ఎంఈఓ మస్తానయ్య, వాకాడు ఎంఈఓ నసీమ్ ఆలీ , చిట్టమూరు విద్యాశాఖ అధికారి బీవీ కృష్ణయ్య లు, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ (గురజాల) ఇంగిలాల్ శ్రీనివాసులు చేతులు మీదుగా కోట మండలంల కొత్తపాలెం కు చెందిన సాయి శిరీష కు 5000 రూపాయలు, వాకాడు మండలం బాలరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి దేవి ప్రసాద్ కు5000, చిట్టమూరు మండలం మల్లాం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినికి 5000 రూపాయలు, చిల్లకూరు మండలం తిక్కవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి 5000,అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారుఅందజేశారు. అనంతరం కోట మండలంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన వారికి 3000 రూపాయలు 1000 రూపాయలు చొప్పున బహుమతి ప్రధానం చేశారు, కన్సోలేషన్ బహుమతులుగా పదుల సంఖ్యలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోట మండల తాసిల్దార్ జె జె రావు, కోట మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య, వాకాడు మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె నసీమ్ ఆలీ , చిట్టమూరు మండల విద్యాశాఖ అధికారి బివి కృష్ణయ్య,అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ గురజాల శ్రీనివాసులు, ంఏ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్, ఆర్ వి రమణయ్య అభిమానులు అంబేద్కరిస్టులు, ఆర్వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదరణ 3.0తో శాశ్వత ఉపాధి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి



ఆదరణ 3.0 పథకం ద్వారా బీసీలకు శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందజేస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత మంగళవారం ఆదరణ 3.0 పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తొలుత ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా కుల వృత్తులకు ఎటువంటి ఆధునిక పరికరాలు ఇవ్వనున్నారో వివరించారు. యువతకు కూడా ఉపాధి లభించేలా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గతంలో ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. ఇప్పుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారని, ఇందుకోసం రూ.1000 కోట్లు వెచ్చిస్తున్నారని వెల్లడించారు. వ్యక్తిగతంగా, గ్రూపులుగా లబ్ధి కలిగేలా ఆదరణ యూనిట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. లబ్ధిదారులకు వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ అందజేస్తామన్నారు. లబ్ధిదారులకు రూ. 10 వేల నుంచి రూ. 50 వేల వరకు ఆదాయం వచ్చేలా యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదరణ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వమే కల్పిస్తుందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అన్ని బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకంపై అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. యూనిట్ల మంజూరులో వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వరరావు, ఆకాశపు స్వామి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చెరువుకూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక!

- లక్ష్యాలకు అనుగుణంగా జలధార పనుల పూర్తికి కృషిచేయండి
- పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ముఖ్యం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



ప్రతి చెరువు పరిస్థితిని పరిశీలించి, అవసరానికి అనుగుణంగా పూడికతీత, బండల బలపరిచే పనులు, కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని.. జిల్లాలో చేపడుతున్న జలధార పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమయపాలనతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లో డ్వామా, జల వనరులు తదితర సమన్వయ శాఖల అధికారులతో జలధార-జలహారతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చెరువుల అభివృద్ధి పనులతో పాటు గొలుసు కట్టు చెరువుల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని జలధార కార్యక్రమాన్ని ప్రాధాన్యంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 766 పనులు మంజూరు కాగా 578 పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని.. వీటిని త్వరితగతిన పూర్తిచేసి మిగిలిన పనులను కూడా ప్రారంభించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కార్యాచరణ చేపట్టాలని, ప్రతి దశలో జల వనరుల శాఖ పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు తెలిపారు. చెరువులు, కాలువలు, వాగులు, ఇంకుడు గుంతలు వంటి నీటి వనరుల అభివృద్ధి ద్వారా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవం తం చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.